ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 57 పేజీలు: 10+4 వెల: 6.50

థాకరే శివసేన 16 నియోజక వర్గాలకు అభ్యర్థుల వెల్లడి 5లో

కేరళ సిఎం కుమార్తెపై ఇడి కేసు నమోదు

# హామీలన్నీ నెరవేర్చా



బుధవారం ప్రొద్దుటూరులో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

## హంతకులకు బాబు మద్దతు

### ప్రొద్దుటూరు మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్

**కడప ప్రభాతవార్త బ్యూరో,మార్చి27:** అన్ని తప్పులు ప్రతిపక్షాలు చేసి నెపం మాపై వేస్తున్నారని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డిని చంపిన హంతకుడికి చంద్రబాబు మద్దతు ఇస్తున్నాడని అంతేగాక తనపై బురద చల్లేందుకు తమ ఇద్దరు చెల్లెమ్మలను పంపారని విమర్శించారు. బుధవారం రాత్రి ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం సభ నిర్వహించారు. ఇక్కడి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సిఎం జగన్ ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వివేకానంద రెడ్డిని ఎవరు చంపారు అన్నది ఆ దేవుడికి జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకాను ఓడించిన వారి చుట్టూ నా చెల్లెమ్మలిద్దరూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి హామీలన్నింటినీ నిరవేర్చానని సిఎం స్పష్టం చేశారు. చంద్రబాబు శవరాజకీయాలు, కుట్రలు చేయడంలో 40 ఏళ్ల అనుభవం ఉందని నేను మాత్రం ప్రజల పక్షాన నిలబడి న్యాయం, ధర్మాన్ని నమ్ముకున్నానని పేర్కొన్నారు. బ్రెజిల్ నుంచి విశాఖపట్నంకు దిగుమతి అయిన డ్రగ్స్ చంద్రబాబుకు బంధువైన బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరీ బంధువులకు సంబంధించినవేనని ఆరోపించారు. నన్ను ఒంటరిగా ఎవుర్కొనే ధర్యం లేక చంద్రబాబు దత్తపుత్రుడు పవన్, కేంద్ర పార్టీలతో జత కట్టాడని విమర్శలు గుప్పించారు. ఈ పార్టీలలో ఎన్నికల్లో తిట్టిన చంద్రబాబు సిగ్గులేకుండా మళ్లీ జత కట్టారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎన్నికలవగానే మేనిఫెస్టోను బట్టదాఖలు చేస్తారని 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి పెద్ద పీట వేశామని ఇప్పటి వరకు బటన్ నొక్కి 2, లక్షలా 71వేలు కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లలో నేరుగా జమ చేశామని అన్నారు.

ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామం వెళ్లినా సచివాలయాలు, రైతు బరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు కన్పిస్తాయని ప్రతి నెలా ఇంటి వద్దకు వెళ్లి పింఛన్‌లు 3వేలు ఇచ్చే రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. 2లక్షలా 31వేలు ఉద్యోగాలు కల్పించామని అలాగే 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామని వీటిలో 21 లక్షల ఇళ్లు నిర్మాణం లో ఉన్నాయని 17 మెడికల్ కళాశాలలు, 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, నిర్మాణంలో ఉన్నాయని విమానాశ్రయాలు విస్తరించడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాల ఆదాయం లేకున్నా >>2



బుధవారం సచివాలయంనుంచి అన్ని జిల్లాలతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహిస్తున్న సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

## ఇంటింటి ప్రచారానికి ముందస్తు అనుమతి

### ప్రతి ఫిర్యాదుపైనా స్పందిస్తాం: సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనావళి అతిక్రమణపై వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించి నిర్ణయం తీసుకుంటామని ఎపి ఎన్నికల ముఖ్య అధికారి(సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. రాష్ట్ర జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్దానిక సంస్దల చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లను తొలిగించనవసరంలేదన్నారు. ఇప్పుడున్న వాటిని కొనసాగించాలన్నారు. ఈ దశలో అన్ని స్థాయిల ఎన్నికల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం సచివాలయంలోని ఎన్నికల కార్యాలయం నుంచి వర్చువల్‌గా అన్ని జిల్లాల అధికారులతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎప్పటి నుంచో స్థానిక సంస్థల అనుమతులతో పార్టీల శాశ్వత కార్యాలయాల్లో ఉన్న హోర్డింగులను తొలగించడంతో పాటు, పలు అంశాలను, సమస్యలను వివిధ రాజకీయ పార్టీల నేతలు తమ దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. వీటిని కొనసాగించాలని కోరారన్నారు. వారి విజ్ఞప్తి పరిగణనలోకి తీసుకున్నామన్నారు. వాటిని కొనసాగించవచ్చునన్నారు. బలహీనంగా ఉన్నవాటినిమాత్రం భద్రతా కారాణాల దృష్ట్యా తగు చర్యలు తీసు >>2

## 'సీమ' ప్రజలు జగన్‌ను నిలదీయండి

- అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుస్తాం
- విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం!
- మా కలయిక రాష్ట్రాభివృద్ధికే
- ప్రతిపక్ష నేత చంద్రబాబు



బుధవారం పలమనేరు ప్రజాగళం బహిరంగసభలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**పలమనేరు/గంగవరం, మార్చి 27 ప్రభాతవార్త :** రాయలసీమలో సాగునీటి రంగాన్ని నాశనం చేసిన ద్రోహి సిఎం జగన్‌రెడ్డి అని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పలమనేరులో జరిగిన ప్రజాగళం బహిరంగసభలో చంద్రబాబు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సంపద సృష్టించి ప్రజల ఆదాయం పెంచడం తన విజన్ అయితే ప్రజలు నాశనమైనా తన జేబులు నింపుకోవాలని చూడడం జగన్ విజన్ అని విమర్శించారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని కాపాడేందుకే టిడిపి, జనసేన, భాజపాలు జత కలిశాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో రాగానే మరలా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు తెరుస్తామని, విద్యుత్ చార్జీలు నియ ంత్రిస్తామని ప్రకటించారు. సిఎం జగన్ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 మినీ ప్రాజెక్టులు రద్దు చేశాడని ఆగ్రహించారు. రాయలసీమలో కేవలం ప్రాజెక్టులకు రూ 2125 కోట్లు మాత్రమే సిఎం జగన్ ఖర్చు చేశాడన్నారు. సీమ ప్రజలు జగన్‌ను నిలదీయాలని పిలుపునిచ్చారు. సిఎం జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

**రాయలసీమను రతనాల సీమగా మార్చుతా :** టిడిపి అధికారంలో వచ్చాక ప్రతి ఎకరాకు సాగు నీరు అందించి రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు ప్రకటించారు. సాగునీటి రంగానికి దివంగత ఎన్టీఆర్ ఊతమిచ్చారన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా చేస్తామన్నారు. తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. తాము ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విభజన వల్ల నష్టం ఉన్నా ఐదేళ్లలో 68వేల కోట్లు ప్రాజెక్టులపై ఖర్చు చేసామన్నారు. ఐదేళ్ల పాలనలో 62 ప్రాజెక్టులు చేపట్టి 24 ప్రాజెక్టులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. 32లక్షల ఎకరాల ఆకట్టు స్థిరీకరించి 7 లక్షల ఎకరాలకు అదనంగా నీరు అందించామని చంద్రబాబు పేర్కొన్నారు. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు 12వేల కోటులు ఖర్చు చేశామన్నారు. హంద్రీ-నీవాకే 4200కోట్లు కేటాయించామన్నారు. తొంబైశాతం పూర్తయిన హంద్రీ-నీవా పనులను ఈ దుర్మార్గులు పదిశాతం కూడా పూర్తి చేయలేదన్నారు. హంద్రీ-నీవా జలాలు వి.కోటవరకు అందించానన్నారు. గాలేరు -నగరి ప్రాజెక్టు పూర్తికి ప్రయత్నించానని, గండికోటను పూర్తి చేసి పులివెందులకు నీళ్లిచ్చామన్నారు. రాయలసీమలో సిరికల్చర్, పూల సాగు, కూరగాయలు లాభసాటిగా ఉంటాయని అయితే సీమను జగన్ పూర్తిగా నాశనం చేశాడని విమర్శించారు. రైతులకు >>2

## అసెంబ్లీ అభ్యర్థుల బిజెపి జాబితా విడుదల

### విజయవాడ పశ్చిమ అభ్యర్థిగా సుజనా చౌదరి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్ధుల జాబితాను భారతీయ జనతాపార్టీ బుధవారం రాత్రి విడుదల చేసింది. తెలుగుదేశం జనసేన పొత్తులో భాగంగా ఆ బిజెపికి 6 లోక్‌సభ,10 అసెంబ్లీ స్దానాలను కేటాయించారు. ఇప్పటికే భారతీయ జనతాపార్టీ ఆరుగురు లోక్‌సభ అభ్యర్దుల జాబితాను విడుదల చేసారు. తాజాగా అనపర్తి అసెంబ్లీ సిగ్మెంట్‌కు శివకృష్ణంరాజు, ఎచ్చర్లలో ఎస్. ఈశ్వరరావు, విశాఖ నార్త్‌లో పి.విజయకుమార్‌రాజు, ధర్మవరంలో వై.సత్యకుమార్, విజయవాడ వెస్ట్ నియోజకవర్గం నుంచి యలమంచిలి సత్యనారాయణ (సుజనాచౌదరి), కైకలూరులో కామినేని శ్రీనివాసరావు, ఆదోనిలోపివి పార్థసారధి, అరకులో పాంగి రాజారావు, జమ్మలమడుగులో ఆదినారాయణరెడ్డి, బద్వేలులో బొజ్జా రోషన్నలు బిజెపి అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు. బిజెపి ఇప్పటికే లోక్‌సభ అభ్యర్థులుగా అరకు నుంచి కొత్తపల్లి గీత, అనకాపల్లినుంచి సిఎం రమేష్, రాజమహేంద్రవరంనుంచి పురందేశ్వరి, నరసాపురం నుంచి >>2



## గ్రూప్-1 పరీక్ష రద్దుపై విచారణ ఏప్రిల్18కి వాయిదా

**విజయవాడ, మార్చి27,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్( ఎపిపిఎస్సీ) నిర్వహించిన 2018 గ్రూప్-1 మెయిన్ రద్దు విషయంలో ఎపి ప్రభుత్వం,ఎపిపిఎస్సీ అప్పీల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచి ఇచ్చిన ఆదేశాలను ఇటీవల డివిజన్ బెంచిలో ప్రభుత్వం, ఎపిపిఎస్సీ సవాల్ చేసాయి.దాంతో సింగిల్ బెంచి ఈ నెల 21న ఈ పరీక్షను రద్దు చేస్తూ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు ధర్మాసనం పాక్షికంగా స్టేఇచ్చింది. మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి, ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్ధులు తదుపరి ఉత్తర్వుల వచ్చేంత వరకు వాటిలో కొనసాగవచ్చని ఆదేశించింది.వారికి న్యాయస్దానపరంగా తగిన ఆదేశాలు ఇస్తామని ప్రకటించింది. నాటి విచారణను నేటికి వాయిదా వేసింది.నేడు ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్టు ధర్మాసనం మరోసారి కేసును వాయిదా వేసింది.ఏప్రిల్ 18వ తేదిన తదుపరి విచారణ జరుగు >>2

## పార్టీ నిర్ణయాన్ని గౌరవించాల్సిందే: పవన్

### అవనిగడ్డ, పాలకొండ, విశాఖ సౌత్ స్థానాలపై కసరత్తు

### అధినేతను కలిసిన ఎంపి బాలశౌరి, పార్టీ ప్రతినిధి పోతిన మహేష్

### 30నుంచి జనసేన ఎన్నికల ప్రచారం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త:** పార్టీ నిర్ణయాన్ని ఎంతటి నేతైన గౌరవించాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతం కావాలంటే మనం కూటమిగా అడుగులు ముందుకు వేయాల్సి ఉందేనన్నారు.ఈ విషయంలో తాను నిర్ణయం తీసుకుంటే దాని వెనుక లోతైన ప్రయోజనం ఉంటుందన్నారు.మన లక్ష్యం కోసం ఎలాంటి త్యాగాలు చేసామో మీ అందరి ఎదుట స్పష్టంగా చెప్పాను.మధ్యవర్తిత్వం చేసినప్పుడు కొన్ని త్యాగాలు తప్పదు.ఈ విషయంలో నిజంగా నా మీద,పార్టీ మీద అభిమానం ఉంటే సున్నిత పరిస్థితులు సృష్టించకండి,రోడ్లు ఎక్కి ఆందోళన చేయకండని ఆయన స్పష్టమై ఆదేశాలను కార్యకర్తలు ఇచ్చారు. బుధవారం పెండింగ్‌లో పెట్టిన అవనిగడ్డ, పాలకొండ, విశాఖ దక్షిణ స్థానాలకు అభ్యర్దులను ఖరారు చేసే విషయంలో జనసేన అభ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆయా నియోజకవర్గాల



స్దానిక నేతలతో సంప్రదింపులు జరిపారు.అక్కడి సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్దుల ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు.ఈ మిగిలిన సీట్లుతో పాటు మచిలీపట్టణం పార్లమెంటు అభ్యర్ది విషయంలో క్షుణంగా చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుందామన్నారు.తాజా >>2





బుధవారం చంద్రబాబు సభకు హాజరైన జనసందోహం

# జగన్‌ను నిలదీయండి

>> తొంభైశాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందించామన్నారు.

**పేదరిక నిర్మూలనకు నా శక్తి ఉపయోగిస్తా :**
రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తన శక్తినంతా ఉపయోగిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. 18-29 ఏళ్లలోపు మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందిస్తామన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి రూ 15వేలు, దీపం పథకంలో ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అన్నదాత పథకంలో రైతులకు ఏటా ఇరవై వేల సాయం అందిస్తామన్నారు. యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదేనన్నారు. నిరుద్యోగ భృతి కింద మూడు వేలు ఇస్తామన్నారు. యాభై ఏళ్లు నిండిన బిసిలకు 4వేల పింఛను అందిస్తామన్నారు. కలలకు రెక్కలు పథకంలో ఆడపిల్లలకు నైపుణ్యం పెంచి వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. కూటమి అధికారంలో రాగానే గంజాయి, డ్రగ్స్‌ను వంద రోజుల్లో లేకుండా చేస్తామన్నారు. చేనేతలకు ప్రత్యేక పాలసీ తెస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామని ప్రతినెలా 1వతేది పెన్షనర్లకు పెన్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రం నిలబడాలంటే జగన్ దిగిపోవాలన్నారు. ఐదేళ్ల పాలనలో 12లక్షల కోట్ల అప్పులు చేశాడన్నారు.

**ముస్లింలకు హామీలు నెరవేర్చావా జగన్ :**
రాష్ట్రంలో ఉన్న ముస్లింలకు ఇచ్చిన హామీలు అమలు చేశావా జగన్ అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. గతంలో తాము ఎన్డీఎలో ఉన్నపుడు సైతం ఏ మైనార్టీ, ముస్లింలకు అన్యాయం చేయలేదన్నారు. ఉర్దూను ద్వితీయ భాషగా చేయడంతో పాటు ఉర్దూ యూనివర్శిటీ, దుకాన్ - మకాన్ పథకాలు, రమజాన్ తోఫాలు అందించామన్నారు. మైనార్టీలకు జగన్ ఏ పథకం కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము కలిస్తే తమని జగన్ ప్రశ్నిస్తున్నాడని ఐదేళ్లు కేంద్రంలో అన్ని బిల్లులకు మద్దతు పలికి తమపై విమర్శలు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఎస్సీలను చంపి డోర్‌డెలివరీ చేశారని, బిసిల భూములు కబ్జా చేసింది వైఎస్సార్సీ నేతలేనని పేర్కొన్నారు. వివేకానందరెడ్డిని ఎవరు చంపారో వైఎస్సార్సీ నేతలు సమాధానం చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీ అధికారంలో వస్తే ప్రజల ప్రాణాలకు, భూములకు రక్షణ ఉండదన్నారు. తాము దుర్మార్గులతో పోరాడుతున్నామన్నారు. మే 13వతేది వరకు అందరూ పోరాడాలని అందర్నీ ఎన్డీయే కూటమి కాపాడుకునే బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. అధికారంలో వచ్చాక మెగా డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో 160కు పైగా ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తున్నామని పేర్కొన్నారు. పలమనేరులో పనికి మాలిన ఎమ్మెల్యే ఉన్నాడని ఏ పని చేయాలన్నా 15శాతం కమీషన్ ఇవ్వాలన్నారు. ఆలయాలు, మసీదుల భూములు కొట్టేశాడని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేర్చా

>> సంక్షేమం విషయంలో కొత్త వరవడి సృష్టించామని చెప్పారు. పథకాలు కొనసాగా లంటే మళ్లీ తనను గెలిపించాలని కోరారు. మహిళలే స్టార్ క్యాంపెయనర్‌లుగా మారి ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్సీకి ఓటు వేయించాలని కోరారు. రాజకీయపరమైన పథవల్లో గానీ ఉద్యోగాల కల్పనలో గానీ సామాజిక సమతుల్యతను పాటించా మని సిఎం అభిప్రాయ పడ్డారు.
ఆచరణకు సాధ్యం కాని హామీలతో నైతిక విలువలు లేకుండా మళ్లీ ప్రజల్ని మోసం చేయడానికి ఏకమైన ప్రత్యర్థి పార్టీలను నమ్మొద్దని సూచించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్క అడుగు ముందుకు వేస్తే తాను నాలుగు అడుగులు ముందుకు వేస్తూ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కుట్రలు చేయడంతో పాటు కుటుంబాలు చీల్చడంలో చంద్రబాబు దిట్ట అని ఆయనకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.
ఈ సందర్భంగా కడప పార్ల మెంట్ పరిధిలో పోటీ చేయనున్న ఎమ్మెల్యే అభ్యర్థులను సభలో మరోసారి పరిచయం చేశారు.

# వైఎస్ సమాధివద్ద జగన్ నివాళులు

### ఇడుపులపాయ నుండి ప్రారంభమైన మేమంతా సిద్ధం బస్సుయాత్ర

### కుమారుడిని ఆశీర్వదించిన తల్లి వైఎస్ విజయమ్మ

### అడుగడుగునా సిఎం జగన్‌కు నీరాజనాలు



బుధవారం ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళుర్పిస్తున్న సిఎం జగన్

**వేంపల్లె, మార్చి 27, ప్రభాతవార్త:** నాన్నా.. నన్ను ఆశీర్వదించండి.. ప్రజలకు మరో ఐదేళ్లు సేవలందించేలా దీవించండి.. అంటూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్‌ఆర్ సమాధి వద్ద నివాళులర్పించారు. ఎన్నికల ప్రచారం కోసం చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర బుధవారం ఇడుపులపాయ నుండి ప్రారంభమైంది. తాడేపల్లి నుండి ఇడుపులపాయ చేరుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి, దివంగత వైఎస్‌ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మతపెద్దల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ తన కుమారుడు సిఎం జగన్‌కు ముద్దుపెట్టి ఆశీర్వదించారు. అక్కడ నుండి బస్సు యాత్ర ప్రారంభమై ప్రొద్దుటూరుకు సాగింది. దారి పొడవునా ప్రజలు నిలుచుకుని సిఎం జగన్‌కు స్వాగతం పలికారు. వేంపల్లె ప్రధాన రహదారులన్నీ జనాలతో కిక్కిరిసిపోయాయి. ఇసుకేస్తే రాలనంతగా జనసంద్రంగా దారులు మారాయి. సీఎం జగన్ బస్సు పైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వీరపునాయునిపల్లె క్రాస్ వరకు మండలంలో బస్సు యాత్ర సాగింది.



బుధవారం పవన్‌ను కలిసిన ఒంగోలు ఎంపి మాగుంట, తనయుడు రాఘవరెడ్డి

# గౌరవించాల్సిందే: పవన్

>> వ్యూహాల్లో భాగంగా అభ్యర్దులకు సంబంధించి కొన్ని మార్పులు చోటు చేసుకోవచ్చునన్నారు. ఈ క్రమంలో ఆయనను మచిలీపట్టణం ఎంపి వల్లభనేని బాలశౌరి పవన్ కల్యాణ్‌తో బేటీ అయ్యారు. పలు అంశాలపై మాట్లాడారు.ఇదే సమయంలో విజయవాడ టిక్కెట్టును ఆశిస్తున్న పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ పవన్ కల్యాణ్‌ను కలుసుకున్నారు.తన మనస్సులో మాట ఆయనకు తెలిపారు.తనకు అభ్యర్థిత్వం ఇవ్వాలని కోరారు. అయితే ఈ బేటీ అంశాలు బయటకు రాలేదు. పోతిన మహేష్ పవన్‌ను కలిసిన తరువాత మౌనంగా వెళ్ళిపోయారు. ఇక జనసేన పార్టీ పోటీ చేసే 18 అభ్యర్దుల జాబితాను ఇటీవల అధికారికంగా పవన్ కల్యాణ్ విడుదల చేసారు. వారంతా క్షేత్రస్థాయిలో తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించుకోవచ్చని ఆదేశించారు.ఈ నెల 30వ తేది లోపు అభ్యర్దుల పూర్తి స్థాయి జాబితాను విడుదల చేసి ఎన్నికల ప్రచారంలో బీజీ కావాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నారు. టిడిపి, జనసేన, బీజెపి కూటమితో కలిసి పోటీ చేస్తున్న క్రమంలో జనసేనకు 21 సీట్లు కేటాయించారు.జనసేన అవనిగడ్డ, పాలకొండ, విశాఖ దక్షణ స్దానాలను పెండింగ్‌లో పెట్టి 18 మంది అభ్యర్దులు పేర్లు వెల్లడించారు. వారు యుద్ధప్రతిపాదికన ప్రచారానికి దిగాలని ఆదేశించారు.జనసేన ప్రకటించిన 18 అభ్యర్దుల జాబితాను అనుసరించి పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారు. నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, రాజానగరం నుంచి బత్తుల బలరామ కృష్ణ, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్, నిడదవోలు నుంచి కందుల దుర్గేష్, పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు, యలమంచిలి నుంచి సుందర విజయకుమార్, పి.గన్నవరం నుంచి గిడ్డి సత్యనారాయణ రాజోలు నుంచి దేవ ప్రసాద్, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం పులపర్తి ఆంజనేయులు,నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం చిర్రి బాలరాజు, తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులు,రైల్వే కొడూరు నుంచి డాక్టర్ యనమల భాస్కరరావును జనసేన అభ్యర్దులుగా ప్రకటించింది. జనసేనకు పొత్తులో బందరు.కాకినాడ పార్లమెంటు స్దానాలు దక్కాయి. కాకినాడ నుంచి ఉదయ్‌ను పోటీలో నిలిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పవన్ ఇప్పటికే ప్రకటించారు.మచిలీపట్టణం నుంచి సిట్టింగ్ ఏంపీ వైకాంగ్రెస్ నుంచి వచ్చిన వల్లభనేని బాలశౌరినే అభ్యర్దిగా ఉంచుతారా?,నాగబాబును అక్కడ అభ్యర్దిని చేసారా అనే విషయం తెలియాల్సి ఉంది,అదే జరిగితే వల్లభనేని శౌరి అవనిగడ్డనుంచి అసెంబ్లీకి జెఎస్పీ అభ్యర్దిగా పోటీలో నిలిచే అవకాశం ఉంది.

**పవన్‌ను కలిసిన నేతలు మాగుంట, వరప్రసాద్**
జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో ఒంగోలు ఎంపి, టిడిపి నేత మాగుంట శ్రీనివాసులురెడ్డి భేటీ అయ్యారు. బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ భేటీలో మాగుంట రాఘవ్, ఒంగోలు నేతలు ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ తదితరులు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్టు సమాచారం.. అదేవిధంగా తిరుపతి లోక్ సభస్థానం బిజెపి అభ్యర్థి వరప్రసాద్ జనసేన అధ్యక్షుడు పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పోలీసుల అదుపులో మునావర్ ఫరూఖీ

**ముంబై, మార్చి 27:** స్టాండప్ కమెడియన్, బిగ్‌బాస్ విన్నర్ మునావర్ ఫరూఖీ మరోసారి వివాదాల్లో నిలిచాడు. ముంబైలోని హుక్కా బార్‌లో జరిగిన సోదాల అనంతరం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని ఫోర్ట్ ఏరియాలో చట్టవిరుద్ధంగా నడుపుతోన్న హుక్కా పార్లర్‌లో మంగళవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల వరకు సోదాలు జరిగాయి. కొంత మొత్తంలో నగదు, కొన్ని హుక్కా పాట్స్‌ను సీజ్ చేశారు. 'దాడుల్లో భాగంగా ఫరూఖీ, మరికొందరు హుక్కా పీలుస్తున్నట్లు మా సిబ్బంది గుర్తించారు.

# బిజెపి జాబితా విడుదల

>> భూపతిరాజు శ్రీనివాసవర్మ,తిరుపతి(ఎస్సీ) నియోజకవర్గం నుంచి వరప్రసాదరావు, రాజంపేట నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ప్రకటించింది.బిజెపి కూటమిలో తమకు లభించిన 10 అసెంబ్లీ స్థానాలు కాక, 11వ స్థానం కోసం టిడిపితో గత నాలుగు రోజులుగా సంప్రదింపులు జరుపుతోంది.
అందుకు కూటమి పక్షాలు జనసేన, టిడిపి సముఖత వ్యక్తం చేయక పోవడంతో 10 అభ్యర్థులను ప్రకటించింది.అయితే 11వ స్థానం కోసం బిజెపి టిడిపిపై వత్తిడిని కొన సాగించాలని నిర్ణయించుకుంది. ముందే అనుకున్నట్లు రాజకీయ ఊహాగానాలను నిజం చేస్తూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుజనాచౌదరిని బిజెపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా నిలిపింది. పార్లమెంటు అభ్యర్దిత్వాన్ని ఆశించిన సత్యకుమార్‌కు ధర్మవరం అసెంబ్లీ స్థానం కేటాయించింది.

# ముందస్తు అనుమతి

>> కునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో నాలుగు ఇంటు 8 అడుగుల బ్యానర్.ఒక ఫ్లాగ్‌ను అనుమతించాలన్నారు.అయితే వీటన్నింటికి 48గంటల ముందుగా సువిధా పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కొన్ని అత్యవసర రాజకీయ పార్టీలు 48 గంటల ముందు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్‌లైన్ ద్వారా కూడా అత్యావసర దరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటిని ఎన్కోర్ పోర్టల్లో నమోదు చేసి సకాలంలో తగిన అనుమతులను జారీ చేయాలని సూచించారు.
ఇంటింటికి ప్రచారం విషయంలో ముందుగా అనుమతి తీసుకోవాలనే నిబంధనపై రాజకీయ పార్టీలన్ని ముక్తకంఠంతో అభ్యంతరం పెట్టాయన్నారు. ఈ అంశంపై ఇతర రాష్ట్రాలు ఏ విధానాన్ని అనుసరిస్తున్నాయో గమనిస్తామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి తగిన రీతిలో చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జిహెచ్ఎంసీ చట్టాలను పరిగణనలోకి తీసుకుంటూ అనుమతులను మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ప్రస్తుతం అమలుల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వం రంగసంస్థలకు చెందిన వాణిజ్య స్థలాలతో పాటు కార్యాలయాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించవద్దన్నారు. ప్రస్తుతం జాతీయ, ప్రధాన రహదారుల పక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిపదికన కేటాయించాలన్నారు. నూతన హోర్డింగులకు అనుమతులను ఏ మాత్రం ఇవ్వద్దన్నారు. ప్రైవేటు భవనాలపై వాల్‌పెయింట్స్‌కు ఎటువంటి ఎటువంటి అనుమతి లేదన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపుసిఇఒలు పి.కోటేశ్వరరావు, ఎమ్ఎస్ హరేంధిర ప్రసాద్, జాయింట్ సిఇఒ ఎ.వెంకటేశ్వర రావు, డిప్యూటీ సీఈవోలు కె.విశ్వేశ్వరరావు, ఎస్.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్18కి వాయిదా

>> తుందని స్పష్టం చేసింది.2018 గ్రూప్-1 కింద 167 పోస్టులకి నోటిఫికేషన్‌ను ఎపిపిఎస్సీ ఇచ్చింది. ఆ పరీక్ష మెయిన్స్ అవకతవకలు జరిగాయని, మూడు సార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్దులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి, ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేసామని ప్రభుత్వ, ఎపిపిఎస్సీ న్యాయవాదులు ధర్మాసనం ముందు తమ వాదనలను విన్పించారు.అయితే సింగిల్ జడ్జి బెంచీ మెయిన్స్ పరీక్షలు రద్దు చేసింది.ప్రభుత్వం, ఎపిపిఎస్సీ ఈ తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచిని ఆశ్రయించాయి. డివిజన్‌బెంచి సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై పాక్షికంగా స్టే జారీ చేసింది.,ఈ కేసు తదుపరి విచారణ వచ్చే నెల 18న మరో పర్యాయం జరుగనున్నది. హైకోర్టు తదుపరి నిర్ణయం తీసుకునే వరకు 2018 గ్రూప్-1 పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలో ఉద్యోగులుగా ఉన్న వారంతా తమ విధులు యధావిధిగా కొనసాగించవచ్చు. సింగిల్ బెంచి నిర్ణయంతో పలువురు ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు వారికి కొంత ఉపశమనం కలిగించాయి.

### వారం - వర్జ్యం

తేది: 28-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,
శిశిర ఋతువు, బహుళ పక్షం,
తదియ సా 6:58 , స్వాతి సా 6:37,
వ,రా 12:41 -2:25,
దు:ఉ 10:19 -11:08,2) మ 3:12-4:01,
శుభసమయం ఉ.7:45-8:20,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు.

### వార్తాఫలం

**మేషం:**సన్నిహితుల నుంచి ముఖ్య విషయాలను గ్రహిస్తారు. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**వృషభ:**పనులు సకాలంలో పూర్తిచేస్తారు.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మిథునం**: ఋణవత్తిడుల నుండి బయటపడటానికి తగిన ప్రయత్నాలు చేస్తారు.

**కర్కాటకం**: రాజకీయాల వైపు ఆలోచన మారుతాయి. కొత్త పరిచయాలు పెరుగుతాయి.

**సింహం:**కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.పోటీ పరీక్షలో విజయం సాధిస్తారు.

**కన్య**: చర్చాగోష్టిలో పాల్గొంటారు. ఆరోగ్యం మందగిస్తుంది. ధన లాభం

**తుల** : మీలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు .

**వృశ్చికం:**ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.వాహన కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు**: శ్రమ మీది ఫలితం వేరొకరిది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మకరం** :ఋణాలు కొంత వరకు తీరుస్తారు. కాలనికి అనుగుణం పని చేస్తారు.

**కుంభం:**సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. వాళ్ళ అభివృద్ధి మీదిగా భావిస్తారు .

**మీనం**: అధిక ఆలోచనలు శ్రేయస్కరం కాదు. యోగ చేయండి. పోటీ పరీక్షల్లో విజయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 268834
2nd Prize Rs.7000/- 81171
3rd Prize Rs.3500/-
24241 43397 53636 53754 54678
58844 59107 64592 94005 99777
4th Prize Rs.200/-
1936 2791 3997 4063 4543 4657 5808
6660 7799 9971
5th Prize Rs.100/-
0883 0976 3184 5736 5797 5903 6360
7019 7525 8405
6th Prize Rs.50/-
0035 1457 3037 4559 6244 8039 9273
0348 1616 3175 4577 6488 8102 9274
0425 1687 3187 4584 6498 8154 9347
0667 1719 3217 4653 6537 8226 9413
0687 1780 3250 4699 6791 8279 9487
0737 1834 3261 4758 6878 8432 9555
0847 1861 3510 4773 6953 8499 9614
0889 1935 3563 4904 7283 8648 9708
0970 2093 3572 4931 7479 8861 9772
1074 2213 3829 5263 7696 8886 9894
1082 2513 4052 5340 7753 8889
1101 2528 4242 5378 7832 8934
1117 2552 4305 5398 7920 9056
1238 2610 4347 5491 7968 9144
1398 2940 4416 5943 7991 9214

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 168775
2nd Prize Rs.7000/- 00399
3rd Prize Rs.3500/-
08437 11213 17109 21765 22374
45926 67985 71223 89689 97792
4th Prize Rs.200/-
1465 1807 4573 4703 5258 5836 6937
6986 7464 7817
5th Prize Rs.100/-
1025 1266 4177 5221 5781 6332 7542
9273 9428 9750
6th Prize Rs.50/-
0045 1631 2889 4272 5532 7201 8786
0416 1683 2906 4308 6018 7288 8911
0421 1733 3135 4329 6131 7423 9183
0655 1993 3250 4353 6300 7597 9220
0834 2001 3404 4367 6361 8157 9355
0854 2126 3424 4478 6406 8230 9419
0888 2205 3522 4702 6636 8327 9490
0928 2296 3652 4764 6658 8383 9604
0962 2350 3663 4791 6850 8474 9620
0967 2373 3930 4927 6974 8565 9820
1217 2404 3997 5156 6987 8570
1249 2409 4140 5244 7031 8619
1287 2470 4141 5306 7104 8632
1531 2847 4165 5336 7151 8665
1621 2872 4199 5356 7169 8777

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 487685
2nd Prize Rs.7000/- 96481
3rd Prize Rs.3500/-
10543 17607 21389 39852 46969
64282 65901 82739 83101 85706
4th Prize Rs.200/-
1280 2073 2094 2501 8214 8223 8562
8771 9240 9754
5th Prize Rs.100/-
0217 0924 1304 2125 2340 2648 5305
6546 7249 9576
6th Prize Rs.50/-
0060 1521 3253 4979 6551 7680 9537
0113 1764 3266 5096 6735 7697 9593
0317 1849 3274 5125 6746 7716 9619
0336 1856 3307 5180 6762 7846 9656
0508 2138 3440 5422 6821 7911 9662
0646 2203 3496 5544 7138 8217 9672
0711 2312 3536 5574 7288 8321 9695
0767 2360 3997 5584 7289 8338 9722
0791 2367 4109 5878 7312 8424 9730
1041 2399 4293 6106 7332 8458 9985
1102 2513 4522 6113 7399 8528
1109 2549 4636 6239 7406 8715
1158 2813 4684 6265 7484 9145
1300 2866 4806 6320 7487 9187
1354 3234 4948 6479 7663 9432

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 631987
2nd Prize Rs.7000/- 00946
3rd Prize Rs.3500/-
11571 12947 19311 19382 22586
24848 34733 38277 78862 93393
4th Prize Rs.200/-
1765 3255 4795 5574 6163 6511 7441
8242 8886 9444
5th Prize Rs.100/-
1119 1352 1410 2720 4958 5071 6958
7284 7886 9072
6th Prize Rs.50/-
0000 1051 3286 5164 6228 7396 9127
0001 1163 3485 5249 6299 7469 9134
0082 1246 3608 5310 6302 7511 9404
0213 1477 3641 5341 6317 7542 9719
0287 1712 3760 5446 6424 8015 9743
0354 1780 3799 5562 6649 8159 9865
0436 2023 3847 5695 6749 8203 9893
0530 2039 4198 5745 6811 8217 9895
0617 2240 4336 5769 6830 8311 9947
0649 2246 4535 5779 6934 8508 9964
0737 2451 4578 5941 6970 8601
0775 2735 4973 6024 7041 8820
0836 2800 5077 6130 7171 8852
0895 2960 5104 6136 7342 9037
1009 3041 5131 6204 7392 9103

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 849593
2nd Prize Rs.7000/- 24869
3rd Prize Rs.3500/-
16361 34972 64961 65947 67457
73183 76464 89119 89819 92031
4th Prize Rs.200/-
1994 2946 3048 3787 5267 5704 7543
7740 8075 8492
5th Prize Rs.100/-
0399 1711 1989 2828 3019 4882 7774
8910 9780 9996
6th Prize Rs.50/-
0014 1410 2816 4924 6847 7770 8902
0039 1456 2882 4985 6857 7935 8949
0144 1470 2888 5058 6880 8027 8973
0167 1606 2986 5608 6935 8078 9088
0193 1800 3054 5708 6949 8081 9171
0258 1814 3179 5760 7034 8224 9549
0319 1964 3254 5828 7202 8246 9585
0341 2085 3685 5945 7217 8368 9590
0348 2242 3813 5987 7356 8378 9961
0812 2243 3816 6252 7388 8421 9993
0818 2268 3875 6370 7410 8439
1112 2433 4378 6444 7417 8481
1298 2496 4591 6463 7451 8697
1348 2521 4796 6528 7588 8706
1379 2746 4838 6605 7646 8880

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 965972
2nd Prize Rs.7000/- 45974
3rd Prize Rs.3500/-
32192 39305 40601 43892 59688
85056 85370 86224 90423 93294
4th Prize Rs.200/-
0057 0891 1316 1591 1756 3961 4619
4728 8766 8988
5th Prize Rs.100/-
0944 2306 2318 2768 2975 3292 5133
6333 6493 9093
6th Prize Rs.50/-
0019 1900 3438 5257 6451 7786 9020
0109 2065 3484 5285 6462 7854 9132
0126 2198 3528 5479 6467 7976 9354
0253 2274 3577 5486 6621 8129 9401
0497 2398 3823 5635 6719 8189 9413
0563 2409 4077 5659 6907 8231 9620
0612 2661 4279 5706 6918 8378 9696
0865 2692 4345 5707 7054 8590 9896
1376 2737 4439 5977 7131 8630 9918
1455 2826 4716 6107 7220 8674 9982
1484 2960 4810 6109 7442 8778
1500 3034 4868 6146 7567 8886
1551 3064 4882 6230 7640 8897
1581 3323 4978 6282 7651 8919
1601 3346 5089 6444 7699 8972

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 117116
2nd Prize Rs.7000/- 79884
3rd Prize Rs.3500/-
25486 28460 44660 45682 51577
68843 74348 84720 95327 97035
4th Prize Rs.200/-
0887 1580 2666 3741 5439 5462 7451
8070 8968 9080
5th Prize Rs.100/-
1712 1780 1993 2182 4206 4385 4952
5927 6093 8712
6th Prize Rs.50/-
0350 1719 3303 5113 6328 7814 9280
0389 1809 3305 5120 6582 7845 9309
0496 1837 3551 5151 6683 7864 9353
0595 2156 3662 5304 6688 7941 9376
0747 2304 3746 5318 6712 7996 9456
0891 2566 3783 5506 6875 8041 9532
0952 2586 3925 5513 6979 8271 9635
1141 2656 3996 5748 7011 8418 9694
1145 2721 4302 5864 7052 8538 9879
1299 2805 4421 5956 7259 9032 9948
1311 2810 4540 5974 7290 9070
1334 2819 4635 6010 7363 9166
1522 2832 4779 6053 7479 9213
1588 2980 4984 6059 7632 9238
1713 3179 5047 6225 7807 9277

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 735551
2nd Prize Rs.7000/- 75269
3rd Prize Rs.3500/-
15028 17045 17972 20474 23425
31152 35682 38217 70782 86864
4th Prize Rs.200/-
5286 5807 5819 5982 6732 7295 7863
8019 8392 8662
5th Prize Rs.100/-
0062 1286 1307 1672 1736 2867 6293
6639 8333 8757
6th Prize Rs.50/-
0196 2489 3635 4716 5526 7244 8983
0243 2552 3882 4728 5619 7482 9058
0439 2586 4043 4749 5640 7621 9109
0463 2799 4114 4806 5785 7787 9485
0614 2813 4123 4855 5834 7852 9492
0806 2862 4258 4905 5877 8064 9775
1065 2866 4340 4920 6086 8222 9862
1289 2964 4435 4969 6172 8351 9879
1297 3045 4457 5014 6230 8363 9958
1609 3286 4473 5096 6570 8372 9968
1632 3366 4538 5221 6608 8423
1671 3378 4542 5394 6793 8454
1706 3481 4573 5439 6820 8657
1921 3497 4629 5506 6878 8721
2126 3566 4687 5519 7190 8807

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 443360
2nd Prize Rs.7000/- 34411
3rd Prize Rs.3500/-
05560 07808 22731 22824 37822
70136 71117 75724 88920 97115
4th Prize Rs.200/-
0668 1632 1805 1929 2000 4598 6468
7887 8382 9391
5th Prize Rs.100/-
0492 1266 1480 2358 3686 4405 6441
7644 9251 9677
6th Prize Rs.50/-
0045 1458 2691 5120 6544 7443 8540
0138 1665 3266 5189 6661 7490 8679
0195 1686 3334 5301 6685 7541 8696
0242 1747 3401 5499 6689 7588 8705
0311 1778 3812 5634 6697 7695 8865
0414 2029 3887 5659 6748 7700 8917
0487 2058 3920 5706 6775 7707 9316
0569 2146 4143 5806 6854 7771 9580
0633 2221 4295 5950 7122 7868 9886
0780 2232 4479 5990 7231 8034 9946
0824 2327 4509 6291 7239 8047
0908 2448 4527 6378 7244 8213
0915 2597 4634 6394 7251 8238
1020 2615 4871 6407 7290 8311
1072 2678 4996 6513 7345 8345

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 384722
2nd Prize Rs.7000/- 56845
3rd Prize Rs.3500/-
02091 08845 23434 32389 54536
68963 75257 76280 77807 79720
4th Prize Rs.200/-
1062 1216 4819 5733 5901 6148 7565
7614 8513 8553
5th Prize Rs.100/-
0054 0518 1400 2676 3099 4543 4591
8117 8893 9649
6th Prize Rs.50/-
0000 0942 2661 3832 5739 7131 8784
0021 0983 2695 4159 5749 7151 9285
0145 1311 2717 4532 5798 7421 9329
0231 1402 2954 4712 5925 7439 9396
0316 1697 3006 4736 5964 7490 9489
0331 1743 3084 4794 6041 7599 9731
0404 1886 3146 4877 6089 7690 9745
0600 2132 3288 4974 6245 7824 9793
0715 2263 3404 5082 6415 7845 9832
0725 2368 3416 5170 6492 7846 9923
0758 2436 3491 5269 6679 7952
0787 2498 3554 5373 6806 8122
0814 2553 3628 5492 7090 8151
0846 2558 3699 5643 7115 8356
0885 2597 3809 5728 7118 8643

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 735782
2nd Prize Rs.7000/- 79607
3rd Prize Rs.3500/-
13643 24148 24625 35144 46455
57347 68348 79196 81474 92468
4th Prize Rs.200/-
0406 0408 0902 1430 4953 5062 5459
6231 6619 7240
5th Prize Rs.100/-
1512 1811 4199 5214 5703 6183 6920
7342 7809 8916
6th Prize Rs.50/-
0095 1442 2142 3176 4470 6975 8520
0165 1542 2191 3208 4571 6987 8749
0263 1554 2373 3502 4586 6996 8809
0341 1654 2406 3574 5008 7088 8980
0386 1720 2594 3577 5043 7228 9044
0387 1885 2598 3629 5109 7543 9317
0583 1920 2630 3705 5160 7806 9551
0666 1945 2680 3772 5338 7892 9615
0834 1946 2727 4100 5435 7945 9743
0927 2003 2737 4262 5467 7997 9848
0946 2019 2754 4265 5572 8042
0992 2048 2797 4267 5742 8104
1165 2081 2804 4372 6384 8205
1219 2084 2806 4387 6664 8272
1361 2106 2922 4467 6668 8300

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 967173
2nd Prize Rs.7000/- 56722
3rd Prize Rs.3500/-
12251 23295 34189 45154 56428
67403 78531 89635 89843 91110
4th Prize Rs.200/-
0459 1479 1834 5258 5828 5835 7671
7722 8609 9574
5th Prize Rs.100/-
0468 1032 3372 5541 5691 6267 7164
8532 9361 9975
6th Prize Rs.50/-
0010 1851 3294 5141 6717 7946 9323
0833 1938 3296 5172 6732 8104 9324
0907 2032 3305 5430 6764 8228 9374
0948 2235 3306 5460 6873 8258 9468
1029 2253 3401 5613 6904 8381 9511
1218 2280 3476 5654 6923 8408 9620
1276 2373 3818 6169 6928 8416 9796
1340 2405 3934 6170 7097 8618 9800
1524 2420 3936 6228 7107 8625 9901
1576 2889 4088 6256 7129 8759 9902
1593 2937 4659 6293 7184 8807
1636 3003 4738 6332 7651 8863
1639 3022 4909 6359 7779 8876
1788 3097 4968 6476 7786 8955
1792 3178 5011 6536 7876 9126

# తాడేపల్లి ప్యాలెస్ పెద్దల డైరెక్షన్‌లోనే మద్యం, లిక్కర్ డంప్‌లు

## - సాక్ష్యాధారాలతో సహా బయటపడినా చర్యలు శూన్యం
## : టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రేణిగుంట ఎఫ్‌సిఐ గోదాము వద్ద వైసిపి నేతల ఆధ్వర్యంలో నగదు, మద్యం ప్రచార సామగ్రికి సంబంధించిన డంప్‌లు బట్టబయలు అయినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవటం వెనుక ఆంతర్యం ఏంటి? అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ డంప్‌లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించలేదని అన్నారు.. ఇలాంటివి 4 డంప్‌లు రేణిగుంటలో ఉన్న విషయం టిడిపి నేతలు సాక్ష్యాధారాలతో సహా నిరూపిస్తున్నా ఇప్పటి వరకు అధికారులు స్పందించకపోవటం వెనుక తాడేపల్లి పెద్దల ఒత్తిళ్లు ఉన్న విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు.. కుక్కర్లు, ఫ్యాన్లు, గొడుగులు వంటి 52 రకాల సామగ్రితోపాటు నగదు కూడా ఉన్నట్టు సమాచారం వస్తున్నా.. ఇంతవరకు కలెక్టర్ గానీ, ఆర్వోగానీ చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు ఇక్కడి నుంచే మద్యం, తాయిలాలను పంపిణీ చేసేందుకు వైసిపి నేతలు చేసిన కుట్రలను సాక్ష్యారాధాలతో సహ బట్టబయలు అయ్యాయన్నారు.. ఈ డంప్ వెనుక ఉనన ఒంగోలుఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డిని, చంద్రగిరి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హులుగా ప్రకటించాలని కోరారు. ఈ డంప్ వెనుక ఉన్న తాడేపల్లి పెద్దలపై కడ చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



# ప్రపంచ రికార్డు సృష్టించిన నెల్లూరు జాతి ఆవు రూ.40 కోట్లకు విక్రయం

**న్యూఢిల్లీ, మార్చి 27:** మనదేశంలో ఆవులు చాలా రకాలు ఉంటాయి. వ్యవసాయ పనులకే కాకుండా పాలు ఇచ్చేందుకు కూడా మనం ఆవులను పెంచుకుంటాం. అయితే మేలు రకాల ఆవుల ధర చాలా ఖరీదుతో కూడుకున్నది. అంత ధర పెట్టి కొనుగోలు చేస్తే దానికి తగ్గట్టే పాల దిగుబడి కూడా ఉంటుంది. ఈ క్రమంలోనే మనదేశంలో ఎన్నో మేలు రకపు ఆవులు చాలా ప్రసిద్ధి చెందాయి. అందులో మన తెలుగు రాష్ట్రాల్లోని ఒంగోలు, నెల్లూరు ప్రాంతాలకు సంబంధించిన కొన్ని ఆవులకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఈ క్రమంలోనే మనదేశానికి చెందిన ఒక నెల్లూరు ఆవు ప్రపంచంలోనే అత్యంత ధరకు విక్రయించారు. భారత సంతతితో సంబంధం ఉన్న ఆ ఆవు ఏకంగా రూ.40 కోట్లకు అమ్ముడుపోవడంతో ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. బ్రెజిల్ దేశంలో నిర్వహించిన ఓ వేలంలో నెల్లూరు జాతికి చెందిన ఓ ఆవు అత్యధిక ధర పలికింది. వయాటినా 19 ఎఫ్ఐవి మారా ఇమోవిస్ జాతికి చెందిన నెల్లూరు ఆవు ఏకంగా 4.8 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.40 కోట్లకు విక్రయించారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆవుగా ఈ నెల్లూరు జాతి ఆవు రికార్డు సృష్టించింది. అయితే ఈ ఆవును మాత్రం ఇప్పుడు మనదేశం నుంచి బ్రెజిల్‌కు తీసుకెళ్లలేదు. ఈ నెల్లూరు రకానికి చెందిన ఆవును 1868లోనే బ్రెజిల్‌కు తరలించారు. అయితే ఆ తర్వాత బ్రెజిల్‌లో ఈ నెల్లూరు జాతి ఆవులు బాగా ఫేమస్ అయ్యాయి. ఈ జాతి ఆవు శాస్త్రీయ నామం బోస్ ఇండికస్. దీంతో బ్రెజిల్‌లో ఈ నెల్లూరు రకం ఆవులు భారీగా సంతానోత్పత్తి చేశాయి. ప్రస్తుతం బ్రెజిల్‌లో ఈ నెల్లూరు జాతికి చెందిన ఆవులే 1.6 కోట్లు ఉన్నాయంటే వీటికి అక్కడ ఎంతటి డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. చూడడానికి తెల్లగా కనిపించే ఈ నెల్లూరు జాతి ఆవులు వాటి భుజాలపై ఉబ్బెత్తుగా మూపు రాలను కలిగి ఉంటాయి. ఈ నెల్లూరు జాతి ఆవులు వేడి ప్రాంతాల్లో కూడా సులభంగా జీవించగలుగుతాయి. వీటికి వ్యాధి నిరోధక శక్తి కూడా ఎక్కువ ఉండటంతో రకరకాల వ్యాధుల నుంచి కూడా తప్పించు కోగలుగుతాయి.


# ‘పొత్తు’ ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## -పార్టీ శ్రేణులతో జనసేన అధినేత పవన్

**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన నాయకులు, శ్రేణులు ‘పొత్తు’ ధర్మాన్ని గౌరవిస్తున్నందుకు సంతోషంగా ఉందని పవన్ అన్నారు. ఎక్కడా పొరపాట్లకు, లోటుపాట్లకు తావివ్వకుండా మూడు పార్టీలూ క్షేత్రస్థాయి నుంచి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈకూటమి ఏర్పాటు అనేదిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నిర్ణయించిందని ప్రతిఒక్కరూ గుర్తుంచు కోవాలన్నారు.. పొత్తులో భాగంగా మన పార్టీ చేసిన త్యాగాలు రాష్ట్ర సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజల సంరక్షణ,శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం అని తొలి నుంచీ బలంగా చెబుతూనే ఉన్నామన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిద్దాం.. మిత్ర పక్ష కూటమిని గెలిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎవరైనా పొత్తు ధర్మానికి భిన్నంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్ధ బుద్ధితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాబోమని పవన్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్ పరిశీలిస్తూనే ఉంటుందని పవన్ వెల్లడించారు.

# గిరిజన మహిళలను అవమానిస్తే ‘కూటమి’ ప్రభుత్వంలో కఠిన చర్యలు

## - మహిళలను అవమానించటం వైఎస్సార్సీ నేతలకు కొత్తకాదు
## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** కొందరికి వయసు పెరిగినా బుద్ధిమాత్రం పెరగదని, అలాంటి వారు మహిళలను అవమానించి వేధిస్తుంటారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, సాలూరు అసెంబ్లీ ‘ఉమ్మడి’ కూటమి టిడిపి అభ్యర్థిని గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బొబ్బిలి మండలం, దొంగూరు వలసలో ఓ గిరిజన మహిళను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను సంధ్యారాణి తీవ్రంగా ఖండించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన గ్రామాల్లోఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కొండోళ్లం కొండోళ్లలాగే ఉన్నామని ప్రశ్నించిన ఓ గిరిజన మహిళపై చిన అప్పలనాయుడు కోపంతో ఊగిపోతూ, గతంలో మీకు కట్టుకోవటానికి చీరలు,రవికల ఉన్నాయా? జగన్ వచ్చిన తర్వాతే అవి మీకు వచ్చాయంటూ మాట్లాడం చినఅప్పలనాయుడు పురషహంకారానికి నిదర్శమని సంధ్యారాణి వ్యాఖ్యానించారు.. ఆయనకు 70 ఏళ్ల వయసు వచ్చినా బుద్ధి మాత్రం మారలేదన్నారు. గిరిజన మహిళ అభివృద్ధిపై ప్రశ్నించటం తప్పా? అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను అవమానించటం వైసిపి నాయకులకు కొత్తకాదని, పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు సతీమణిని అసెంబ్లీ సాక్షిగా అవమానించారని గుర్తుచేశారు. గిరిజన మహిళలపై దాడులు, హత్యలు: రాష్ట్రంలో గిరిజన మహిళలపై దాడులు, హత్యలు, అవమానాలు పెరిగిపోయాయని అన్నారు.ఇటీవల పల్నాడు జిల్లాలో మంచినీరు అడిగిన గిరిజన మహిళ సామునిభాయిని వైసిపి వాళ్ల ట్రాక్టర్‌తో తొక్కించి చంపారన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్లు వైసిపి నాయకులకు తమ సత్తా చూపెడతారన్నారు. గిరిజన మహిళలను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. మహిళలకు అన్యాయం, అవమానం జరిగితే బుల్లెట్ కంటే ముందే జగన్‌రెడ్డి వస్తాడని చెప్పే వైసిసి మహిళా నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారు? అంటూ ప్రశ్నించారు. గిరిజన మహిళలను అవమానిస్తే ఊరుకునేది లేదని, గిరిజనులపై దాడులకు, అవమానాలకు పాల్పడిన వారిపై రాబోయే ‘కూటమి’ ప్రభుత్వంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రైల్వేలో ఆత్మీయ పలకరింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజనల్ మేనేజర్ కార్యాలయం స్థానిక శాసనసభ సభ్యులు వై.వెంకటరామిరెడ్డి కుమార్తె గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ వై.నైరుతీ రెడ్డి, ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్య క్రమంలోభాగంగా డిఆర్ఎం.కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ వారిని మమేకం చేసుకుంటూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గుంతకల్లు నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ తండ్రి వై.వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేగాను, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాలగుండ్ల శంకం నారాయణని ఎంపిగాను గెలిపించు కోవాలని తద్వారా మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మైమూన్, వైకాపా నాయకులు నూర్ నిజమీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపిలో అసంతృప్తులున్నా సర్దుకుంటాయి: పురందేశ్వరి



## అభిప్రాయభేదాలున్నా పార్టీ నిర్ణయమే శిరోధార్యం
## జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్
## ప్రధాని మోడీని తిరిగి గెలిపించడమే ధ్యేయం
## సోము వీర్రాజు, విష్ణువర్ధన్, జివిఎల్
## టిడిపిని ఇంకో అసెంబ్లీ సీటు అడుగుతున్న బిజెపి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపిలో ఎటువంటి అసంతృప్తులు లేవని ఆ పార్టీ స్టేట్ చీఫ్ పురందేశ్వరి దగ్గుబాటి స్పష్టం చేసారు. బుధవారం విజయవాడలో పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయంలో ఆమె మాట్లాడారు.ఎన్డీఏ పొత్తులో తమ పార్టీ 10 అసెంబ్లీ స్దానాలు కేటాయించారని,మరో స్దానం అంటే 11 కేటాయించాలని భాగస్వామ్య పార్టీలను కోరామన్నారు.తమ పార్టీలో నాయకులంతా ఒక్కటేనని తెలిపారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇప్పటికే 6 లోకసబ అభ్యర్దుల జాబితాను విడుదల చేసారు.వీరిలో పార్టీలో సుదీర్ఘకాలం నుంచి ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శ తలెత్తింది.ఇది పార్టీలో అంతర్గతంగా తీవ్రగందరగోళానికి,అనుమానాలకు దారితీసింది.ఈ క్రమంలో మంగళవారం అంటే నిన్న జరిగిన సమావేశానికి సోము వీర్రాజు, సత్యకుమార్,విష్ణువర్దన్‌రెడ్డి, ఎంపీ జీవీఎల్ నరసింహం రాలేదు.వారంతా అసంతృప్తితోనే సమావేశానికి డుమ్మా కొట్టారనే ప్రచారనం విస్తృతంగా జరిగింది.ఒక్క రోజు వ్యవధిలో ఏం జరిగిందోగాని,బుధవారం పార్టీ కార్యక్రమాలకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ హాజరయ్యారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీలో కొన్ని అంశాలపై తమ మధ్య అభిప్రాయ బేదాలుంటాయి,తప్ప అసంతృప్తులు ఉండవని తెలిపారు.ఉన్నా సర్దుకుంటాయన్నారు.తాను నిన్న పార్టీ సమావేశానికి రాకపోవడానికి ప్రత్యేక కారణాలుండవన్నారు.ఇతర రాష్ట్రాలల్లో ఉన్నందున సమావేశానికి రాలేదన్నారు.దీనికి ప్రతికూల ప్రచారం సరికాదన్నారు.పార్టీ రాష్ట్రస్దాయిలో పోటీ చేయమన్న,వద్దన్న తాను అందుకు కట్టుబడి ఉంటానన్నారు.పార్టీ అధినాయకత్వం మాట తమకు శిరోధార్యం అన్నారు.తమ పార్టీ జాతీయనేతలు అరుణ్‌సింగ్, సిద్దార్ సింగ్‌లను కలవడానికి తాను వచ్చానన్నారు. మోడీని మూడో సారి గెలిపించు కుంటాయన్నారు. భారతీయ జనతాపార్టీ నేతలు విష్ణువర్దన్‌రెడ్డి,సోము వీర్రాజులు పార్టీ అంతర్గతంశాలపై మేము మీడియాతో ఎందుకు మాట్లాడాలని ప్రశ్నించారు.కొన్ని నిర్ణయాలపై తమకు భిన్న అభిప్రాయాలు ఉంటాయి.చివరికి అందరం ఒకే మాట మీద ఉంటామని వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఏ పార్టీలోకి బయటనుంచి నాయకులు,రావడం లేదు, ఎన్నికల్లో అభ్యర్దులు నిలబడటం లేదని వారు ప్రశ్నించారు.మాకు కేటాయించిన సీట్లు కొన్ని అదనంగా ఇవ్వాలని మా భాగస్వామ్యపక్షాలను అడుగుతున్నామన్నారు.

# రికార్డుస్థాయిలో మాటతప్పి మడమతిప్పిన జగన్

## - ఇచ్చిన హామీల్లో 85శాతం పూర్తి చేయలేదు - శాండ్, లాండ్, వైన్, మైన్‌లను దోపిడీ చేసి రూ,8,23,600 కోట్లు దోచుకున్నారు. - అయిదేళ్లలో రూ.11,52,000 వేల కోట్ల అప్పులు: ‘మండలి’ మాజీ సభ్యుడు జి.దీపక్‌రెడ్డి

**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నేనున్నాను. నేను విన్నాను. అంటూ గతంలోఎన్నికల ముందు ప్రచారం చేశారని,అయిదేళ్ల వరకు జగన్‌రెడ్డికి వినపడలేదు, కనపడలేదని మండలి మాజీ సభ్యుడు సీనియర్ నేత జి.దీపక్‌రెడ్డి ధ్వజ మెత్తారు.. మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పిమాట తప్పి, మడమ తిప్పడంలో సరిలేరు జగన్‌కు సాటి అనే విధంగా 5 ఏళ్ల పాలన సాగిందన్నారు.. ఎన్నికల ముందు ముద్దులు పెట్టుకుంటూ, తిరిగి ఇపుడు గుద్దులు గుద్దుతున్నారని ధ్వజమెత్తారు. మేనిఫెస్టో



బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పి ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిబంధనలకు విరుద్ధంగా ఉందని కక్షపూరితంగా ప్రజావేదికను కూల్చివేసి ప్రజాధనాన్ని వృధా చేశారని అన్నారు. నాలుగు నెలలపాటు ఒక గ్రాము ఇసుకను బయటకు కూడా రానివ్వకుండా 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులనురోడ్డున పడేశారన్నారు.. 125 వృతిదారులను దెబ్బతీశారని అమరావతిని ఆపేసి కాంట్రాక్టర్‌ను తరిమేశారని అన్నారు. అంతేకాకుండా ఇసుక, గ్రావెల్‌ను దొంగతనంచేశారని దుయ్యబట్టారు.. పెండింగ్ భవనాలను నిర్మిం చలేదని,ప్రధాని మోడీ అమరావతికి నిధులు ఇస్తామని చెప్పినా.. ఎందుకు తెచ్చుకోలేదని ప్రశ్నించారు.. పోలవరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్‌ను మెడపట్టి బయటకు తరిమేశారని అన్నారు. కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తామనిచెప్పి మాట మార్చారన్నారు.. పోలవరం ను ఆపేసి రాష్ట్ర భవిష్యత్‌నుసర్వ నాశనం చేశారని దుయ్యబట్టారు. అది పూర్తికాకపోవటంతో రూ.50వేల కోట్లు రాష్ట్రానికి నష్టం వచ్చేలా చేశారని దుమ్మెత్తి పోశారు. గత ప్రభుత్వ హయాంలో రూ.లక్ష 80వేల కోట్లు ఎంఒయులుచేసుకున్న వారితో మీరు కమీషన్ల కక్కుర్తికి వారు పారిపోయేలా చేశారన్నారు. పవర్ పర్చేజన్‌లు రద్దుచేశారన్నారు.. రద్దుచేయవద్దని దేశానికి చెడ్డపేరు వస్తుందని కేంద్రం చెప్పినా పట్టించుకోలేదన్నారు. పాత ధరల ప్రకారం రూ.5 యూనిట్ ధరను రద్దుచేసి నేడు రూ.18కి కొనుగోలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎపిలో ఫైనాన్షియల్ టెర్రరిజం జరుగుతోందని పారిశ్రామికవేత్తలు చెప్పటం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ సానుభూతిపూరులను ఊళ్లు ఖాళీ చేయించేలా బెదిరింపులుచేశారని, ఫిర్యాదలు చేసిన పట్టించు కోలేదని టిడిపి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని చూశారని, ప్రతి శుక్రవారం ఏ నాయకుడిని ఏ జైలుకు తీసుకెళతారో తెలియన్నారు. బ్రిటీష్ పాలన తెచ్చిన జగన్‌కు ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. టిడిపి ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దుచేసిందని, నిరుద్యోగ భృగతి, అన్నక్యాంటీన్లను తీసేశారన్నారు. శాండ్, లాండ్, వైన్,, మైన్‌లను దోచేశారని, అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రూ.8లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. భూకేటా యింపులు, గనుల తవ్వకాలు, సోలార్‌కు అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో లక్షల కోట్లు సంపాదించారన్నారు.. లిక్కర్ కమీషన్‌లో 1,00,000 కట్లు, 22(ఎ)అసైన్డ్ భూముల కుంభకోణం రూ.1,00,000 కోట్లు, ఇండోసోల్ కుంభకోణంలో రూ.75,000 కోట్లు, జిఐఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణంలో రూ.50,000 కోట్లు, టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో రూ.50,000 కోట్లు, విశాఖ భూముల కుంభకోణంలో రూ.40,000 కోట్లు, ఇసుక దోపిడీలో రూ.60,000 కోట్లు అన్నింటిలోనూ దోపిడీ చేశారన్నారు.

# సామాజిక పెన్షన్లకు సంబంధించి వాలంటీర్లు అధీకృత పత్రాలు తీసుకోవాలి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఏప్రిల్,మే నెలల సామాజిక పెన్షన్లకు సంబంధించి వాలంటీర్లు అధీకృత పత్రాలు తప్పని సరిగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉత్తర్వులు జారీ చేసింది.ఎన్నికల కోడ్ దృష్ట్యా బ్యాంకుల నుంచి నగదు తీసుకెళ్ళే గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వద్ద అథరైజేషన్ సర్టిఫికెట్ తప్పని సరి తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టీకరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎంపీడీవోలు), మున్సిపల్, నగర పంచాయతీ కమీషనర్లు, పంచాయతీ కార్యదర్శి,సంక్షేమ కార్యదర్శులు ఈ అధికృత ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేసారు.ఫించను పంపిణీ సమయంలో వాలంటీర్లు ఎటువంటి ప్రచారం నిర్వహించ కూడదన్నారు. పంపిణీ చేసినట్లుగా ఫోటోలు, వీడియోలు తీయవద్దని సెర్ప్ స్పష్టీకరించి చెప్పింది.ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీవ్రంగా ఉంటాయని సెర్ప్ సీఈవో కార్యాలయం స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా వాలంటీర్లు విధులపై పలు నియంత్రణలు ఉన్న దృష్ట్యా ఏప్రిల్,మే నెలల పంపిణీపై పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.వీటితో పెన్షన్‌దారుల్లో ఆందోళన నెలకుంది. ప్రభుత్వం స్పెర్ప్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వులతో సందేహాలకు తెరపడింది. నిబంధనలను అనుసరించి ఎప్పటి మాదిరిగానే ఫించనుదారులకు పెన్షన్లు అందుతాయి.

# తిరుమల సమాచారం

# వేదమంత్రాలు వింటుంటే మనసు ప్రశాంతం

## - శ్రీవారి దర్శనంలో సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేదమంత్రాలు వింటుంటే మనసు చాలా ప్రశాంతంగా, ఆనందంగా ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు)ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. స్వామివారి ఆశీస్సులందు కోవడం ఒక అనుభూతిని ఇచ్చిందన్నారు. బుధవారం ఉదయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్ దంపతులు ఆలయం వద్దకు చేరు కున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన జస్టిస్ చంద్రచూడ్ దంపతులు ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, 2024 సంవత్సరం డైరీ,క్యాలండర్లు, పంచగవ్య ఉత్పత్తులను అందజేశారు.

# పుట్టినరోజు వెంకన్న ఆశీస్సులందుకోవడం ఆనందం

## - తిరుమలలో సినీనటుడు రామ్‌చరణ్



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** పుట్టిన రోజును దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి చెంత జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఈ ప్రత్యేకమైన రోజున స్వామివారిని దర్శించుకోవడం మనసు ఎంతో సంతోష పడిందని సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్ తెలిపారు. ఆయన పుట్టినరోజును బుధవారం ఉదయం రామ్‌చరణ్, సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకారతో కలసి సాంప్రదాయ దుస్తుల్లో తిరుమలలో జరుపు కున్నారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన రామ్‌చరణ్ దంపతులను చూడటానికి, వారిలో కరచాలనం చేయడానికి అభిమానులు, టిటిడి సిబ్బంది ఉత్సాహం చూపారు. వ్యక్తిగత భద్రత సిబ్బంది కొంతవరకు నిలువరించారు. అయినా అబిమానులు ఆలయం ముందు, పరిసరాల్లో పెద్దసంఖ్యలో గుమికూడారు.

### “క్లీంకార” క్యూట్ - తిరుమలలో అభిమానుల సందడి

సినీనటుడు ,మెగాస్టార్ చిరంజీవి మనవరాలు(రామ్‌చరణ్,ఉపాసన కుమార్తె) చిన్నారి క్లీంకార తల్లిదండ్రులతో కలసి బుధవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోనికి చేరారు. తల్లి ఒడిలో ఉన్న క్లీంకార ఎంతో క్యూట్‌గా, తండ్రి పోలికలతో ఉండటాన్ని కెమెరాల్లో బంధించారు. దీంతో మెగా కుటుంబంలో క్లీంకార ఎంతో ముద్దుగా ఉందని అభిమానులు సందడి చేశారు. ఆలయంలోనికి ప్రవేశించే ముందు క్యూలైన్‌లో చిన్నారిని చూడటంతో ఆనందం వ్యక్తం చేశారు.

# వెంకన్న సేవలో హైకోర్టు సిజె జస్టిస్ ఠాకూర్



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్‌ఠాకూర్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి డైరీలను, పంచగవ్య ఉత్పత్తులను అందజేశారు.

# ప్రజలందరూ సంతోషంగా ఉండాలి


## - టిటిడి మాజీ ఇఒ డాక్టర్ దొండపాటి



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు టిటిడి మాజీ ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు తెలిపారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి అయిన ఆయన బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో దేవదేవుడిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

# భువనేశ్వరి ‘నిజం గెలవాలి’ పర్యటన

## - మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ‘నిజం గెలవాలి’ కార్యక్రమంలో భాగంగా టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం పోలవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, గన్నవరం ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత పోలవరం నియోజకవర్గం టి,నరసాపురం మండలం మక్కినవారిగూడెంలో పార్టీ కార్యకర్తల అబ్బదాసరి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 12న కృష్ణ(45) గుండెపోటుతో మృతిచెందారు. కృష్ణ చిత్రపటానికి భువనేశ్వరినివాళులర్పించి కుటుంబ సభ్యును ఓదార్చారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గం కుంచపల్లిలో పార్టీ కార్యకర్త తాడేపల్లి శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 11న శేఖర్ (45) మృతిచెందారు.. శేఖర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. అదేవిధంగా తాడేపల్లి నియోజకవర్గం పెంటపాడు మండలం, వెస్ట్ విప్పర్రుగ్రామంలోపార్టీ కార్యకర్త కోడి అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 14న కోడి అప్పారావు (62) గుండెపోటుతో మృతిచెందారు. అప్పారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం నిడమర్రులో పార్టీ కార్యకర్త గొర్రెల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించారు.. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గుండెపోటుతో మృతిచెందారు..సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వార్త

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.

-సోక్రటీస్

# తెలుగును నిర్లక్ష్యం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు తెలుగుభాష వివాదానికి గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తించి ఆ ప్రభుత్వం మూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలాచేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయనే విమర్శలు ఉన్నా తెలుగు భాషకు ఒక గుర్తింపు ఇవ్వడం తెలుగు ప్రజలు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా తెలుగుభాష మాట్లాడేవారు అసంఖ్యాకంగా ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా, 2011 నాటికి 8.3 శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉంది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠి భాషదక్కించుకున్నది. 2001లో 6.99 శాతంతో ఉన్న మరాఠి భాష 2011 నాటికి 7.09 శాతానికి పెరగడంతో తెలుగు నాలుగోస్థానానికి తగ్గిపోయింది. ఇలా ఇతర భాషలు క్రమేపీ పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణ శుద్ధి అర్థం అవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు లేకపోలేదు.అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిది కాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలాలు ఇవ్వడం ఏమాత్రం క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో అదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా, ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగా భావించే రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలువిధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు.పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏనాడో ఏర్పాటు చేశారు.విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో రెండు అధికారభాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాన్ని అయినా కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ నాటికే తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి.కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడువద్ద లభించినశాసనాలు క్రీ.శ577కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముతురాజ్ ధనుంజయుడు చెక్కించాడని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహన రాజుహాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథా, సప్తశతిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉన్నట్లు వెల్లడవుతున్నది. భారత్ నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్‌లు, ఫ్రెంచి, డచ్,బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అపారమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పొచ్చు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగుభాషాభివృద్ధికి ఎన్నో సదస్సులు సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలు కూడా ఎంతో ఘనంగా జరుపుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులోజరుగుతున్న నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. ఇందువల్ల సామాన్యులు కూడా ఇబ్బంది పడుతున్నారు. అటు అభివృద్ధిపైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకమానదు. పోలీసుస్టేషన్లలో నమోదవుతున్న కేసులు, న్యాయస్థానాల్లో వాదన,ప్రతివాదనలు, తీర్పులు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యుత్తరాలు, ఉత్తర్వులు అన్నీ ఆంగ్లంలో ఉండడంతో సామాన్యులకు అర్థంకాకుండా పోతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.

అత్యాశ దుర్గుణమే అయినప్పటికీ తరచుగా అది గొప్పతనానికి దోహదం చేస్తుంది.



జోసెఫ్ కన్రాడ్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### ఉపయోగం లేని ప్రకటనలెందుకు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న ఈ నేపథ్యంలో మెగాడిఎస్సీ ప్రకటన చేయడం వల్ల ఎవరికీ ఉపయోగం ఏమీలేదు.నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల అవసరం ఈ రోజుల్లో లేదు. ఉన్న టీచర్లనే వాళ్ల కొన ఊపిరి ఉన్నంతవరకు కొనసాగిస్తే సరిపోతుంది. ఫిజికల్‌గా పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లను, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్లో పనిచేసే కఠినమైన పనులుచేసే ఉద్యోగులను, పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను యాభైయేళ్లకే పదవీవిరమణ చేయిస్తేసరిపోతుంది. ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వాలు అయితేనేమి,రాష్ట్ర ప్రభుత్వాలు అయితేనేమి ఒక యేడాదికి ఒకసారి ఉద్యోగాలు కాంటాక్టు బేసిస్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చేసుకుంటూ ఉన్నారు. వారినే అలా కొనసాగిస్తూ ఉంటారు. ఒక సంవత్సరం పోయిన వెంటనే వారిని తీసివేసి కొత్తవారిని తీసుకుంటే ఇంకొకరికి ఉపాధి లభిస్తుంది.

-వి. భాస్కర్‌రావు, బొబ్బిలి

### తగ్గని అసమానతలు

పేదరికం తగ్గినా అసమానతలు తగ్గకపోవడం విచారకరం. దేశంలో 41 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని అది గ్రామీణ ప్రాంతాలలో పేదరికం 55 శాతం నుండి 33 శాతానికి చేరుకుందని ముఖ్యంగా బీహార్,అసాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఆ పేదరికం ఎక్కువ మొత్తంలో తగ్గిందని గతదశాబ్దానికిపైగా లెక్కలలో తేలిన నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం చేయవలసింది అసమానతలు తగ్గింపునకు కార్యాచరణ చేపట్టడం ముందున్న అసలు సవాల్. ఈ అసమానతలను వెంటనే తగ్గించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### అతిథి గృహాలను నిర్మించాలి

కనీసం పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవచూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి.జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు వారు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, సేద తీరడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు. అతిథిగృహాల నిర్మాణం తప్పనిసరి.

–షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పెరుగుతున్న అప్పులు

గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి కొత్తగా ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ మెడలో మోయలేని అప్పుల పూలమాల వేసింది. అప్పుల ఊబి నుండి బయట పడే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. అప్పుడే ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉంటుంది. సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవాళ్లే లబ్ధి పొందాలి. గతంలో ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నిర్దిష్ట నిర్మాణాత్మక ప్రణాళికతో ఆచితూచి అడుగులు వేస్తూ సుపరిపాలన సాగించాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకుండా అన్ని కోణాల్లో రాష్ట్ర అభివృద్ధి సాధించినప్పుడే తీసుకున్న బాధ్యతకు న్యాయం చేకూర్చినవారవుతారు.

- పి. లక్ష్మిప్రియ, నెల్లూరుజిల్లా

### రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

గత సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పు ప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా,బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి.

–జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

### అన్నదాతలను ఆదుకోండి

అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచాలి.

-ఎన్.రామకృష్ణ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ విద్యలో నాణ్యతను పెంచేదెలా?

**ప్రభుత్వం ద్వారా నేరుగా జీతభత్యాలు పొందుతున్న పాఠశాలలన్నింటిని 'ఆంధ్రప్రదేశ్ విద్యాసవరణ చట్టం'ద్వారా ఒకే గొడుగు కిందకు చేర్చి మున్సిపాలిటీ, ప్రభుత్వ,స్థానిక సంస్థ పాఠశాలలనే తేడా లేకుండా, అన్నిటిని ప్రభుత్వ పాఠశాలలుగానే పరిగణించి పరిపాలన కొనసాగాలి. సర్వశిక్ష అభియాన్ పూర్తిగా రద్దుచేసి డీఈఓ కంట్రోల్‌లోనే పరిపాలన జరిగే విధంగా, పేదపిల్లల పాఠశాలలను రక్షించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఏవిద్యార్థులైయితే చదువుచున్నారో ఆవర్గాల నుండే ఉపాధ్యాయులు ఉన్నప్పుడేవారికి మనువాద ప్రభుత్వ పాల నలో సరైనన్యాయం చేకూర్చుతుంది.ప్రైవేటు యాజమాన్యంలో చదువుతున్న పిల్లలకు అమ్మఒడిని పూర్తిగా నిషేధించాలి. ఇప్పటికే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరిఉన్నారు. ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలి.**

బేతాళ సుదర్శనం

భారత మనువాద ప్రభుత్వాల పాలనలో న్యూ- ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా పౌరుల విద్యను సామాజికంగా విధ్వంసం చేయడమే దిగ్భ్రాంది కలిగించే విషయం.ప్రభుత్వ పాఠశాలలు సక్రమంగా పనిచేస్తున్నట్టు సమాజానికి కనపడాలి గాని, అందులో విద్యను అభ్యసించే విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండకూడదనే విద్యాశాఖలోని పరిపాలన నిర్వహణ నిర్వహించే ఉన్నత ఉద్యోగుల లక్ష్యంగా కనబడుతుంది. ప్రభుత్వ విద్య ఉమ్మడి జాబితాలో ఉంది కనుక చాలా రాష్ట్రాలు మనువాద ప్రభుత్వాలు ప్రవేశ పెట్టి నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్నాయి.మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, హార్యానా, గుజరాత్‌లలో ఎన్ఇపి ఎందుకు అమలు కావడం లేదోఆలోచించాలి. జాతీయ విద్యా విధానాన్ని బీహార్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కేరళ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు అమలు చేయడానికి నిరాకరించాయి. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకే స్టాలిన్ ఇటీవల రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోని ఉమ్మడి జాబితా నుండి విద్యను తిరిగి రాష్ట్రజాబితాలోకి తీసుకురావాలని ఉద్వేగ భరితమైన విజ్ఞప్తిచేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల నుండి మూడు, నాలుగు, ఐదు తరగతులను దూరంగా ఉన్న ఉన్నత పాఠశాలలో కలిపారు. రాష్ట్రంలో 5,900 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలతో పాక్షికంగా విలీనం చేశారు. జాతీయ విద్యా విధానం మార్గదర్శకాల ప్రకారం విద్య నాణ్యతను మెరుగుపరచడం దీని ఉద్దేశ్యం. దాదాపు 2.4 లక్షల మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు తరలించారు. 63% తరగతి విద్యార్థులు ఎపిలో తరగతి వాక్యాన్ని చదవలేరు. ఎఎస్ఇఆర్ 2022 ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలకు, తదుపరి తరగతులకు మారుతున్న విద్యార్థులలో అభ్యాసన స్థాయిల పరంగా వార్షిక విద్యాస్థితి నివేదిక 2022 భయంకరమైన సత్యాలను బహిర్గతం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని 5వ తరగతి నుండి సర్వే చేయబడిన విద్యార్థులలో 36.3 శాతంమంది మాత్రమే క్లాస్ ॥ పాఠ్యాంశాలను చదవగలరు. 8వ తరగతి విద్యార్థులలో 33శాతం మంది క్లాస్ ॥ టెక్స్ట్ చదవలేరు. ॥। తరగతి నుండి మొత్తం విద్యార్థులలో 66 శాతం మంది తీసివేత (వ్యవకలనం) తెలియదు. 8వ తరగతి నుండి 48 శాతం కంటే ఎక్కువమంది విద్యార్థులు భాగహారం సాధారణ విభజనను పరిష్కరించలేకపోవడం ఇది విషాదకరమైన తీరు 5వ తరగతి పిల్లల్లో 70% మంది విభజన చేయలేరు.2018లో నిర్వహించిన అదే అధ్యయనంతో పోలిస్తే రాష్ట్రంలోని విద్యార్థుల అభ్యాస స్థాయిలో బాగా తగ్గుదల ఉంది.దీనికి పాక్షికంగా కోవిడ్-19 మహమ్మారి కారణమని చెప్పవచ్చు.ఉదాహరణకు, సర్వేచేయబడిన ఐదవ తరగతి పిల్లలలో 60 శాతం మంది 2018లో క్లాస్ ॥ వచనాన్ని చదవగలరు. 20022 అధ్యయనంలో ఇది 36.3%కి తగ్గింది. 8వ తరగతి విద్యార్థుల రీడింగ్ అసెస్ మెంట్ విషయానికొస్తే, ఇది 2018లో 78%కంటే 67% తగ్గింది. 2018తో పోలిస్తే అన్నితరగతులకు అంకగణిత మూల్యాంకనంలో ఇదేవిధమైన క్షీణత కనిపించింది.విద్య అనేది మూఢ నమ్మకాలు, ద్వేషం,హింస నుండి విముక్తమైన మనస్సులను సృష్టించాలి, జాతీయ ఐక్యత, సామాజిక ఐక్యత, మత



పరమైన సామరస్యం పెంపొందించడానికి ముఖ్యమైన వాహనంగా మారాలి. వ్యక్తులు, సమాజంలో నైతిక, మానవాతీత విలువలను పెంపొందించడమే సాధనంగా ఉండాలి. పౌర సమాజం నిర్లిప్తతతో ఉంటే మరల దేశంలో ఆధునిక మనువాద పాలేరు వ్యవస్థ పునరావృతం అవుతుంది. ఒక దేశ విద్యావ్యవస్థను పౌరులు సరిదిద్దుకోలేకపోతే, భవిష్యత్తులో తీవ్ర అంతర్యుద్ధం కూడా సంభవిస్తుంది.పేద పిల్లల ప్రభుత్వ విద్యను సరైన గాడిలో పెట్టాలంటే, ముందుగా (సెల్ఫోన్ను) చరవాణిని ఉపాధ్యాయులకు దూరం చేయాలి. నిర్బంధంగా ఉపాధ్యాయులు ఏ ఒక్కరూకూడా పాఠశాలలకు సెల్‌ఫోన్లను అనుమతించరాదు.నిరంతర గూగుల్ షీట్ రిపోర్ట్‌లు, అతి ముఖ్యంగా ప్రభుత్వదృష్టిలో ఉపాధ్యాయుల బోధన సామర్థ్యానికి ఉపయోగపడే యాప్స్‌మొత్తాన్ని కూడా తృణీకరించాలి. స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణను పూర్తిగా విస్మరించాలి. దీక్ష, నిష్ట,ఫిర్కి, స్విఫ్ట్‌చార్ట్, యూట్యూబ్ ద్వారా ఉపాధ్యాయులను మానసికంగా హింసించడం పూర్తిగా ఆపివేయాలి. టోఫెల్, ఇంటర్నేషనల్ బాకలారియేట్ ఆర్గనైజేషన్ ప్రపంచ వ్యాప్త పాఠశాలల సంఘం కోసం నాలుగు ఉన్నత-నాణ్యత, సవాలుతో కూడిన విద్యాకార్యక్రమాలను అందిస్తుంది.మెరుగైన, మరింత శాంతియుత ప్రపంచాన్ని సృష్టించే లక్ష్యంతోఉంది. ఈ ప్రోగ్రామ్‌లకు మద్దతుగా రూపొందించిన మెటీరియల్‌ల శ్రేణిలో ఈ ప్రచురణ ఒకటి.దీనిని ప్రస్తుతం ఆపివేయాలి.అధికారుల కమిషన్ల కోసం కక్కుర్తిపడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పనిదినాలకు నష్టం కలిగే విధంగా ప్రణాళికలు ఉన్నవి. విద్యాశాఖ ప్రవేశపెడుతున్న ఎపిపిఎస్ వలన ప్రయోజనం ఉన్నదా లేదా అనే అభిప్రాయాన్ని వ్యక్తిగతంగా తెలుసుకొన డానికి గూగుల్ షీట్‌ను నింపమని కోరుచున్నారు.ఉపాధ్యాయుల్లో ఉండే భయంతో కూడిన భక్తి,ఉదార స్వభావం వలన ప్రభుత్వంతో ఎందుకొచ్చిన గొడవఅని,ఆన్లైన్ పాఠాల వలన ఎంతో ప్రయోజనం ఉందని పేర్కొనడంతో మానసిక హింస పెద్దఎత్తున మొదలైంది.విద్యేతరపనుల్లో బీజీగాఉన్న బడి బయటఉన్న ఉపాధ్యాయులను పాఠశాలల్లో చేర్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. పాఠశాలలకు ఇస్తున్న మెయింటెనెన్స్ గ్రాంట్‌ను గత రెండు సంవత్సరాలుగా నిలిపివేశారు.వాటిని వెంటనేమంజూరు చేయాలి.మెటర్నిటీ లీవ్, దీర్ఘకాలిక మెడికల్ లీవ్ ఉపయోగించుకుంటున్నా ఉపాధ్యాయుల స్థానంలో తాత్కాలికంగా పనిచేయుటకు విద్యావాలంటీర్లను నియమించుకునే హక్కును ప్రధా నోపాధ్యాయులకు ఇవ్వాలి. ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన జరిగేటట్లు ప్రతి ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను, ఒక పిఈటిని హెడ్మాస్టర్ పోస్టులు శాంక్షన్ చేయబడాలి.గతంలోప్రవేశపెట్టబడిన క్లాప్‌ప్రోగ్రాం మాదిరిగానే చదవడం,రాయడం, నాలుగు చతుర్విధ ప్రక్రియలు,సబ్జెక్టులపై విషయ జ్ఞానాన్ని పరిశీలించే ప్రోగ్రామును తిరిగిప్రవేశపెట్టబడాలి. ప్రభుత్వం ద్వారా నేరుగా జీతభత్యాలు పొందుతున్న పాఠశాలలన్నింటిని 'ఆంధ్రప్రదేశ్ విద్యా సవరణ చట్టం'ద్వారా ఒకే గొడుగు కిందకు చేర్చి మున్సిపాలిటీ, ప్రభుత్వ,స్థానిక సంస్థ పాఠశాలలనే తేడా లేకుండా, అన్నిటిని ప్రభుత్వ పాఠశాలలు గానే పరిగణించి పరిపాలన కొనసాగాలి. సర్వశిక్ష అభియాన్ పూర్తిగా రద్దుచేసి డీఈఓ కంట్రోల్‌లోనే పరిపాలన జరిగే విధంగా, పేదపిల్లల పాఠశాలలను రక్షించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఏవిద్యార్థులైయితే చదువుచున్నారో ఆవర్గాల నుండే ఉపాధ్యాయులు ఉన్నప్పుడేవారికి మనువాద ప్రభుత్వ పాలనలో సరైనన్యాయం చేకూర్చుతుంది.ప్రైవేటు యాజమాన్యంలో చదువుతున్నపిల్లలకు అమ్మఒడిని పూర్తిగా నిషేధించాలి. ఇప్పటికే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరిఉన్నారు. ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలి. ●

# లేచి పడిన కెరటం కేజ్రీవాల్!

డాక్టర్ తిరునహరిశేషు

భారతదేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు కావడం దేశ రాజకీయాలలో సంచలనానికి కేంద్ర బిందువైందనే చెప్పాలి. ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థిగా ఐఆర్ఎస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్ 2011లో అన్నా హజారే, ప్రశాంత భూషణ్, కిరణ్‌బేడీ,యోగేంద్ర యాదవ్‌లతో కలిసి అవినీతికి నల్లధనానికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం జరిగిన పోరాటంతో వెలుగులోకి వచ్చి 2012లో దేశంలో ఉన్న అవినీతిని చీపురుతో ఊడ్చేస్తామనే నినాదంతో ఆమ్ ఆద్మీపార్టీని ఏర్పాటు చేసి ఒక సంవత్సరకాలంలోనే 2013లో ఢిల్లీ శాసనసభకి జరిగిన ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడం దేశరాజకీయాలలో సంచలనంగానే చెప్పాలి. దేశ రాజకీయాలలో మోడీ హవాకి ఎదురు నిలిచి 2015, 2020 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీ పార్టీని గెలిపించడమే కాదు 2014 లోక్‌సభ ఎన్నికలలో వారణాసి లోక్‌సభ స్థానం నుండి మోడీ పైనే పోటీ చేసి మోడీకి తానే బలమైన ప్రత్యర్థిననే సంకేతం పంపినాడు. ఆమ్ ఆద్మీపార్టీని ఢిల్లీకి మాత్రమే పరిమితం చేయకుండా పార్టీని పంజాబ్‌కి విస్తరించి అధికారం దక్కించుకోవడం గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, గోవా లాంటి రాష్ట్రాలకు కూడాపార్టీని విస్తరించి దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీని ఒక బలమైన జాతీయ పార్టీగా నిలబెట్టాడు. కేజ్రీవాల్ నాయకత్వంలో ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకు ప్రాచుర్యం పొందిన గుజరాత్ మోడల్ స్థానే ఢిల్లీ మోడల్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఢిల్లీ ప్రభుత్వం విద్య ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో, ఆరోగ్యం ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యం, తాగునీరు, మురికివాడలో నివసించే ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో తీసుకువచ్చిన సంస్కరణలు కేజ్రీవాల్‌ని దేశంలో ఒక విలక్షణమైన నాయకుడిగా నిలబెట్టడమేకాదు అతని ప్రతిష్టను కూడా పెంచిందనే చెప్పాలి. కేజ్రీవాల్ ప్రభుత్వ విద్యలో ఆరోగ్యరంగాలలో తీసుకొచ్చిన సంస్కరణలు కానీ మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం పేద మహిళలకు ఆర్థిక నగదు సహాయం లాంటి పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయంటే కేజ్రీవాల్ పనితీరుని అంచనా వేయవచ్చు. విద్య ఆరోగ్య సంస్కరణల ద్వారా కేజ్రీవాల్ ప్రభుత్వం ఎంత ప్రాచుర్యం పొందిందో ఢిల్లీ లిక్కర్ పాలసీలో చోటు చేసుకున్న అక్రమాల వలన ఢిల్లీ ప్రభుత్వం కేజ్రీవాల్ కూడా అంతే విమర్శల పాలయ్యారు అనేది కూడా వాస్తవం.2020లో కేజ్రీవాల్ మూడోసారి ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రూపొందించిన లిక్కర్ పాలసీ, ముడుపులు తీసుకొని ప్రైవేట్ వ్యక్తులకు ప్రైవేట్ లిక్కర్ వ్యాపారులకి అనుకూలంగా ముఖ్యంగా సౌత్ గ్రూపులోని ఇండోస్పిరిట్ నుండి 100 కోట్లరూపాయల ముడుపులు తీసుకొని తయారు చేశారనే ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్,సిబిఐ చేస్తున్న విచారణ సందర్భంగా ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన విజయ్ నాయర్ అరెస్టుతో ప్రారంభమైన అరెస్టుల పరంపర ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సంజయ్ సింగ్ అరెస్టుతోపాటు ఇప్పుడు కేజ్రీవాల్ వరకు అరెస్టులు కొనసాగడంతో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ ప్రతిష్ట మసకబారిందనే చెప్పాలి. కంటోన్మెంట్ ఏరియాలో కేంద్రపాలిత ప్రాంతాలలో లిక్కర్‌వ్యాపారం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలనే నిబంధనను తోసిరాజని ఢిల్లీ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకి వ్యాపారులకి లిక్కర్ సేల్స్‌ని అప్పగించడం ఒక తప్పు అయితే లిక్కర్ పాలసీని ఆమోదించకముందే వ్యాపారులకు లీక్ చేయడంతో ఢిల్లీ ప్రభుత్వం వ్యాపారులతో లాలూచీ పడిందనేఅభిప్రాయం కలగకమానదు. ఢిల్లీ లిక్కర్‌పాలసీ ప్రైవేట్ మద్యం వ్యాపారులకి అనుకూలంగా తయారు చేసినందుకు సౌత్‌గ్రూప్ నుండి 100 కోట్ల రూపాయల ముడుపులు తీసుకొని ఆమ్‌ఆద్మీ పార్టీ పంజాబ్, గుజరాత్, గోవా,శాసనసభ ఎన్నికలలో ఖర్చు చేసిందనే ఆరోపణలు వస్తున్నాయి. మోడీకి బలమైన ప్రత్యర్థిగా ఎదుగుతున్నందుకే మాపై కక్షగట్టి లేని లిక్కర్ కుంభకోణాన్ని మాపై మోపుతున్నారని కేజ్రీవాల్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. లిక్కర్ కుంభకోణంలో మనీ లాండరింగ్ జరిగిందనే ఆరోపణలు తప్పరెండు సంవత్సరాలుగాజరుగుతున్న దర్యాప్తులో దర్యాప్తు సంస్థలు సేకరించిన ఆధారాలేమిటని కేజ్రీవాల్ ప్రశ్నిస్తున్నారు. ఆమ్ ఆద్మీపార్టీపై రాజకీయ కక్షసాధింపు కోసం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తుసంస్థలని దుర్వినియోగం చేస్తుందనేది కేజ్రీవాల్ ప్రధాన ఆరోపణ.ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎలా ఉన్నా అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి అధికారంలోకి వచ్చి అదేఅవినీతి ఆరోపణలలో చిక్కుకొని అరెస్టు కావడం విచిత్రంగా కనిపించకమానదు. రామన్ మెగాసేస్ అవార్డుపొందిన కేజ్రీవాల్ లాంటి వర్తమాన రాజకీయ నాయకులపై ఈవిధమైన ఆరోపణలురావడం నీతివంతమైన పాలన కోరుకునే వారిని నిరాశపరిచిందనే చెప్పాలి. ●

# భూ సంస్కరణలతోనే భూ పంపిణీ!

బొల్లిమంత సాంబశివరావు

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తి అర్థభూస్వామ్య సంబంధమా, పెట్టుబడిదారీ సంబంధమా అన్న దానిపై వాదన ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అర్థభూస్వామ్య ఉత్పత్తి విధానం ఏమిటన్నది, అది భారత దేశంలో కొనసాగుతున్నదా లేదా అన్నది పరిశీలిద్దాం! దేశ సామాజికవ్యవస్థ స్వభావంపై సరైన అంచనా ఉంటేనే వ్యవసాయరంగ ఉత్పత్తుల స్వభావాన్ని అర్థం చేసుకోగలుగుతాము. వలసపాలనలో గ్రామీణ స్వయం పోషక రైతాంగ వ్యవసాయం విచ్చిన్న ఫలితంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం కావటం, భూస్వామ్య విధానం, ధనిక రైతాంగం ఒక కొత్తవర్గంగా అభివృద్ధి చెందటం జరిగింది. ఈ పరిస్థితులు పెట్టుబడిదారీ వ్యవసాయం మొలకెత్తి వృద్ధి చెందకపోవటం, ఉత్పత్తి విధానం తగినంతగా మార్పు చెందకపోవటంతో పెట్టుబడిదారీవ్యవసాయానికి బదులు సంకర వ్యవసాయ రూపాలు ఏర్పడ్డాయి. వ్యవసాయంలో సామ్రాజ్యవాద చొరబాటును సులభతరం చేసేందుకు 1970లో భారత ప్రభుత్వం ప్రణాళికలు బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా వ్యవసాయ రంగానికి కొన్ని ప్రయోజనాలు కల్పించింది. బడాభూస్వామి వర్గానికి నష్టం జరగకుండా ఆ ప్రయోజనాలు కల్పించబడ్డాయి. ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనే పేరుతో బడాపెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చింది. ఈ ప్రక్రియ కొన్ని వాణిజ్యపంట ఉపఉత్పత్తిగా మాత్రమే వ్యవసాయంలో ప్రవేశించాయి. అయితే ఇది పెట్టుబడిదారీ వ్యవసాయాన్ని తీసుకుని రాలేకపోయింది. అనేకమంది వ్యవసాయ ఆర్థికవేత్తలు ఈ వాస్తవాన్ని గ్రహించలేకపోతు న్నారు. వ్యవ సాయంలో పెట్టుబడిదారీ సంబంధాల పరిమితులను వైఫల్యాలుగా గుర్తించటంలో విఫలమయ్యారు. భారత వ్యవసాయాన్ని సరిగా అధ్యయనం చేస్తే అందులో పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రధాన ధోరణిగా గానీ,పెరుగుతున్న ధోరణిగాలేదు. ప్రస్తుత సామ్రాజ్యవాదం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను నయా వలస పరివర్తన వైపుకి లాగుతూఉన్నది. భారత దేశంలోఉన్నదాని మిత్రవర్గాలతో కుమ్మక్కైన ఫైనాన్స్ పెట్టు బడి, ఆ మిత్రుల సహకారంతో వ్యవసాయఉత్పత్తులపై అంతకంతకూ ఎక్కువ ఆధిపత్యం చెలాయిస్తున్నది. హరిత విప్లవ ఆరాధకులు దీనిని చూడటంలో విఫలమౌతున్నారు. అధికార మార్పిడి జరిగి 77సంవత్సరాలైన అర్థభూస్వామ్య విధానంలోనూ, సంబంధాల్లోనూ ఇప్పటి వరకు మౌలి కమైన మార్పులు చోటు చేసుకోలేదు. భూకేంద్రీకరణలో తీవ్ర అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో 13.8%గా ఉన్న భూ కామందుల వద్ద మొత్తం భూమిలో 47.3 భూమి ఉంది. 4.9%గా ఉన్న పెద్ద భూస్వాముల వద్ద మొత్తం భూమిలో 32%భూములు ఉన్నాయి. 84% గా ఉన్న చిన్న, సన్నకారు రైతులు 47% మాత్రమే కలిగి ఉన్నారు. వ్యవసాయ పరికరాలో కూడా తీవ్రవ్యత్యాసం ఉంది. 25 ఎకరాలు ఆపైబడిన కమతాలు గత ప్రతి 100



కుటుంబాలకు 38ట్రాక్టర్లు ఉన్నాయి.10 నుండి25 ఎకరాల లోపు భూ కామందుల ప్రతి వందకుటుంబాలు 18 ట్రాక్టర్లు కలిగి ఉన్నాయి.ఒక ఎకరం నుంచి 5ఎకరాలు కలిగిన ప్రతి 100చిన్న,సన్నకారు రైతుల కుటుంబాలు ఒక ట్రాక్టర్‌మాత్రమే కలిగి ఉన్నాయి. కోతమిషన్లు, నాట్లయంత్రాలు సంపన్న భూకమతాల రైతులే కలిగి ఉన్నారు.బ్యాంకు రుణాలుకూడా వీరే అత్యధికంగా పొందుతున్నారు. చిన్న,సన్నకారు రైతులకు ట్రాక్టర్లు,యంత్రాలు పొందగలిగిన పరిస్థితి లేదు.బ్యాంక్ రుణాలు కూడా చాలా తక్కువమంది పొందగలుగుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవసాయంలో భూమి కొద్దిమంది వద్ద పోగుబడి, వేలఎకరాల భూఎస్టేట్ దారులుగా మారతారు. చిన్న,సన్నకారు రైతులు భూములు కోల్పోయి భూ ఎస్టేట్లలో కూలీలుగా మారతారు. పంటలు ప్రజలు అవసరాల కోసం కాకుండా వ్యాపార సరళిలో పండిస్తారు. ఏపంట వలన ఎక్కువ లాభం వస్తుందో ఆ పంటనే పండిస్తారు. పంట అమ్మకాల ద్వారా వచ్చే మిగులును భూఎస్టేట్‌ను విస్తరించటానికి తిరిగి పెట్టుబడిగా మారుస్తారు. ఇదే పెట్టుబడిదారీ వ్యవసాయం. అమెరికా,యూరోపియన్ పెట్టుబడిదారీ దేశాల్లో ఉన్నది ఈపెట్టుబడిదారీ వ్యవసాయమే.భారత దేశంలో ఉన్నది అందుకు విరుద్ధమైన వ్యవసాయం.దేశంలో భూసంస్కరణలు పేదలకు భూమి పంచలేకపోయాయి. సేద్యంలో 84% చిన్న,సన్న కారు రైతులే ఉన్నారు. మీరందరూ కుటుంబ పోషణకోసం సేద్యంచేస్తున్నారు. వీరు వ్యవసాయం ద్వారావచ్చే ఆదాయాన్ని కుటుంబపోషణకు మాత్రమే ఉపయోగిస్తారు. ఆ వచ్చే ఆదాయం కుటుంబ పోషణకే సరిపోదు.మిగులు ఆదాయమే ఉండదు సేద్యంలో కుటుంబ శ్రమ ప్రధానమైంది.వ్యవసాయంతోపాటు వీరు కూలి పనులకు కూడాపోతారు. ఈ రైతులతోపాటు వ్యవసాయ కూలీలు కూడా సేద్యపుపనులు ద్వారా వచ్చేఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తారు. మధ్యతరగతి రైతులకు పంట దిగుబడులు బాగా వచ్చి, కొనుగోలు ధర అనుకూలంగా ఉన్నప్పుడు కొద్దిగా మిగులు ఉన్నాదాన్ని కుటుంబ అవసరాలకే ఉపయోగిస్తారు. ధనిక రైతులకు కుటుంబ అవసరాలకు పోను మిగులు ఖచ్చితంగా ఉంటుంది. ఆ మిగులును చిన్నచిన్న వ్యాపారాలకు, పిల్లలచదువులకు వినియోగిస్తున్నారు. కొందరు సేద్య విస్తరణకు భూమి కొనుగోలు చేశారు. భూస్వాములు, కొత్త సంపన్న భూ కామందులకు పెద్ద మొత్తంలో మిగులు లభిస్తుంది.ఎటువంటి శ్రమ చేయకుండానే వీరు భూములు కౌలుకిచ్చి ఆదాయం పొందుతున్నారు. దాన్ని పట్టణాల్లో వ్యాపారాలకు, వ్యాపార భాగస్వామ్యాలకు ఉపయోగిస్తున్నారు తప్ప సేద్యంలో తిరిగి పెట్టుబడిగా మార్చటం లేదు. పత్తి, మిరప, పసుపు లాంటి వ్యాపార పంటలు కూడా కుటుంబ పోషణకోసమే రైతాంగం పండిస్తున్నారు తప్ప, వారువాటితో వ్యాపారం చేయటం లేదు. ఈ పంటల ధరలు బడా వ్యాపారుల నిర్ణయం ప్రకారం జరుగుతున్నాయి.వీరికి కొన్ని సందర్భాల్లో కొంత మిగులు కన్పించినా, ఎక్కువ నష్టపోతున్నారు. భారతదేశంలో సేద్యాన్ని రైతాంగం తల్లిలా భావిస్తారు.కష్టమెచ్చినా, నష్టమొచ్చినా నా భూమిని వదిలి పెట్టరు. ఇది భూస్వామ్య వ్యవస్థలో భూమిపై రైతాంగానికి ఉన్న అనుబంధం. ఈబంధం నేటికీ కొనసాగుతున్నది.భూసంస్కరణల ద్వారాపేదలకు భూపంపిణీ జరిగినప్పుడే, భూ కేంద్రీకరణ బద్ధలౌతుంది. ●

# ఆ డబ్బు ఎక్కడుందో కేజ్రీవాల్ కోర్టులోనే చెబుతారు

## -సునీతా కేజ్రీవాల్





**న్యూఢిల్లీ, మార్చి 27:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ సమయంలో ఆయన సతీమణి సునీత సంచలన ప్రకటన చేశారు. లిక్కర్ స్కామ్‌లో నిజా నిజాలను తన భర్త గురువారం కోర్టులో బయటపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె విడియో సందేశం విడుదల చేశారు. 'నా భర్తను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. ఆయనకు ఆరోగ్యం సరిగా లేదు. డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. కస్టడీలోనూ ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. అక్కడి నుంచే నీటి సమస్యను నివారించాలని రెండు రోజుల క్రితం మంత్రి అతిశీకి లేఖ పంపారు. దీన్ని కూడా కేంద్ర ప్రభుత్వం సమస్యగా మారుస్తోంది. ఆయనపై కేసులు పెడుతోంది. ఢిల్లీని నాశనం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఈ పరిణామాలతో ఆయన ఆందోళనకు గురవుతున్నారు' అని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. 'మద్యం కేసుకు సంబంధించి ఈడీ ఇప్పటివరకు 250 సార్లకుపైగా సోదాలు జరిపింది. ఎందులోనూ వారికి ఏమీ దొరకలేదు. ఈ కేసుకు సంబంధించి మార్చి 28 గురువారం కోర్టులో అన్ని నిజాలు బయటపెడతానని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. లిక్కర్ స్కామ్ డబ్బు ఎక్కడుందో ఆయన న్యాయస్థానంలో చెబుతారు. అందుకు తగిన ఆధారాలు కూడా ఇస్తారు' అని సిఎం సతీమణి వెల్లడించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడని, ధైర్యం గల నేత అని తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆప్ లీగల్ సెల్ కోర్టు ప్రాంగణాల్లో ఆందోళనకు పిలుపునిచ్చింది. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'కోర్టుల్లో నిరసనలు చేపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. న్యాయస్థానాల కార్యకలాపాలను ఆపకూడదు. అలా ఎవరైనా చేస్తే అది ప్రమాదకర చర్యే. ఈ అంశంపై గురువారం విచారణ చేపడుతాం' అని కోర్టు వెల్లడించింది. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. ఆయన కస్టడీ నేటితో ముగియనుంది.

**క్షీణించిన కేజ్రీవాల్ ఆరోగ్యం, ఆప్ ఆందోళన!**

కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. కస్టడీలో ఆప్ సుప్రీమో ఆరోగ్యం క్షీణించిందని ఆ పార్టీ బుధవారం తెలిపింది. మధుమేహంతో బాధపడుతున్న కేజ్రీవాల్ రక్తంలో చక్కెరస్థాయిలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నట్లు పేర్కొంది. ఆయన బ్లడ్ షుగర్ లెవల్స్ ఒకానొక సమయంలో 46 ఎంజీకి పడిపోయినట్లు తెలిపింది. షుగర్ లెవల్స్ ఈ స్థాయికి పడిపోవడం చాలా ప్రమాదకరమనివైద్యులు చెప్పినట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ కస్టడీకి కోరే అవకాశం ఉన్నట్లు సమాచారం.


ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికారులు ఈ నెల 21న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశ పెట్టగా ఏడు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీకి అప్పగించింది. విచారణ నిమిత్తం కస్టడీకి ఇవ్వాలన్న ఇడి విజ్ఞాపనను పరిగణలోకి తీసుకొని ధర్మాసనం ఈ నెల 28 వరకు మాత్రమే కస్టడీకి అనుమతించింది. అయితే కోర్టు విధించి కేజ్రీ కస్టడీ రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో సిబిఐ తమ కస్టడిలోకి ఇవ్వాలని కోర్టు కోరే అవకాశం ఉందని సదరు వర్గాలు వెల్లడించాయి.



## థాకరే శివసేన 16 నియోజకవర్గాలకు

# అభ్యర్థుల వెల్లడి

**ముంబయి, మార్చి 27:** శివసేన ఉద్ధవ్‌బాలాథాకరే విభాగం తన మొదటి లిస్టులో 16 మంది అభ్యర్థులను ప్రకటించింది. కేంద్రమాజీ మంత్రులు అనంత్ గీతే, అరవింద్ వంత్‌లను లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంచేసింది. రాయ్‌గఢ్ నుంచి ఒకరు దక్షిణ ముంబయినుంచి మరొకరు పోటీచేస్తున్నారు. థాణెనుంచి రాజన్ విచారే, ముంబయి వాయవ్య స్థానంనుంచి అమోల్ కిర్తికార్, ముంబయి ఈశాన్యం నుంచి సంజయ్ పాటిల్‌ను పోటీకి దించింది. మహావావికాస్ అగాధిలో కూటమి భాగస్వామిగా శివసేన థాకరే వర్గం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మరో ఎంవిఎ భాగస్వామి ఎన్సీపీ పవార్ వర్గం తమ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఏప్రిల్, మేనెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలకుగాను మహారాష్ట్రలో కాంగ్రెస్; ఎన్సీపీ, థాకరే శివసేనలమధ్య సీట్ల పంపకాలు జరగాల్సి ఉంది. కొన్ని స్థానాల్లో ఎవరికి వారే అభ్యర్థులను కూడా ప్రకటించుకోవడంతో సీట్ల పంపకంలో ఏకాభిప్రాయం లేదన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్రలో 48 లోక్‌సభ స్థానాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని 80స్థానాలు తర్వాత రెండో అతిపెద్దరాష్ట్రంగా నిలుస్తోంది. ఐదు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి.



## మీ వల్లే ఎన్నో ప్రాణాలు నిలిచాయి

### నౌకలోని భారత సిబ్బందికి బైడెన్ ప్రశంసలు

**వాషింగ్టన్, మార్చి 27:** నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం విదితమే. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. సహాయక సిబ్బంది, నౌకలో ఉన్న భారత సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు. 'షిప్ తమ నియంత్రణ కోల్పోయిందని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించి, మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీని అప్రమత్తం చేశారు. దాంతో స్థానిక అధికారులు వంతెనపై రాకపోకలను ఆపివేయగలిగారు. వారి అప్రమత్తత ఎన్నో ప్రాణాలను కాపాడింది' అని బైడెన్ వెల్లడించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో అన్ని వనరులను అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వం వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అమెరికాలో బాల్టిమోర్‌లో ఈ భారీ ప్రమాదం జరిగింది. సింగపూర్ జెండాతో 'డాలీ' అనే నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ నౌకను మెర్స్క్ షిప్పింగ్ కంపెనీ అద్దెకు తీసుకుంది. నౌకలోని మొత్తం 22 మంది సిబ్బంది భారతీయులేనని కంపెనీ వెల్లడించింది. వారెవరికీ గాయాలు కాలేదని తెలిపింది. ఈ ఘటనపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో స్పందించింది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన భారతీయ పౌరుల సహాయార్థం ప్రత్యేక హాట్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

### మహిళా ప్రయాణికురాలిపై

## కండక్టర్ దాడి

### మెట్రో బస్సులో దారుణం

**బెంగళూరు, మార్చి 27:** టిక్కెట్ విషయంలో ప్రయాణికురాలితో వాగ్వివాదం తర్వాత సహనం నశించి ఆమెపై దాడికి తెగబడిన బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎంటిసి) కండక్టర్ హోనప్ప నాగప్ప అగసర్ (35)ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని విధుల నుంచి తొలగించిన బిఎంటిసి ఘటనపై విచారణకు ఆదేశించింది. టిక్కెట్ విషయంలో మహిళా ప్రయాణికురాలు తంజుల (24)తో కండక్టర్ హోనప్పకు వాగ్వివాదం జరిగింది. బస్ టిక్కెట్ విషయంలో ఇద్దరూ గొడవపడుతున్న విడియోను బిఎంటిసి సోషల్ మీడియాలో షేర్ చేసింది. గొడవ కాస్తా ముదరడంతో ప్రయాణికురాలు తొలుత కండక్టర్ చెంపపై కొట్టింది. దీంతో రెచ్చిపోయిన కండక్టర్ ఆమెపైకి ఒక్కసారిగా దూకి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో ఆమె కిందపడిపోయింది. తోటి ప్రయాణికులు వారిస్తున్నా వినిపించుకోకుండా కండక్టర్ ఆమెపై దాడి చేస్తూనే ఉన్నాడు. ఈ ఘటన తర్వాత బాధిత ప్రయాణికురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిక్కెట్ ఇవ్వాలని పలుమార్లు కోరినా అతడు టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంలో కండక్టర్ తప్పిదం కనిపిస్తోందని బిఎంటిసి సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వివాదం ఎలా ప్రారంభమైనప్పటికీ అతడు సహనం కోల్పోయి దాడిచేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన తర్వాత అధికారులు హోనప్పను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌లో ఉన్న కాలంలో వేతనంలో సగం కోల్పోనున్నాడు. అలాగే విచారణ అనంతరం అతడిపై చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

# ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు



**పాట్నా, మార్చి 27:** దేశవ్యాప్యంగా సార్వత్రిక ఎన్నికల కోలాహలం నెలకొంది. మొత్తం ఎన్నికల ప్రక్రయి ఏడు దశల్లో జరగనుంది. మొదటి దశలో 17రాష్ట్రాలు, నాలుగ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి దశ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. బీహార్‌లో మాత్రం గురువారం ముగుస్తుంది. తమిళనాడులోని మొత్తం 39 పార్లమెంట్ నియోజక వర్గాల్లో మొదటి దశలోనే పోలింగ్ జరగనుంది రాజస్థాన్‌లో 12 సాట్లు, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, ఉత్తరాఖండ్‌లో 5, అసోంలో 5, లోక్‌సభ స్థానాల్లో ఈ రోజులో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయలో 2, ఛత్తీస్‌గడ్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండ మాన్ నికోబార్ దీవులు, జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కోస్థానానికి తొలి దశలో పోలింగ్ జరగనుంది. బీహార్‌లో మాత్రం నామినేషన్లను రేపటి వరకు స్వీకరిస్తారు. బీహార్ మినహా మిగిలిన ప్రాంతాల్లో రేపు నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు మార్చి 30 చివరితేదీ. ఏప్రిల్ 19న 102 స్థానాల్లో పోలింగ్ జరగనుంది. మొదటి దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో ఎన్డీయే, ఇండియా కూటమిలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బిజెపి అగ్రనేతలు ప్రధాని మోడీ, అమిత్‌షా, నడ్డాతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో ముఖ్య మంత్రులు ఏన్డీయే తరఫున పోటీచేస్తున్న అభ్యర్థుల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ ఇండియా కూటమి తరఫున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఈ 102 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం మరింత హీటెక్కనుంది.

## కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా వ్యాఖ్యలకు భారత్ తీవ్ర అభ్యంతరం

**న్యూఢిల్లీ, మార్చి 27:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాంశంగా మారుతోంది. మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా, తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని యుఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు.

దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. 'దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు' అని అగ్రరాజ్యానికి విదేశాంగ శాఖ స్పష్టంగా చెప్పింది.

కేజ్రీవాల్ అరెస్టుపై ఇ-మెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై ఢిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు' అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్ ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.

# స్వామి స్మరణానంద కన్నుమూత



**న్యూఢిల్లీ, మార్చి 27:** రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణానంద మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. 2017లో రామకృష్ణ మిషన్‌కు 16వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఇన్ఫెక్షన్ కారణంగా జనవరి 29న రామకృష్ణ మిషన్ సేవా ప్రతిష్టాన్‌లో చేరారు. తర్వాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలైంది. ఆ తర్వాత మార్చి 3వ వెంటిలేటర్‌పై ఉంచారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఆయన మార్చి 26 రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' (ఆర్ఎస్ఎస్) సంతాపం వ్యక్తం చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సర్కార్యవా దత్తాత్రేయ హోసబాలే ఆయనకు నివాళులర్పించారు. ముక్తాత్మ స్వామీజీ స్ఫూర్తిదాయకమైన స్మృతికి సవినయంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. 'రామకృష్ణ మఠం మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానంత జీ మహారాజ్ బ్రహ్మలోకాన్ని పొందారనే వార్త విన్న తర్వాత అసంఖ్యాకమైన రామకృష్ణ మఠం భక్తులు, శ్రీరామకృష్ణ, స్వామి వివేకా నంద అసంఖ్యాకమైన అనుచరులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. శ్రీమత్ సంఘగురు, సేవ, ఆధ్యాత్మికతకు తన ఆదర్శప్రాయమైన అంకితభావంతో, రామకృష్ణ మిషన్ మఠానికి స్ఫూర్తిదాయకమైన సంప్రదాయంలో అద్భుతమైన నాయకత్వం అందించారని మోహన్ భగవత్ కొనియాడారు.

**ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ సంతాపం**

**ప్రధాని మోడీ సంతాపం..**

శ్రీమత్ స్వామి స్మరణానంత మృతి పట్ల ప్రధాని నరేంద్రమోడీ సంతాపం తెలిపారు. ఆయన లెక్కలేనన్ని హృదయాలు, మనస్సులపై చెరగని ముద్ర వేశారు' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ 'ఎక్స్' ద్వారా పోస్ట్‌లో ప్రధాని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఆయనతో నాకు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, 2020లో బేలూర్ మఠాన్ని సందర్శించినప్పుడు అతనితో సంభాషించినట్లు ప్రధాని పేర్కొన్నారు. కొన్ని వారాల క్రితం కోల్‌కతాలోని ఆసుపత్రికి కూడా వెళ్లిన ప్రధాని అతని ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

# లోక్‌సభలో ఎక్కువ ప్రశ్నలు వేసిన ఎంపీలు వీరే



**న్యూఢిల్లీ, మార్చి 27:** 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏర్పడిన 17వ లోక్‌సభ పదవీకాలం జూన్ 16,2024తో ముగియనుంది. ఆ తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల తేదీలను కూడా రిలీజ్ చేసింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడించనుంది. దీంతో ఇప్పటికే అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. ఇక 17వ లోక్‌సభ 2019,24 వరకు అయిదేళ్ల పదవీకాలంలో కొనసాగిన విషయం తెలిసిందే. కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ఈ అయిదేళ్లలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో 17వ లోక్‌సభకు సంబంధించిన ఆసక్తికర సమాచారాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా వెల్లడించింది. ఈ అయిదేళ్ల పదవీకాలంలో దిగువసభ మొత్తం 15 సమావేశాలను నిర్వహించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఏడాదికి 55 రోజులు ఈ సమావేశాలు జరిగినట్లు పేర్కొంది. ఈ అయిదేళ్లలో మొత్తం 505 మంది ఎంపిలు సుమారుగా 92,271 ప్రశ్నలు సంధించారు. ఒక్కో సభ్యుడు సగటున 315 ప్రశ్నలు సంధించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఇక ఈ అయిదేళ్లలో లోక్‌సభలో అధిక ప్రశ్నలు వేసిన ఎంపిల్లో బిజెపి నేతల్లో అగ్రస్థానంలో ఉన్నారు.

లోక్‌సభలో అత్యధిక ప్రశ్నలు అడిగిన టాప్ 10 పార్లమెంటేరియన్లు: సుకాంత మజుందార్ బిజెపి, బాలూర్‌ఘాట్ నియోజకవర్గం, 596 ప్రశ్నలు. సుధీర్‌గుప్తా బిజెపి, మందసార్ నియోజకవర్గం, 586 ప్రశ్నలు. బిద్యుత్ బరన్ మహతో బిజెపి, జంషెడ్‌పూర్ నియోజకవర్గం 580 ప్రశ్నలు. శ్రీరంగ్ అప్ప బర్నే, శివసేన, మావల్ నియోజకవర్గం, 576 ప్రశ్నలు. సుప్రియా సూలే నేషనల్ కాంగ్రెస్ పార్టీ, బారామతి నియోజకవర్గం, 577 ప్రశ్నలు. అమోల్‌రాంసింగ్ కోలేహ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, షిరూర్ నియోజకవర్గం, 570 ప్రశ్నలు. సుభాష్ రాంరావ్ భామ్రే బిజెపి, ధూలే నియోజకవర్గం, 556 ప్రశ్నలు. కుల్దీప్‌రాయ్‌శర్మ కాంగ్రెస్ పార్టీ, అండమాన్, నికోబార్ దీవుల నియోజకవర్గం 555 ప్రశ్నలు. సంజయ్ సదాశివరావు మాండ్లిక్ శివసేన, కొల్హాపూర్ నియోజకవర్గం, 553 ప్రశ్నలు. గజానన్ చంద్రకాంత్ కీర్తికర్ శివసేన, ముంబై నార్త్ వెస్ట్ నియోజకవర్గం 531 ప్రశ్నలు.

## ఎన్ఐఎ డైరెక్టర్ జనరల్‌గా సదానంద్ దాటే!



**న్యూఢిల్లీ, మార్చి 27:** నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌గా సదానంద్ వసంత్ దాటేను కేంద్రం నియమించింది. ఆయన మహారాష్ట్ర కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఇండియాన్ పోలీస్ సర్వీస్ అధికారి. ఆయన ప్రస్తుతం మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ఐఎ డైరెక్టర్‌గా దినకర్ కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. ఈ క్రమంలో ఆయన స్థానంలో సదానంద్ వసంత్‌ను నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 2026 డిసెంబర్ 31 వరకు పదవిలో కొనసాగనున్నారు. అదే సమయంలో రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రాజీవ్‌కుమార్ శర్మను బ్యూరో ఆఫ్ డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. ఆయన 2026 జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. మహారాష్ట్ర కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ పోలీస్ సర్వీస్ అధికారి గత రెండు సంవత్సరాలుగా మహారాష్ట్ర చీఫ్‌గా పనిచేస్తున్నారు. ఐఎస్‌ఐతో సంబంధాలున్న పలువురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. గతంలో ముబయి క్రైమ్ బ్రాంచ్ చీఫ్‌గా పనిచేసిన సమయంలో రవిపూజారి గ్యాంగ్ నిర్మూలనలో కీలకపాత్ర పోషించారు. ఆయన సాధారణ జీవితం గడిపేందుకు ఇష్టపడుతుంటారు.

ఈయన సెంట్రల్ బ్యూరోఆఫ్ ఇన్వెస్టిగేషన్‌లో డీఐజీగా, సెంట్రల్ ఐజీగా కూడా పని చేశారు. ముంబయికి సమీపంలో ఈర్ భయందర్, వసాయి-విరార్ నగరాల్లో పోలీసు కమిషనర్‌గా సేవలందించారు. 26/ ముంబయి ఉగ్రదాడి సమయంలో అసమాన తెగువ ప్రదర్శించారు. పోలీసు సేవాపతకం దక్కింది. 26/11 దాడి తన కెరీర్‌లో సవాలుతో కూడుకున్నదని .. తాను ఉత్తమంగా చేయడానికి ప్రయత్నిస్తానన్నారు.

## మహువా ప్రత్యర్థి రాజమాతకు మోడీ ఫోన్



**కోల్‌కతా, మార్చి 27:** పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణా నగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అమృతారాయ్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి మాట్లాడారు. అవినీతి నిర్మూలన అంశం వారి మధ్య చర్చకు వచ్చింది. బెంగాల్‌లో పేద ప్రజల నుంచి దోచుకున్న సొమ్ము, దర్యాప్తు సంస్థలు అటాచ్‌చేసిన ఆస్తుల్ని తిరిగి ఆ పేదలకే దక్కేలా కృషి చేస్తున్నామని ఆమెకు ప్రధాని వివరించారు. దేశంలో అవినీతిని రూపుమాపేందుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు మార్పును ఎంచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌పై భారతీయ జనతా పార్టీ గట్టిగా దృష్టిపెట్టింది. 42 స్థానాలున్న ఈ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచేందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే టిఎంసి కీలక నేత మహువా మొయిత్రాకు పోటీగా స్థానిక రాజమాతను నిలబెట్టింది. దీంతో కృష్ణానగర్ పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికంగా ఈ రాజకుటుంబానికి ఉన్న ప్రాబల్యంతో విజయం సాధించాలని కాషాయ పార్టీ ఆశిస్తోంది. కృష్ణానగర్ స్థానంలో 2009 నుంచి టిఎంసినే విజయం సాధిస్తోంది. 2019లో ఆ స్థానం నుంచి మహువా మొయిత్రా, బిజెపి అభ్యర్థిపై 60వేలకుపైగా మెజార్టీతో గెలుపొందారు. ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారంటూ ఆరోపణలు రావడంతో గతేడాది ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరించిన విషయం విదితమే.

## కేరళ సిఎం కుమార్తెపై ఇడి కేసునమోదు



**న్యూఢిల్లీ, మార్చి 27:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కుమార్తె వీణా విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదుచేసారు. వీణా ఆమెకున్న ఐటి కంపెనీపై కేసులునమోదయ్యాయి. ఒక గనుల కంపెనీ వీణాకంపెనీకి అక్రమ చెల్లింపులు జరిపిందని ఈడీ ఆరోపించింది. తీవ్రస్థాయి నేరనిరోధక విభాగం అధికారులు చేసిన ఫిర్యాదుమేరకు ఇడి కేసులు నమోదుచేసింది. కోచి కేంద్రంగా ఉన్న కోచిన్ మినరల్స్ అండ్ రూటైల్‌లిమిటెండ్‌కంపెనీ 1.72 కోట్లరూపాయలు ఎగ్జాలాజిక్ సొల్యూషన్స్ అనే వీణా విజయన్ కంపెనీకి చెల్లింపులు చేసింది. 2017నుంచి 2018 సంవత్సరాల మధ్య ఎలాంటి సేవలందించకుండానే ఆమెకు చెల్లింపులు జరిపారు. సిఎంఆర్‌ఎల్‌కంపెనీ ఎక్సాలాజిక్ కంపెనీకి నెలవారీ చెల్లింపులు చేసినట్లు ఇడి గుర్తించింది. కేవలం ముఖ్యమంత్రిగా విజయన్‌కుమార్తె కావడం వల్లనే ఆమెకు చెల్లింపులుచేసినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. దీనిపై ఎక్సాలాజిక్ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. తీవ్రస్థాయి నేరదర్యాప్తు విభాగంపై ఆమె ఆరోపణలుచేసారు. అయితే గతనెలలోనే కోర్టు ఆమె పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. గతజనవరిలో ముఖ్యమంత్రి విజయన్ కేరళ అసెంబ్లీలో మాట్లాడుతూ తనభార్య రిటైర్మెంట్‌నిధులను వినియోగించి కుమార్తె కంపెనీ ప్రారంభించిందని ఆరోపణలు అవాస్తవమని, తనపైనా తన కుటుంబంపైనా వచ్చిన ఆరోపణలు అర్ధరహితమని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

## యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసింది: ఖర్గే

**న్యూఢిల్లీ, మార్చి 27:** దేశంలో నిరుద్యోగ సమస్య రానురాను పెరగడంతో కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డాయి. యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సహా పలువురు విపక్ష నేతలు మండిపడ్డారు భారత్‌లో నిరుద్యోగుల్లో 83శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' పై స్పందించారు. నిరుద్యోగం వంటి అన్ని సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదని మోడీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుడు చెబుతూ తమ ప్రియ నాయకుడ్ని రక్షిస్తుందని విమర్శించారు. 2012తో పోల్చితే మోడీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగిందన్నారు.

# బేరింగ్ మరమ్మత్తులకు గురైన గామన్ వంతెన మధ్య పిల్లర్

## - కలెక్టర్ మాధవీలత



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 27, ప్రభాతవార్త : సాంకేతిక నిపుణులతో కలిసి గామన్ వంతెనపై క్షేత్రస్థాయిలో బుధవారం సాయంత్రం పరిశీలించడం, సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత వివరాలు తెలియజేస్తూ, గామన్ వంతెనకి సంబంధించిన 57-58 స్పాన్ వద్ద పిల్లర్‌కు చెందిన బేరింగ్స్ దెబ్బతిన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కువ స్థాయిలో కుదుపులు (వైబ్రేషన్స్) వస్తున్నట్లు వంతెన నిర్వహణ చేపట్టి ఏజెన్సీ, ఆర్‌జిబిఎల్ సాంకేతిక నిపుణులు బేరింగ్ మరమ్మత్తులకు సంబంధించిన పనులు చేపట్టాలని నివేదిక అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వంతెన మార్గంలో ప్రయాణించే వాహనాలు, వాటి బరువు తదితర సాంకేతిక పరమైన అంశాలను పరిగణలోకి తీసుకోవడం ద్వారా ఈ రకమైన బేరింగ్ ఏర్పాటు చెయ్యాలో అంచనా వేయాలి స ఉంటుందని తెలిపారు. ఆ మేరకు సంబంధిత అవసరమైనా బేరింగ్ నమూనా అంచనా వేసినట్లు తెలిపారు. ఆ బేరింగ్ తయారు చేసి సంస్థను కూడా "పూనే" "భూపాల్ "లలో గుర్తించడం జరిగిందన్నారు. ఆ మేరకు బేరింగ్ తయారు చేసేందుకు ఆర్డ డ ర్స్ కూడా వెయ్యడం జరిగిందన్నారు. వాటి తయారు చెయ్యడానికి 10రోజులు ఏర్పాటు చేసేందుకు 4 లేదా 5 రోజుల వ్యవధి పడుతుందని ఇంజనీర్స్ వెల్లడించారని తెలిపారు. కనీసం రెండు వారాలు పడుతుందని పేర్కొనడం జరిగిందని, ఇంకా సాధ్యమైనంత తక్కువ సమయంలో పనులు పూర్తి చేసేందుకు, అవసరమైన పక్షంలో విమానం ద్వారా ఇక్కడికి బేరింగ్ తీసుకుని రావడం కోసం కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అక్కడికి ఇంజనీర్లను పంపడం జరిగిందని మాధవీలత తెలియజేశారు. రాజమండ్రి నుంచి కొవ్వూరు వచ్చే గామన్-వంతెన మార్గంలో ఒకవైపు మాత్రమే ట్రాఫిక్ మళ్లింపు చేయనున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్య రాకుండా పోలీస్, రవాణా, టోల్‌ప్లాజా ఏజెన్సీ, రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గామన్ వంతెన నిర్వహణ సామర్థ్యంపై తనిఖీలు నిర్వహించి, నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. అనంతరం రోడ్ కం రైల్ వంతెన పనులపై సమీక్ష నిర్వహించారు.

కలెక్టర్ వెంట రాజమండ్రి గోదావరి బ్రిడ్జ లిమిటెడ్ ( ఆర్‌జిబిఎల్ ) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏహెచ్ ఖురేషి, నేషనల్ హైవే ఈఈ సురేంద్రబాబు, ఈఈ ఆర్‌డిసి - ఏ శ్రీకాంత్, కన్సల్టెంట్ సీనియర్ బ్రిడ్జి తనిఖీ నిపుణులు జేవిఆర్ రెడ్డి, మురళీధర్, ఆర్‌జిబిఎల్ సీనియర్ ఇంజనీర్ ఆశీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పురాతన తాళపత్ర సంపద పరిరక్షణ సంతోషకరం

## - రాతప్రతులను భవిష్యత్ తరాలకు అందించాలి

## - వేదవిశ్వవిద్యాలయంలో సుప్రీంకోర్టు సిజె జస్టిస్‌చంద్రచూడ్



.తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి: పురాతన తాళపత్ర సంపదను సంరక్షించడం చాలా ఆనందం కలిగించిందని, తాళపత్రాల గ్రంధాల సంరక్షణ, పరిశోధన, ప్రచురణ ఫలితాలు విశ్వవ్యాప్తంగా మానవులందరి శ్రేయస్సుకు దోహదపడాలని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న పురాతన న్యాయ శాస్త్ర గ్రంధాల గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఆ కాలంలో ఉన్న నాగరికతలో న్యాయం ఎలా ఉండేది, న్యాయ విద్యను ఎలా అభ్యసించే వారు, పురాతన న్యాయశాస్త్రం లక్ష్యం మొదలైన విషయాలు ఆచార్యులు వివరించడం జరిగిందన్నారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో టిటిడి, వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంరక్షిస్తూ డిజిటలైజేషన్ చేస్తున్న తాళపత్రాలను బుధవారం మధ్యాహ్నం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేలసంవత్సరాల క్రితమే మహర్షులు, రుషులు, పెద్దలు ఎంతో విజ్ఞానాన్ని ,శాస్త్ర సాంకేతిక అంశాలను నిక్షిప్త పరచిన రాత ప్రతులను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. అత్యంత పురాతనమైన తాళపత్ర గ్రంధాలు ఇక్కడ అద్భుతంగా రక్షించబడుతున్నాయన్నారు. తాళపత్ర గ్రంధాల రక్షణ దేశవ్యాప్తంగా చేయాలన్నారు. ఈ తాళపత్ర గ్రంధాల పరిశోధన ఫలితాలు మరింతమందికి చేరువకావాలన్నారు. అంతకుముందు వేదవిశ్వవిద్యాలయం సంరక్షించబడుతున్న వేద,వేదాంగ,ఆగమ,పురాణ, ఇతిహాస ,న్యాయ, దర్శనాలకు సంబంధించిన తాళపత్రాల సంరక్షణ,డిజిటలైషన్ ప్రక్రియను, వాటి ప్రచురణను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాహస్తిలోపట్టుబడ్డ వైఎస్సార్సీ తాయిలాలపై సమగ్ర విచారణ జరపాలి:

## - ఎన్నికల ప్రధానాధికారికి వర్ల రామయ్య వినతి



అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి: ఓటర్ల వైసిపి నేతలు ప్రలోభ పెడుతున్నారని భారీ ఎత్తున తాయిలాలిచ్చి ఓట్లను కొనాలని చూస్తున్నారని టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. సహజ వనరులు, కల్తీమద్యం నుంచి అక్రమంగా సంపాదంచిన సొమ్మును ఎన్నికల్లో వాడుకోవాలనిచూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గోదాములో దొరికిన మెటీరియల్‌ను సీజ్ చేయటంతోపాటు మిగిలిన మరో గోదాములను కూడా ఓపెన్ చేసి వాటిపై సమగ్ర విచారణ జరపాలని ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి వర్ల రామయ్య, బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, టిడిపి అధికార ప్రతినిధి షేక్ రఫీ, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్ సంయుక్తంగా ఫిర్యాదు చేశారు.. అనంతరం మీడియా వర్ల రామయ్యమాట్లాడారు.. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, అడ్మినిస్ట్రేషన్ మొత్తం ఎన్నికల కమిషన్ చేతిలోకి వెళ్లాలని అన్నారు. కానీ రాష్ట్రంలో ఆ పరిస్థితులు ఉన్నాయా? అని మాకు అనుమానం కలుగుతోందని అన్నారు.. భారీఎత్తున తాయిలాలు ఇచ్చి ఓట్లను కొనాలని అధికార పార్టీ చూస్తోందన్నారు. మంగళవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పాత ఎయిర్‌పోర్టు రోడ్డులోని మూడు గోదాములకు భారీఎత్తున తాయిలాలు చేరాయని అన్నారు.. వాటిని తెలుగుదేశం కార్యకర్తలు పట్టుకున్నారని అన్నారు. మధ్యాహ్నం 2గంటలకు సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుచేశారని ఆయనతెలిపారు.. ఓటర్లను ప్రలోభపెట్టి సామాగ్రిని గోదాములో పెడుతున్నారని ఎన్నికల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు, మరలా సాయంత్రం 4 గంటలకు సి-విజిల్ యాప్ ద్వారా రెండు సార్లు ఫిర్యాదు చేశారని అన్నారు. అయితే ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదన్నారు. ఎప్పటిటో ఒక తహశీలానదర్ వచ్చి ఇది పెద్ద కేసు అని చెప్పి భయపడి వెళ్లిపోయారన్నారు.. మరో రెండు గోదాముల్లో రూ.500 కట్టలు ఉన్నాయని అక్కడి వర్కర్లు చెబుతున్నారని, రాత్రి 12.30 గంటలకు ఎన్నికల ప్రధానాధికారికి మెయిల్ ద్వారా తాను ఫిర్యాదు చేశానని, ఎవరిని అయినా పంపించండని కోరినాఎవరూ కూడ అక్కడకు రాలేదన్నారు ఏం చేయాలో తెలియకకేంద్ర ఎన్నికల కమిషనర్‌కుమా రాజ్యసభ సభ్యుడు ఫిర్యాదు చేశారన్నారు. నాయకులు అందరం కలిసి చిత్తూరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఇది నాబాధ్యత కాదనే విధంగా కలెక్టర్ బదులిచ్చారన్నారు. ఈ రకంగా అధికారులు వ్యవహరిస్తే న్యాయం ఎలా జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాధి కారులందరూ ఎన్నికల కమిషన్ ఆధీనంలో ఉండాలని, కానీ కొంతమంది అధికారులు జగన్‌రెడ్డి, చెవిరెడ్డి, అయోధ్యారామిరెడ్డి వంటి వారి కంట్రోల్‌లో ఉంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి, వైసిపి నాయకుల అక్రమ సంపదతో మూడో గోదాములో నిండి ఉందని మా అనుమానమని, ఆ గోదామును తెరవాలని ఈసిని కోరామని చెప్పారు. రాష్ట్రాన్ని తమరి కంట్రోల్‌లో తీసుకోవాలని సిఇఒకు విజ్ఞప్తిచేశామన్నారు.. కేవలం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మానరతమే మేం సమాధానం చెప్పాలి... మేం ఎవరిప్రలోభాలకు లోనుకావటం లేదు. మూడో గోదాములోనినాన్ పర్మిటెడ్ మెటీరియల్ మొత్తాన్ని సీజ్ చేస్తామని సిఇఒ హామీనిచ్చారని వర్ల రామయ్యతెలిపారు.

# నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా హుబ్లీకి ప్రత్యేక రైలు..

గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త ప్రయాణికుల సౌకర్యార్థం నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా పశ్చిమ బెంగాల్‌లోని శాంత్రగచ్చి నుంచి హుబ్లీకు ప్రత్యేక రైలు సర్వీసును నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. శాంత్రగచ్చి నుంచి బుధవారం సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి హుబ్లీకు బయల్దేరే నెంబర్ 08840 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఖరగ్ పూర్, టాటానగర్, చక్రధర్‌పూర్, రూర్ కేలల మీదుగా గురువారం తెల్లవారుజామున జర్సుగూడా 01:48/50, బిలాస్‌పూర్ 04:55/5:05, రాయపూర్06:35/40, గొండియా ఉదయం 9:18/20, బల్హార్షా మధ్య 1:15/20, మంచిర్యాల 2:34/36, ఖాజీపేట 3:58/4:00, సికింద్రాబాద్ సాయంత్రం 6:00/10, వికారాబాద్ 06:58/7:00, రాయచూరు అర్థరాత్రి 12:28/30, గుంతకల్లు తెల్లవారుజామున 02:40/50, బళ్ళారి 3:55/4:00, తోరణగల్లు 4:30/32, హాస్పేట 05:05/10, కొప్పళ్ల 05:40/42, గదగ్ 6:28/30, అసెంబ్లీకు శుక్రవారం ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి శాంత్రగచ్చి వెళ్లే నెంబర్08841 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న శనివారం ఉదయం 10:30 గంటలకు బయల్దేరి, గదగ్ 11:50/52, కొప్పళ్ల 12:43/45, హాస్పేట్ మధ్యాహ్నం 1:20/25, తోరణగల్లు 01:58/02:00, బళ్లారి 03:00/05, గుంతకల్లు సాయంత్రం 04:00/10, రాయచూరు 05:48/50, వికారాబాద్ రాత్రి 09:30/32, సికింద్రాబాద్ 11:25/35, ఖాజీపేట తెల్లవారుజామున 01:28/30, మంచిర్యాల 02:48/50, బల్హార్షా 05:35/40, గొండియా ఉదయం 9:46/48, రాయపూర్ మధ్యాహ్నం 02:00/05, బిలాస్‌పూర్ 03:50/4:00, జర్సుగూడ రాత్రి 08:08/10, రూర్ కెలా 09:27/35, చక్రధర్‌పూర్ 11:05/07, టాటానగర్ అర్థరాత్రి 12:05/10, ఖరగ్‌పూర్ 02:20/25, శాంత్రగచ్చికు సోమవారం తెల్లవారుజామున 04:20 గంటలకు చేరుకుంటుంది.

# ఇంద్రకీలాద్రి హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 78లక్షలు

## కానుకలు లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఇఒ



ఇంద్రకీలాద్రి, మార్చి 27, ప్రభాత'వార్త' : దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు కానుకలుగా హుండీల ద్వారా గత 25 రోజుల్లో రు.3కోట్ల 78లక్షల 72 వేల 537ల నగదును సమర్పించుకున్నట్లు ఆలయ ఇఒ కెఎస్ రామారావు బుధవారం తెలిపారు. బుధవారం జరిగిన హుండీ లెక్కిం పులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులు 900 గ్రాములు బంగారం, 7కెజిల 820 గ్రాముల వెండి, 3633 అమెరికా డాలర్లు, 100 ఒమన్ రియాల్ స, 20 యుకె పౌండ్లు, 30 ఆస్ట్రేలియా డాలర్లు, 135 యూరోలు, 138 సింగపూర్ డాలర్లు, 30 యుఎఇ దిర్హామ్స్, 25 కువైట్ దినార్, 104 ఖతార్ రియాల్స్, 60 ఇండోనేషియన్ రూపాయలు కానుకలుగా సమర్పించుకున్నట్లు ఇఒ తెలిపారు.

కార్యక్రమంలో ఒన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, దేవస్థానం, ఎండోమెంట్ శాఖాధికారులు సిబ్బంది , భవానీ సేవాదారులుపాల్గొన్నారు.

# పెద్దరాముడిపాలెంలో దారుణ హత్య

కావలి రూరల్,(నెల్లూరు)మార్చి 27 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ పెద్దరాముడిపాళెంకు చెందిన కాటంగారి చిన్న గోపాల్(28)ను దారుణంగా హత్య చేసి శవాన్ని కాల్చి పూడ్చిపెట్టిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. పెద్దరాముడుపాళెంకు చెందిన కాటంగారి చిన్న గోపాల్‌కు భార్య మీనా, ఒక అమ్మాయి, ఒక అబ్బాయి వున్నారు. భార్య గర్భవతి. చిన్న గోపాల్ మంగుళూరులో సముద్ర వేటకు వెళ్లే వాడు. నెల రోజుల క్రితం చిన్న గోపాల్ మంగళూరు నుండి ఇంటికి వచ్చాడు. ఈ నెల 19వ తేది చిన్న గోపాల్, అదే గ్రామానికి చెందిన బుచ్చంగారి ఎజ్రా కలిసి వెళ్లారు. అప్పటి నుండి చిన్న గోపాల్ ఇంటికి రాకపోవడంతో మృతుడు కుటుంబ సభ్యులు మంగుళూరుకు సముద్ర వేటకు వెళ్లి వుంటాడని అనుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24వ తేది సాయంత్రం బుచ్చంగారి ఎజ్రా ఇంటి పక్కన ఒక వ్యక్తిని కాల్చి దూరంగా పూడ్చి వేసి వుండటం, పైకి గుడ్డ కనిపిస్తే వుండటాన్ని గ్రామస్తులు గమనించారు. అక్కడ నుండి సుమారు అరకిలోమీటరు దూరంలో కోడూరు లక్ష్మయ్య వరి కోసిన పొలంలో ఒక కాలు గిరక వరకు పాక్షికంగా కాలి వుండటాన్ని గమనించారు. ఈ విషయాలు తెలుసుకున్న చిన్న గోపాల్ తల్లి గోవిందమ్మ, వారి పెద్దకుమారుడు పెద్దగోపాల్‌లు వెళ్లి పరిశీలించారు. ఆ మృతదేహం చిన్న గోపాల్‌ది అని గుర్తించారు. చిన్న గోపాల్‌ను ఇంటి నుండి బుచ్చంగారి ఎజ్రా ఎక్కడికో తీసుకెళ్లి చంపి కాల్చి పూడ్చి పెట్టినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

చిన్న గోపాల్‌ను హత్య చేసిన ఎజ్రాపై చర్యలు తీసుకోవాలని కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కావలి రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసి కాల్చి వేసి పూడ్చి వేసిన కాటంగారి చిన్న గోపాల్ మృతదేహాన్ని వెలికి తీసి కావలి తహశీల్దార్ నగేష్ సమక్షంలో నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ యం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం పోస్టుమార్టమ్ నిర్వహించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వున్న చిన్న గోపాల్‌ను దారుణంగా హత్య చేయడంతో ఆయన భార్య మీనా చేసిన రోదనలతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తహశీల్దార్ నగేష్, సిఐ శ్రీనివాసరావులు మీనాకు ధైర్యం చెప్పారు.



బుధవారం రాత్రి విజయవాడలో భేటీ అయిన నాదెండ్ల మనోహర్, బిజెపి జాతీయ నాయకులు అరుణ్ సింగ్, సిద్ధార్థ్ నాథ్ సింగ్, అచ్చెన్నాయుడు, పురందేశ్వరి తదితరులు

# 'కూటమి' నేతల సమన్వయ సమావేశం

## - రాజకీయ పరిణామాలపై విస్తృత చర్చ

అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి-జనసేన-బిజెపి ముఖ్య నాయకుల మధ్య సమన్వయ సమావేశం బుధవారం రాత్రి విజయవాడలో జరిగింది.. ఈ భేటీలో జనసేన తరపున పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, బిజెపి నుంచి జాతీయ నాయకులు అరుణ్‌సింగ్, సిద్ధార్థ్ నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో 'కూటమి' కార్యాచరణ, తదితర అంశాలపై మూడు పార్టీలకు చెందిన నేతలు చర్చించినట్టు తెలిసింది.



# ఘనంగా సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవము

## అశోక్‌గజపతి రాజు కు ఘనస్వాగతం పలికిన అధికారులు,అర్చకులు

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామివారి ఆధ్వర్యంలో చతుర్వేద హవన పూర్వక పాంచాహ్నిక పంచకుండాత్మక శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవములు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయం అంతా శోభాయమానంగా ఆలంకరించారు. ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతి రాజకు ఆలయ అర్చకులు ,అధికారలు స్వాగతం పలికారు. వేకువజాము నుండి ఆలయంలో క్రతువు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళాశాసనము తోప్రారంభించారు. 7 గంటలకు యాగశాల ప్రవేశము (ఉత్సవ మూర్తులు) ఆహ్వానించారు. 7.30 గంటలకు అగ్నిమధనం, ధ్వజారోహణము, హావనం ప్రారంభిచారు. 8గంటలకు శాంతి పాఠము, పారాయణములు, హోమములు ,మం త్ర జపములు, దివ్య ప్రబంధ సేవాకాలము అరంభము చేశారు. ఉదయం 9.12 గంటలకు పూర్ణాహుతి చేశారు. 12.30 గంటలకు రాజభోగం ఏర్పాటు చేశాకా సాయం త్రం తిరువీధి ఉత్సవం నిర్వహించగా 5.30 గంటలవరకు విశేష హోమాలు నిర్వహించారు.

# అబద్ధాల సిఎం జగన్ - హామీల అమలులో కల్లబొల్లి కబుర్లు

## - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పాల్గొన్న టిడిపి నేతలు

జగ్గయ్యపేట, మార్చి 27, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో అక్రమాలు, దౌర్జన్యాలు, గూండాయిజం పెరగటమే కాకుండా పాలకులు రూ.8,23,600ల లక్షల కోట్లు స్వాహా చేశారని, ఇచ్చిన హామీల్లో 85 హామీలను ఎగగొట్టినందుకు జగన్మోహనరెడ్డి పార్టీని ఓడించాల్సిన అవసరం ఉందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితమైన మనిషి నేడు ఎన్నికలు వచ్చిన సందర్భంగా బస్సుయాత్ర మొదలుపెడుతూ ప్రజల్లోకి వెళ్తున్నానని ఘనంగా చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు వల్లెవేస్తూ ప్రజలు ఏది నిజం, ఏది అబద్ధం అనేది తెలుసుకోలేరన్న అమాయకులుగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుండటం పద్ధతికాదన్నారు. సంక్షేమం అభివృద్ధి పేర్లు చెపుతూ అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపటం గొప్ప విషయంగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కరెంటు రేట్లు తగ్గిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని దాదాపు 9 సార్లు రేట్లు పెంచి రూ.64 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపినందుకు ఓడించాల్సిన అవసరం ఉందా లేదా అని ప్రశ్నించారు. గోముఖ వ్యాఘ్నంలా గోముఖాన్ని అడ్డుపెట్టుకుని వాఘ్నంలా (పులిలా) సంచరిస్తూ ముసుగుతో మళ్ళీ ప్రజల్ని మోసగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. యువతకు 2.30 లక్షల ఉద్యోగాలిస్తామన్న మాట తప్పలేదా, ప్రతి జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఏమి చేశారు, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానన్న మాటలు మరిచారా అంటూ ధ్వజమెత్తారు. కేవలం ఇసుక ద్వారారూ.50 వేలకోట్లు లూటీచేశారని, భవన నిరా ్మణరంగ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడిన సంఘటనలను ఎలా మర్చిపోతారన్నారు. 25 లక్షల ఇండ్లు కడతానని హామీ ఇచ్చి ఎన్నికట్టావో ఇంత వరకు చెప్పలేదని, ధైర్యం ఉంటే శ్వేతపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్‌చేశారు. పోలవరం నిర్వాసితులకు రూ.19 లక్షలు చెల్లిస్తానన్న జగన్ ఎంత మందిరైతులకు ఎన్ని లక్షలు ఇచ్చారో చెప్పాలన్నారు. వాషింగ్‌టన్‌లా రాష్ట్ర రాజధానిని నిర్మిస్తామని నమ్మబలికి రాజధాని అమరావతిని నిర్లక్ష్యంచేసి మూడు రాజధానుల చిచ్చుపెట్టి ఏమి సాధించారని ప్రశ్నించారు. రైతులను, నిరుద్యోగులను, కార్మికులు, కర్షకులను ఇబ్బంది పెడుతూ పది రూపాయలు ఉచితంగా ఇస్తూ 90 రూపాయలు వసూలుచేస్తున్న పరిస్థితుల గురించి ప్రజలు తెలుసుకున్నారన్నారు. తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కాగా సమావేశంలో జిల్లా బిసి మహిళానేత, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, నూజివీడు పార్టీ పరిశీలకుడు గింజుపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి తాళ్ళూరు వెంకటేశ్వర్లు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కారుపాటి డేవిడ్, పార్టీ నాయకులు గుంజా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరమహిళలు జనసేనకు వెన్నుదన్ను

## - మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తాం: పవన్



బుధవారం జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ వీరమహిళల సమావేశంలో మాట్లాడుతున్న పవన్

అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి: రాజకీయంగా వీర మహిళల ఎదుగుదలకు జనసేనపార్టీ ప్రాధాన్యమిస్తుందని పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. వీరమహిళలు పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా నిలిచారని, ప్రజాపోరాటాల్లోనూ ముందు వరుసలో నిలబడ్డారని ఆయనతెలిపారు., పార్టీ కోసం నిలబడిన వీరమహిళలను పార్టీ మర్చిపోదని భరోసానిచ్చారు. బుధవారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వివిధ కమిటీల్లో ఉన్న వీరమహిళలకు నియామకపత్రాలు అందజేశారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతాలు దాటి మహిళా నాయకత్వాన్ని పూర్తిస్థాయిలో బలపర్చేబాధ్యత తీసుకుంటానని చెప్పారు. పార్టీకి,

పాలనకు వారధిగా నిలిచేలా వారి సేవలు ఉపయోగించుకుంటామని అన్నారు. ప్రజాక్షేత్రంలో వీరమహిళలు చేసిన పోరాటలు ఎప్పటికీ మరువలేమని, అపజయంలోనూ వెనక్కి తగ్గకుండా గత అయిదేళ్లుగా వీర మహిళలు పార్టీ ఉన్నతి కోనసం కష్టపడిన తీరు గొప్పది అని వ్యాఖ్యానించారు. మీ మద్దతు ఇలాగే కొనసాగించాలని, 'కూటమి' అభ్యర్థుల విజయానికి పూర్తిస్థాయిలో పనిచేయాలని పవన్ సూచించారు.

# ఉగ్రరూపం దాల్చనున్న భానుడు

## వారం రోజుల్లో 45 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,మార్చి 27, ప్రభాతవార్త: తెలంగాణ లో వచ్చే వారం రోజుల్లో భానుడు తన ఉగ్రరూ పం దాల్చనున్నాడు. ఇప్పటికే వేసవి కాలం ఆరంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఈ నేపథ్యంలో రానున్న వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి ఎండలు ముదిరే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకూ నమోదయ్యే వీలుందని స్పష్టం చేసింది. అదేవిధంగా ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలోని నిర్మల్, సిరిసిల్లా, మహబూబ్‌నగర్, ఆదిలా బాద్, జగిత్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, నల్ల గొండ, ఖమ్మం జిల్లాలకు అధికారులు పలు సూచనలు చేశారు.



మన్‌సాన్‌పల్లి వద్ద ట్రాక్టర్ బోల్తా పడగా, తీవ్రగాయాలైన వారిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

## పెళ్లికుమార్తెను తీసుకొచ్చేందుకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా

# ఇద్దరు మృతి, 20మందికి తీవ్ర గాయాలు

**జోగిపేట, మార్చి 27, ప్రభాతవార్త:** పెళ్లింట విషాదం నెలకొంది. పావన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన యువకుడికి అందోలు గ్రామానికి చెందిన యువతితో వివాహం కుదిరింది. ఈమేరకు ఈ నెల 28న బాచారంలో వివాహం ఉంది. కాగా బుధ వారం అందోలు నుంచి పెళ్లికూతురును తీసుకువచ్చేందుకని పెళ్లికొడుకు కుటుంబసభ్యులు ట్రాక్టర్‌లో అందోలుకు బయలుదేరారు. మార్గమధ్యంలో అందోలు శివారులోని మన్‌సాన్‌పల్లివద్ద అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాకొట్టింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నవారంతా కిందపడ్డారు. దీంతో అందులో ఉన్న రావగారి బూదెమ్మ(52),జట్టుగారి సంగమ్మ(45)లు అక్కడికక్కడే మృతిచెందగా మిగతా ఇరవైమంది మందికి తీవ్రగాయా లయ్యాయి. ఇందులో మహిళలతోపాటు చిన్నపిల్లలుకూడా ఉన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్‌లో వారందరిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇందులో 29 మందికి గాయాలవగా తీవ్రగాయాలైనవారికి ప్రథమ చికిత్స చేసి సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిగతావారికి జోగిపేట ప్రభుత్వ సుపత్రిలో చికిత్స అందించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని జోగిపేట ఎస్‌ఐ అరుణ్ కుమార్ గౌడ్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్,కెటిఆర్ జైలుకు వెళ్లాల్సిందే

### సిఎం ఆదేశాలమేరకు ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్‌రావు

### జిల్లా కేంద్రంలో ప్రత్యేక ఫిర్యాదు సెల్ ఏర్పాటు చేయాలి

### గాంధీభవన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి 27,ప్రభాతవార్త:** ప్రజల గోప్యతకు భంగం కలిగించి బ్లాక్‌మెయిల్ చేసి వందల కోట్ల రూపాయలను పింఢారీల్లా బిఆర్ఎస్ పాలకులు దండుకున్నారని మహబూబ‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్ కెటిఆర్ జైలుకు వెళ్ళాల్సిందే అంటూ మహబూబ్‌నగర్ శాసనసభ్యుడు ఎన్నం శ్రీనివాసరెడ్డి జోస్యం చెప్పారు. సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకు ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు ఫోన్‌ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. మీ ప్రమేయంలేదని ఒక వేళ భావిస్తే లైడిక్టేటర్ తో పరీక్షకు వస్తారా అనిఆయన నిలదీశారు. నవీన్‌రావు, శ్రవణ్‌రావు సర్వేంట్‌లకు ఫోన్‌ట్యాపింగ్ అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసి ఇచ్చింది కెసిఆర్ కెటిఆర్‌లే అని ఆయన నిందమోపారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం బయటకు వచ్చినాక కెటిఆర్ మేకపోతు గాంభీర్యం ప్రకటిస్తున్నారని కెసిఆర్ ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు నోరుమెదప డంలేదన్నారు. పదేళ్ళ పాలనలో ప్రైవేట్ ట్యాంపరింగ్ యూనివర్సిటీలు పెట్టి శ్రవణ్,నవనీత్ రావులతో పాపాలు చేయించి పరిహారంగా ధరణి ద్వారా కొన్ని వందల ఎకరాల భూములు వారిపేరున బదలాయించారని ఆయన విమర్శించారు. సిట్ వేసి బాధితుల న్యాయం చేయాలని ఆయనడిమాండ్ చేశారు. నిఘా వ్యవస్థను దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు. కవితజైలుకు వెళ్ళితే ఎమ్మెల్సీసీటు కోసం కెటిఆర్ గోవాలో చిందులు వేస్తున్నారని ఎద్దేవాచేశారు. కెటిఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు.అన్ని బాగున్నప్పుడు మీ ఫ్యామిలీ మెంబర్లు పోటీ చేయడం కాదు ఇప్పడు ఫోటీ చేయాలని అని సలహా ఇచ్చారు. ముగ్గురు కుటుంబ సభ్యులు మూడు చోట్ల పోటీ చేయండి అని సవాల్ విసిరారు.

ట్యాపింగ్ బాధితుల కోసం ప్రత్యేకంగా ప్రతిజిల్లాకు ఒక ఫిర్యాదుకేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దొంగలు దొంగలు ఊళ్ళుపంచుకున్నట్లు బిజెపి బిఆర్ఎస్ నేతలు గత పదేళ్ళుగా వ్యవహరించారని ఆయన ఆవేదనచెందారు. ఫోన్‌ట్యాపింగ్ వల్ల సర్వం కోల్పోయిన బాధితులు డిజిపి ఫిర్యాదు చేయాలని ఆయనకోరారు.

## 2013 వేతన సవరణ బకాయి బాండ్లను వెంటనే చెల్లించాలి

### ఎస్‌డబ్ల్యుజె, ఐఎన్‌టీయూసీ నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** 2013కు సంబంధించిన వేతన సవరణ బకాయి 50 శాతం బాండు డబ్బులను వెంటనే చెల్లించాలని ఎస్‌డబ్ల్యుజె, ఐఎన్‌టీయూసీ డిమాండ్ చేశాయి. ఈమేరకు బుధవారం టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్‌కు ఆ సంఘాల నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్, సయ్యద్ మహమూద్ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి ఈ డబ్బుల గురించి ఆర్టీసీ ఉద్యోగులు నిరీక్షిస్తున్నారని చెప్పారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆదేశాలు ఇచ్చారనీ, అందువల్ల ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే డబ్బులను ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ.250 కోట్లను చెల్లించిందనీ, ఆ డబ్బులను సర్దుబాటు చేసి ఉద్యోగులకు బాండు డబ్బులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎండి సజ్జన్నార్ స్పందిస్తూ రూ.30 కోట్లు మాత్రమే బాండ్ డబ్బులు వచ్చాయనీ, మిగతా డబ్బులు రావాల్సి ఉందని తెలిపారు. ఈ డబ్బులు చెల్లించే విషయంలో ఇన్‌కమ్ టాక్స్ వేస్తారనీ, ఏప్రిల్‌లో తీసుకుంటే ఎలాంటి టాక్స్ ఉండదని జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని ఈ సందర్భంగా సజ్జన్నార్‌స్పష్టంచేశారు. ఈకార్యక్ర మంలో రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ సయ్యద్ మహ మూద్,వైస్‌చైర్మన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదలం

### నిందితుడని తేలితే ఎర్రబెల్లిని జైలుకు పంపుతాం: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టే ప్రసక్తేలేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తన భర్త కొండా మురళి ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారనీ ఆరోపించారు. బుధవారం ఆమె ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. తన తండ్రి అధికారంలో ఉన్నప్పుడు కవిత మద్యం అక్రమ వ్యాపారం చేశారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు సైతం పాత్ర ఉందని ఆరోపణలు వస్తున్నాయనీ, ఒకవేళ విచారణలో ఆయన పాత్ర ఉందని తేలితే తప్పనిసరిగా ఎర్రబెల్లిని జైల్లో వేస్తామని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిలో సైతం బీజేపీకి వాటా ఉందనీ, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఆ పార్టీ నోరు మెదపడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరువు వచ్చిందని బీఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారనీ, గత ప్రభుత్వంలో రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకే ఆత్మహత్యలకు పాల్పడితే కనీసం స్పందిచలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలనీ, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దూసుకుపోతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేననీ, ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నదనీ, దీనికి తోడు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పార్లమెంటుకు ఎక్కువ సంఖ్యలో పంపితే మరింతగా అభివృద్ధి జరగుతుందని ఈ సందర్భంగా కొండా సురేఖ పేర్కొన్నారు.



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# కరవుకు ప్రకృతి వైపరీత్యాలే కారణం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కాదు: మంత్రి పొన్నం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే వర్షపాతాన్ని, కరువును సైతం రాజకీయం చేస్తున్నారని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణపార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు), నరకుల శివప్ప, మహేందర్‌రావులతో కలిసి అయన మాట్లా డారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వాస్తవాలకు విరుద్దంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరువు వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యాఖ్యాలు చేయడం సరికాదని కరువుపైన రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కరువుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కారణం కాదని ప్రకృతి వైపరీత్యాలే కారణమన్నారు. డబుల్ బెడ్ రూంలు ఇచ్చిన వారిని రైతుబంధు రాని వారిని మీరు ఓట్లు అడగండని మేము ఇందిరమ్మ ఇండ్లు కట్టిన గ్రామాలలో రైతుబంధు ఇచ్చిన వారిని ఓట్లు అడుగుతామని సూచించారు. రాష్ట్రంలో తాగునీటి,సాగునీటికి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అర్‌డబ్ల్యుఎస్, ఇంజనీరింగ్, మున్సిపల్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షాలు నిర్వహి స్తున్నామన్నారు. మూత పడిన చెరుకు ఫ్యాక్టరీ లను తెరిపించడానికి ఆర్టీసిలో సంస్కరణలు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అశాభావం వ్యక్తం చేశారు.

కాగా విలేకరుల సమావేశానికి పిలిచి కనీసం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కూర్చోవ డానికి కుర్చీ కూడా ఇవ్వడం లేదని తనకు అవ మానం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ కన్నీరు పెట్టారు. సమావేశంలో పార్టీ నాయకులు డా. లక్కరసు సూర్యచంద్రవర్మ, పూజల గోపికృష్ణ, బొమ్మల యాదగిరి, గయాజుద్దీన్, షాబొద్దీన్, కలీం, సీతా బాలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ పేరుతో ఉన్న ఫ్యాన్సీ నెంబర్లకు క్రేజ్

### బహిరంగ వేలంలో రవాణా శాఖకు భారీ ఆదాయం

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గత పదేళ్లుగా రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో జరిగాయి. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో టీఎస్ పేరును టీజీగా మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఆమోదం పొందిన తీర్మానాన్ని కేంద్ర రవాణా శాఖకు పంపింది. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదానికి కేంద్ర రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో టీజీ పేరుతో రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఆదాయంపై కన్నేసిన రాష్ట్ర రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయడం ద్వారా భారీగా ఆదాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. తాజాగా ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో మొట్టమొదటి టిజి 09 0001 నంబర్‌కు రవాణా శాఖ వేలం నిర్వహించగా, రూ.9.61 లక్షలకు ఓ వాహనదారుడు కొనుగోలు చేశాడు. అలాగే, టిజి 09 0909, టిజి 09 0005, టిజి 09 0369, టిజి 09 0007, వరుసగా రూ.2,30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.07 లక్షలకు అమ్ముడు పోయాయి. కాగా, ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా ఇప్పటి వరకు రూ.30,49,589 మేర ఆదాయం సమకూరినట్టు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు.

ఇదిలా ఉండగా, ఇప్పటికే టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ అయిన తమ వాహ నాలనంబర్ ప్లేట్లకు కొత్తగా మారిన టీజీ పేరుతో నెంబర్ ప్లేటు మార్పించుకోవాలా అని వాహ నదారులు అయోమయానికి గురయ్యాయి. అయితే, ప్రస్తుతం టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు కొత్తగా మార్పు చేయాల్సిన అవసరంలేదని రవాణాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఒక్కటైన టాలీవుడ్ ప్రేమజంట

### శ్రీరంగనాయక స్వామి ఆలయంలో సినీ హీరో సిద్దార్థ్, హీరోయిన్ అదితి రావు హైదరి వివాహం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 27,ప్రభాతవార్త :** అవును వాళ్లిద్దరు ఒక్కటయ్యారు. ఇటీవల ఓ క్లబ్‌లో ఓ ప్రేమ జంట కలిసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఆ జంట ఇప్పుడు ఒక్కటయ్యారు. పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. కొంత కాలంగా ప్రేమలో ఉన్న సినీ హీరో సిద్దార్థ్, హీరోయిన్ అదితి రావు హైదరి ఎట్టకేలకు పెళ్లి చేసుకున్నారు. ఆ వివాహ వేడుకకు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీరంగనాయకస్వామి ఆలయం వేదిక అయ్యింది. బుధవారం ప్రముఖ సినిమా నటుడు సిద్దార్థ్,నటి అదితి రావు హైదరి వివాహం రహస్యంగా జరిగింది. వీరిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితులు,స్నేహితుల సమక్షంలో వారు పెళ్లి చేసుకుని ఏడడుగులు వేశారు. ఈ వివాహానికి తమిళనాడుకు చెందిన పురోహితులు సంప్రదాయబద్దంగా వివాహం జరిపించారు. కాగా వివాహం పూర్తయ్యే వరకు ఆలయంలోకి మీడియాను,స్థానికులకు గాని ఎవరిని అనుమతించకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. పెళ్లి ఫోటోలు బయటకు రాకుండా ఆలయ కమిటీ సభ్యుల సెల్ ఫోన్లను కూడా లోపలికి అనుమతించలేదు. వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు స్వయాన మనుమరాలు అదితి రావు హైదరి. ప్రస్తుతం ఉన్న ఆలయ ధర్మకర్త శ్రీరాజా కృష్ణదేవరావు అక్క కూతరు.



కాగా దశాబ్దాల క్రితం వనపర్తి సంస్థానాధీశులు అంటే వాల వంశీయులు కట్టించిన రంగనాథ స్వామి ఆలయంలో వీరి పెళ్లి జరగడం విశేషం. సిద్దార్థ్,అదితి కలిసి మొదటగా మహాసముద్రం చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రీకరణలో ఏర్పడిన పరిచయమే ప్రేమగా మారిందని తెలుస్తోంది. వీరిద్దరికి కూడా ఇది రెండో వివాహం. ఈ వివాహనంతరం ఆలయంలో రంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చెల్లి తీహార్, అన్న చర్లపల్లి జైలుకు

### మతిభ్రమించి రేవంత్‌పై కెటిఆర్ వ్యాఖలు

### చెల్లెలు అరెస్టు అడ్డకోవడానికి ఢిల్లీవాళ్ల కాళ్ళుమొక్కిన కెటిఆర్

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, గజ్జెల కాంతం

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త :** చెల్లె ఇప్పటికే తిహార్‌జైల్లో ఊచలు లెక్కిస్తున్నదని ఇక కెటిఆర్ నువ్వు చర్లపల్లి జైలుకు పోవడం ఖాయం మొత్తం మీ కుటుంబ సభ్యులు జైలు కూడు తింటారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్రనాయకులు పిడమర్తి రవి, గజ్జెల కాంతం ఎకసెక్కాలు చేశారు. గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో వారిరువురు సంయుక్తంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఢిల్లీకి డబ్బుల సంచులు మోసుకెళ్ళుతున్నాడని మతిభ్రమించి కెటిఆర్ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. పిడమర్తి రవి మాట్లాడుతూ ప్రజలకు మీపై ఎంత వ్యతిరేకత ఉందో అసెంబ్లీ ఎన్నికలలో రుజువైందని పార్లమెంట్ ఎన్నికలలో మరింత బలంగా వ్యతిరేకతను ప్రదర్శిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కమీషన్ల దండుకొని అవినీతి పాల్పడి కేడిలు బేడిలు వేయకుండా డబ్బు సంచులు మోసింది మీరే అని ఆయన అన్నారు. గజ్జెల కాంతం మాట్లాడుతూ ఎన్నికల అనంతరం రేవంత్‌రెడ్డి బిజెపిలో చేరుతారని రాజకీయఅజ్ఞాని కెటిఆర్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలని సలహా ఇచ్చారు. మా సిఎం కాదు మీ బావ బిజెపిలో చేరుడుఖాయమని కాంతం జోస్యం చెప్పారు. ఎన్నికలు కాగానే హరీష్‌రావు, కెటిఆర్ జైలుకు వెళ్ళడం ఖాయం మీ అన్ని అవినీతి బండారం బయపడబోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఫోన్లు ట్యాప్‌చేసి బ్లాక్‌మెయిల్ చేసి దుర్మార్గమైన పనులు చేశారని అన్నారు. మూడు నెలలుగా మా ప్రభుత్వ పాలకులు రోజుకు 18గంటలు ప్రజలకోసం పని చేస్తున్నారని ఆయన అన్నారు. చెల్లి అరెస్టు చేయవద్దని ఢిల్లీలో బిజెపి నేత కాళ్ళుమొక్కింది నీవు కాదా అని కెటిఆర్‌ను ఆయన ఎద్దేవా చేశారు.

## వచ్చే యేడాది కీలక అంశాలలో శిక్షణ: ఇఎస్‌సిఐ డా.ఎం.చౌడేగౌడ

**హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** వచ్చే యేడాది కాలంలో సెంటర్ ఫర్ క్లైమెట్ చేంజ్, సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్, పవర్ అండ్ ఎనర్జీ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, మైనింగ్ తదితర అంశాలపై 318 శిక్షణ కార్యక్రమాలను రూపొందించామని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ సభ్యులు డా.ఎం.చౌడేగౌడ అన్నారు. బుధవారం 2024-25 సంవత్సరానికి సంబంధించిన శిక్షణ వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. కాలేజ్ డైరక్టర్ డా.జి.రామేశ్వరరావు, కాలేజ్ చీఫ్ లక్ష్మీకాంతరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఎస్‌సిఐ డైరక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విధానాల ఆవిష్కరణ, పురోగతిలో సాధికారత కల్పించడం, ప్రపంచంలోని సవాళ్లను పరిష్కరించడానికి అభ్యర్థులను సన్నద్ధం చేయడం, నిరంతరం అభివృద్ధి చెందుతున్న అధునాత ఇంజనీరింగ్, సాంకేతిక రంగాల్లో శిక్షణ కోసం వచ్చిన అభ్యర్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించంలో ఈఎస్‌సిఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కీలకమైన మేనేజ్‌మెంట్ రంగంలో ప్రతిభావంతులైన కార్యక్రమాల నిర్వహణలో చొరవ తీసుకుని నాయకత్వం వహిస్తున్నామన్నారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు చురుకైన సహకారం అందిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్; గ్రామీణ నీటి సరఫరా, పునరుత్పాదక, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మానవరహితం వటి వాటిని అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను చురుకుగా అన్వేషిస్తూ నైపుణ్యాభివృద్ధిని పెపొందించుకుంటుందన్నారు.



దాడిలో గాయపడిన మహిళను పరామర్శిస్తున్న బండి సంజయ్

# బాధితులను రక్షించి,బాధ్యులను శిక్షించాలి

### బండి సంజయ్ డిమాండ్

**హైదరాబాద్ (బోడుప్పల్), మార్చి 27 ప్రభాతవార్త :** బాధితులైన అమాయక హిందువులపై అకారణంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ డిమాండ్ చేశారు. బాధిత హిందూ మహిళలపై దాడి చేసిన స్థానిక పోలీసు లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో దాడిలో గాయపడిన గిరిజనులను బుధవారం ఆయన పరామర్శించారు. బాధితులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ హిందూ సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మైనార్టీ డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హిందువులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. దాడులు చేసిన రోహింగ్యాలను రక్షిస్తూ బాధితులపై కేసులు నమోదు చేసి వేధిస్తున్నారన్నారు. బండి సంజయ్‌తోపాటు మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కార్యదర్శి ఏర్పుల మహేష్, కార్పోరేటర్ సామల పవన్‌రెడ్డి, పీర్జాదిగూడ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, కార్యదర్శి మహేందర్‌రెడ్డి, మిరుపటి జైపాల్‌రెడ్డి, రాంపల్లియాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**భారీ బందోబస్తు చేసిన పోలీసులు**

చెంగిచెర్లలో బాదితులను పరామర్శించడానికి ఎంపి బండి సంజయ్ వస్తున్నాడని తెలియడంతో స్థానికంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మేడిపల్లి సిఐ గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. అందరినీ బాధితుల వద్దకు పోలీసులు అనుమతించకపోవడంతో తోపులాట జరిగింది.

## తెలంగాణలో రూఫ్‌టాప్స్ సోలార్‌కు భారీ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణలో సౌర విద్యుత్‌పై వినియోగదారుల్లో రోజు రోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల కేంద్రం పిఎం సూర్యఘర్ మఫ్త్ మజిలీ పథకాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో వాటి కోసం దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 30 శాతా నికి పైగా దరఖాస్తుల్లో పెరుగుదల చోటు చేసుకున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఒక్క నెలలోనే రాష్ట్రంలో దాదాపు 3 వేలకు పైగా దరఖాస్తులు సోలార్ విద్యుత్ నిమిత్తం వచ్చాయి. ఈ పథకం కింద కేంద్రం కిలో వాట్‌కు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్లకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ల నుండి 10 కిలో వాట్ల వరకూ 78 వేల రూపాయలను సబ్సిడీకి సమకూర్చుతోంది. ఈ నేపథ్యంలో ఈ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు వినియోగదారులు ముందుకు వస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# పార్లమెంట్ ఎన్నికల తరువాత పిసిసి పగ్గాలు బిసిలకు

### బిఆర్ఎస్ ఆరిపోయే దీపం.. కెసిఆర్,కెటిఆర్ భవిష్యత్ అంధకారం

### ఏఐసిసి అధికార ప్రతినిధి టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు వెనుకబడిన తరగతుల వ్యక్తికి అందించే అవకాశాలు ఉన్నాయని ఏఐసిసి అధికార ప్రతినిధి, టిపిసిసి ప్రచారకమిటి చైర్మన్ మధు యాష్కీ ఆకాంక్షను వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి పదవికి అగ్రవర్ణ కులమైన రెడ్డి సామజిక వర్గం ప్రాతినిధ్యం వహిస్తుండగా ఉప ముఖ్యమంత్రి పదవి అణగారిన వర్గమైన ఎస్సీ సామాజిక వర్గంకు ప్రాతినిధ్యం కల్పించారని ఇక టిపిసిసి పదవి వెనుకబడిన తరగతులవారికి దక్కే అవకాశం ఉందని తన అంచనాను వ్యక్తీకరించారు. అత్యంత కీలకమైన లా అండ్ ఆర్డర్ కూడా ముఖ్యమంత్రి చేతిలో ఉందని గుర్తుచేశారు. భువనగిరి నుంచి ఎంపిగా పోటీ చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కోరినట్లు మధు యాష్కీ ప్రకటించుకున్నారు. తనను గెలిపించుకునే బాధ్యతను కూడా కొమటిరెడ్డి స్వీకరిస్తానని చెప్పారని కానీ పోటీ చేయడానికి ఇష్టం లేక ఆయన ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఆరిపోయే దీపమని ఆయన విమర్శించారు. వంద రోజుల పాలన చూసి కెటిఆర్ బయపడిపోతున్నారని ఆయనకు ముందుంది ముసళ్ళ పండుగ అని చెప్పారు. కెసిఆర్, కెటిఆర్ రాజకీయ భవిష్యత్ అంధకారంగా మరనున్నదని అని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాట అంటే ఎగిరెగిరి పడ్డ నేతలు ఇప్పుడు కెటిఆర్ భాషకు ఏం సమాధనం చెబుతారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఏ1,ఏ2,గా కెసిఆర్, కెటిఆర్ ఉంటారని మధుయాష్కీ అన్నారు. వారిని విచారించే అవకాశం ఉందని యాష్కీ జోస్యం చెప్పారు. కవిత లిక్కర్ స్కామ్ ఎంతసేపు ఫేక్ కేసు అంటుంది కానీ నేరంచేయలేదని చెప్పడంలేదని అన్నారు. తెలంగాణలో అన్నిశాఖలలో బిఆర్ఎస్ ఉద్యోగులు అధికారులు ఉన్నారని పార్లమెంట్ ఎన్నికల తరువాత వారి భరతం పడుతామని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ బిఆర్ఎస్ అక్ర మాలపై అవినీతిదోపిడి దందాలపై పోరాటం చేస్తున్నదని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

# కెసిఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేయలేదు

### డిజిపి రవిగుప్తాను కలిసి ఫిర్యాదు చేసిన రఘునందన్‌రావు

**హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గతంలో తాను చెప్పిందే నిజమైందని మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక, మునుగోడు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్‌రావు ఒప్పుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమేయం లేకుండా పోలీసు అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేయలేదన్నారు. బుధవారం ఈ వ్యవహారంపై డిజిపి రవిగుప్తాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మాజీ సిఎం కెసిఆర్‌ను ఏ1గా, హరీష్‌రావును ఏ2గా, అప్పటి సిద్దిపేట కలెక్టర్ వెంకటరామిరెడ్డిని ఏ3 చేర్చాలని కోరినట్లు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో తన ఫోన్ టాపింగ్ చేశారని, 2020 నవంబరులో చెప్పినప్పుడు, ప్రతిపక్ష నాయకుల ఆరోపణలు సహజమేనని అప్పటి పాలకుల కొట్టిపారేశారన్నారు. తన ఫిర్యాదుపై ప్రత్యేకంగా కేసు నమోదు చేసి, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని డిజిపిని కోరినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఏపిలో జగన్‌మోహన్‌రెడ్డికి, కర్ణాటకలో కుమారస్వామికి లబ్ది చేకూర్చేలా చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బిజెపి నేత అందెల శ్రీరాములు ఫోన్ సైత ట్యాపింగ్ చేశారన్నారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేశారని, హైదరాబాద్‌కు వస్తున్న సిజెఐ చంద్రచూడ్‌కు ఈ విషయాన్ని తెలియజేయాలని న్యాయమూర్తులను కోరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. ఎమ్మెల్యేరాజగోపాల్‌రెడ్డి కూడా ఫిర్యాదు చేశారని, ఫోన్ ట్యాపింగ్‌తో సిని పరిశ్రమ, స్థిరాస్తి వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేశారన్నారు. ఒక్కో ఫిర్యాదుపై ఒక్కో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమేయం లేకుండా ట్యాపింగ్ చేయలేదన్నారు. ఉపఎన్నికల సమయంలో నా ఫోన్‌ట్యాపింగ్ చేశారని ప్రణీత్‌రావు ఒప్పుకున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలని డిజిపి రవిగుప్తాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# కవితలాగానే ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ జైలుకు వెళ్తారు

### బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారని అడుగుతున్న కెటిఆర్‌కు దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. లిక్కర్ దందా కేసులో జైలుకు వెళ్లిన కవిత మాదిరిగానే రేపో మాపో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, డ్రగ్స్ దందాలు, భూకబ్జాలలో కెటిఆర్, కాళేశ్వరం అవినీతి బయటకు వస్తే హరీష్‌రావుకు జైలుకు తప్పదన్నారు. నరేంద్రమోడి పాలనపై విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. గత ప్రభుత్వంలో షాడో సిఎంగా వ్యవహరించిన కెటిఆర్ సికింద్రాబాద్‌కు వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మరోసారి అధికారంలోకి వస్తే సిఎం అవుతానని కెటిఆర్ అనుకున్నాడు. ప్రజలు కుటుంబ పాలన వద్దని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడగొట్టేసరికి మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు.

# గోపీచంద్ క్రేజీ ప్రాజెక్టు విశేషాలు

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గోపీచంద్ 32. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి తొలి ప్రొడక్షన్ వెంచర్... చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ , సాంకేతిక ప్రమాణాలతో భారీస్థాయిలో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు., టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈసినిమా కోసం చిత్రాలయం స్టూడియోస్‌తో కలిసి పనిచేస్తుంది.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రానికి



నిర్మాణ భాగస్వామిగా చేరారు.. ఈసినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది... ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంతో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. దీంతో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుంది.. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. విశ్వప్రసాద్ గారికి ధన్యవాదాలు అన్నారు.. సినిమా చలా అద్భుతంగా వస్తోంది... 27 నుంచికొత్త షెడ్యూల్ ప్రారంభమైందని తెలిపారు.. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైనర్‌తోపాటు ఈసినిమాకు ఒకయూనిక్ పాయింట్ ఉందన్నారు.. ఈసినిమాతో శ్రీను వైట్ల స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. గోపీచంద్ , శ్రీను వైట్ల కాంబోలో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోందని అన్నారు.. ఈసినిమాలో గోపీచంద్‌ను కొత్త అవతార్‌లో శ్రీను వైట్ల ప్రెజెంట్ చేస్తున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ఇన్‌స్పెక్టర్ రిషి' స్పెషల్ వెబ్‌సిరీస్ అవుతుంది...


నవీన్ చంద్ర లీడ్‌రోల్‌లో నటిస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి... సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ యాదవ్ ,మాలినీ జీవరత్నం..కుమార్ వేల్ నటిస్తున్నారు. హారర్ క్రైమ్ కథతో ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందిస్తున్నారు దర్శకుడు నందిని జెఎస్... మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్‌పై సుఖ్‌దేవ్ లాహిరి నిర్మించారు.. అమెజాన్ ఒరిజినల్‌గా ఇన్‌స్పెక్టర్ రిషి ఈనెల 29 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో స్ట్రీమింగ్ కానుంది.. బుధవారం హైదరాబాద్‌లో వెబ్‌సిరీస్ టీం మీడియాతోమాట్లాడింది. నటుడు శ్రీకృష్ణయాదవ్ మాట్లాడుతూ, ఈ వెబ్‌సిరీస్‌లోన తాను తస్య



అనే ఫారెస్ట్ రేంజర్ క్యారెక్టర్ చేశానని తెలిపారు. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. నటుడు కన్నా రవి మాట్లాడుతూ, ఈసిరీస్‌లో తాను అయ్యనార్ అనే ఇన్‌స్పెక్టర్ రోల్‌లో నటించినట్టు తెలిపారు. డైరెక్టర్ నందిని జెఎస్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు భాషలకు అతీతంగా వైవిధ్యమైన కంటెంట్‌ను ఆదరిస్తారని తెలిపారు.. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి చిత్రాల తర్వాత తెలుగు సినిమా వరల్డ్ సినిమా అయ్యిందన్నారు.. మొత్తం అయిదు భాషల్లో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. నవీన్ చంద్ర , సునైన తెలుగులో చాలా పాపులర్ అని, నవీన్‌చంద్ర టైటిల్ రోల్ చేస్తున్నారని తెలిపారు.. తెలుగులో మంచి రీచింగ్ ఉంటుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు... కార్యక్రమంలో హీరోయిన్ సునైన మాట్లాడుతూ,పాండమిక్ తరుణంలోన రాజ రాజ చోర సినిమా చేస్తున్నపుడు ఈ వెబ్‌సిరీస్ స్క్రిప్ట్ విన్నానని, ఈసిరీస్ తప్పకుండా చేయాలని ఫిక్స్ అయినట్టు తెలిపారు. హీరో నవీన్ చంద్రమాట్లాడుతూ, ఇంతపెద్ద ప్రాజెక్టును మా డైరెక్టర్ నందినిగారిపై నమ్మకంతో ఇచ్చిన ప్రొడక్షన్ హౌస్ మేక్ బిలీవ్‌కు థాంక్స్ అని తెలిపారు. మా సిరీస్ ట్రైలర్‌ను కాజల్ చూశారని, చాలా బాగుంది నేను షేర్ చేస్తా అని సోషల్‌మీడియా ద్వారా షేర్ చేశారని గుర్తుచేశారు.. ఈనెల 29న ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్ ప్రైమ్ వీడియోలో చూస్తారని కోరుకుంటున్నానని తెలిపారు.

# యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్ హ్యాపీడేస్.. రీరిలీజ్ విశేషాలు

జాతీయ అవార్డు విన్నింగ్ డైరెక్టర్... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 2007లో విడుదలైన హ్యాపీ డేస్. యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్‌గా ప్రేక్షకులను అందించింది.. ప్రేక్షకులు., విమర్శకుల ప్రశంసలతో పాటు అద్భుతమైన కలెక్షన్స్‌తో బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించింది.. యూత్‌ఫుల్ చిత్రాల్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన హ్యాపీడేస్... మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. గ్లోబల్ సినిమాస్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో చాలా గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు.. వరుణ్ సందేశ్, తమన్నా భాటియా, నిఖిల్ సిద్ధార్థ్ లాంటి న్యూ కమ్మర్స్‌తో దర్శకుడు శేఖర్ కమ్ముల వెండితెరపై మ్యాజిక్ చేశారు.. శేఖర్ కమ్ముల తన అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్‌పై చిత్రాన్ని చాలా రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు.. యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్‌గా అలరించిన ఈ చిత్రం మరోసారి థియేటర్లలోన మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది.



న్యూ ఫొటో లుక్: రాశీఖన్నా

# 'కలియుగం పట్టణంలో' పెద్ద విజయం సాధించాలి: హీరో సుమన్

నాని మూవీ వర్క్సన్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, అయూషి పటేల్ జంటగా నటించిన చిత్రం కలియుగం.. పట్టణంలో.. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి వహించారు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి..మహేశ్వర్‌రెడ్డి , కాటం రమేష్ నిర్మించారు. ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. హీరో సుమన్, నిర్మాత ఏఎం రత్నం వంటివారు హాజరయ్యారు.. నిర్మాత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ, నేను



విద్యావేత్తగా, ఇంజనీరింగ్ కాలేజీనలు స్థాపించానని తెలిపారు.. పిల్లల్లో ఉన్న ప్యాషన్‌కు ఓ ఫ్లాట్‌ఫామ్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే నాని మూవీ వర్క్స్‌ను స్థాపించానని తెలిపారు. నేను ఉన్న, పెరిగిన ఊరుని తెరపై చూపించాలనే కోరిక ఉండేదని తెలిపారు.. రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ నాకు చాలా నచ్చిందని అనాననరు. అయితే బడ్జెట్ మాత్రం ఎక్కువ అవుతుందని డైరెక్టర్ గారు చెప్పారన్నారు.. అయినా పర్లేదని ముందుకు వచ్చామని అనాననరు. సినిమాలు వద్దు అన్నవాళ్లు కూడా మా టీజర్, ట్రైలర్ చూసి ఆశ్చర్యపోయారని అన్నారు. ఈమూవీ తర్వాత రమాకాంత్‌రెడ్డికి, అలాంటి కొత్తవాళ్లకి చాలా మంది నిర్మాతలు అవకాశం ఇస్తారని తెలిపారు.. విశ్వకార్తికేయ ఎపుడూ సినిమా గురించి ఆలోచిస్తుంటాడని, ఆయుషి పటేల్‌కు ఇది మొదటి సినిమా అని అన్నారు. చూడానే ఈ పాత్రకు సెట్ అవుతుందని చెప్పానని, కలియుగం పట్టణంలో ..సినిమా టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్, నిర్మాత ఏఎం రత్నం, సుమన్, దర్శకుడు రవికాంత్‌రెడ్డి, విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్, సంగీత దరర్శకుడు అజయ్ అరసాధ, రైటర్, డైరెక్టర్ రాజా, ఆదిత్య మ్యూజిక్ మాధవ్, ప్రముఖ దర్శకుడు నీలకంఠ తదితరులు మాట్లాడారు.


# అందాల సొగసు



వరుణ్ తేజ్‌తో కలిసి లోఫర్ మూవీలో నటించిన అందాల భామ దిశా పటానీ... ఈ భామ తెలుగులో మొదటి సినిమాతో తనేంటే నిరూపించుకుంది.. బాలీవుడ్‌లోనూ ఈ భామ ప్రయత్నాలు చేసి విజయం అందుకుంది. అంతేకాదు ఇపుడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరొందింది.. వరుస సినిమాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా తెలుగులో కూడా ఈ భామ ప్రభాస్‌కు జోడీగా కల్కి సినిమాలో నటించింది... సౌత్‌లో చాలా కాలం తర్వాత నటిస్తున్న ఈ అందాల భామ మున్ముందు మరిన్ని దక్షిణాది భాషాచిత్రాల్లో నటించేందుకు ఓకే చెప్పినట్టు తెలిసింది. ఒకవైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్‌మీడియాలో అందాల ఆరబోత ఫొటోలు షేర్ చేస్తూనే ఉంటుందనే సంగతి తెలిసిందే.. తాజాగా మరోసారి తెల్లటి డ్రెస్‌లో అందాల పాలరాతి శిల్పం మాదిరిగా కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి..

# గేమ్ ఛేంజర్.. సాంగ్ రిలీజ్

'జరగండి.. జరగండి.. జాబిలమ్మ తాకట్టును కొచ్చేనంది.. జరగండి.. జరగండి.. పారడైసు పాపడేసు కొచ్చేయండి.. అంటూ మనసుకు నచ్చిన హీరోయిన్ కియారా అద్వానీని చూసి హీరో రామ్‌చరణ్ , పాట పాడితే.. వినటానికి మనసుకి ఉత్సాహకరంగా ఉంటుందన్నారు.. మరి దాన్ని వెండి తెరపై శంకర్ లాంటి స్టార్ డైరెరక్టర్ తెరకెక్కిస్తే చూడటానికి రెండు కళ్లు చాలవనేంత గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.. రామ్ చరణ్, కియారా ఆటా పాట తమన్ సంగీతం ఆకట్టుకోనున్నాయి.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్‌డైరెక్టర్ శంకర్ దర్శత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం గేమ్ ఛేంజర్.. శ్రీమతి అనిత సమర్పిస్తున్నారు.. శ్రీ వెంకటేశ్వర



క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియాఎస్ అసోసియేషన్‌లో ఈసినిమాను దిల్ రాజు, శిరీష్ లాంటి బడ్జెట్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా, గేమ్ ఛేంజర్ సినిమా నుంచి జరగండి.. అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. 150కి పైగా థియేటర్లల ప్రదర్శించటం విశేషమన్నారు.. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టిన రోజు సందరర్భంగా ఈసినిమాను విడుదల చేస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రామ్‌చరణ్ హీరోగా వస్తున్న ఈచిత్రంలో హీరో శ్రీకాంత్‌న, ఎస్‌జె సూర్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ విలువలను తెలియజేసేలా 'ఫ్యామిలీ స్టార్' గుర్తుచేస్తుంది:

**ఇండియన్ టాప్ సినిమాటోగ్రాఫర్స్‌లో ఒకరిగా గుర్తింపు పొందారు కేయూ మోహనన్.. డాన్, తలాష్,, అందధూన్ వంటి బాలీవుడ్ సూపర్‌హిట్స్‌తోపాటు తెలుగులో మహేష్ బాబు 'మహర్షి' సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు.. కేయూ మోహనన్ తెలుగులో వర్క్ చేసిన తాజా మూవీ హీరో విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈచిత్రానికి పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించారు.. ఈసినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది.ఫ్యామిలీ స్టార్ ఏప్రిల్ 5న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సినిమా అనుభవాలను సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ పంచుకున్నారు..**

సినిమాటోగ్రఫీ నుంచి నేను ఫిలిం స్కూల్‌లో నేర్చుకున్నాను.,. కెమెరా విషయంలో నాదంతా ఫార్మల్ అభ్యాసమే.. వరల్డ్ సినిమా చూడటం ద్వారా మరికొన్ని విషయాలు తెలుసుకున్నాను. ఎన్నో ఏళ్లుగా తెలుగు సినిమాలుచూస్తున్నాను.. అప్పట్లో కృష్ణగారి సినిమాలు ,పౌరాణిక చిత్రాలు చూసేవాడిని.. మనవన్నీ బేసిక్‌గా కమర్షియల్.. సినిమాటోగ్రఫీ విషయంలోనూ న్యాచురాలిటీకి కొంత ఎక్కువగానే విజువల్స్ ఉండాలని కోరుకుంటాం.. సినిమాటోగ్రఫీ ఒక స్కిల్ కాబట్టి అందులోని ఒక ఈస్తటిక్ సెన్స్ ఉంటుంది.. విజవల్ సెన్స్ ఉంటుంది.. ఆది ప్రాజెక్టు ను బట్టి సినిమాను బట్టి అప్లై చేస్తూ ఉం టాం... సినిమాలకు కొత్త ఎక్విప్‌మెంట్ వాడటం అనేది అవసరం ఉంటేనే చేస్తాను..ఈ కొత్త లెన్స్ వాడాను.. ఈ కొత్త కెమెరా తెచ్చాం అని చెప్పుకు నేందుకు ఎపుడూ ప్రయత్నించను. ఫ్యామిలీ స్టార్ అనే సినిమా ఒక బ్యూటిఫుల్ మూవీ.. ఒక మిడిల్ క్లాస్ మ్యాన్ కథ... అతను ఫ్యామిలీ కోసం ఏం చేశాడు? అనేది గుడ్ మెసేజ్‌తో ఉంటుంది.. కాలనీ సెట్‌లో షూటింగ్ చేశాం.. కథ, క్యారెక్టర్లు ఎంత నాచురల్‌గా ఉన్నాయో దాన్నే రిఫ్లెక్ట్ చేసేలా విజువల్స్ తెరకెక్కించాను.. డ్రోన్ షాట్స్ ఉండవు..అవసరం లేని విజువల్ షాట్స్ ఏవీ ఇందులో తీయలేదు.. లైటింగ్ కూడాసహజంగానే ఉంటుంది. కానీ సినిమా చూస్తున్నపుడు విజువల్స్ ఎంత అందంగా ఉండాలో అంతే బ్యూటిఫుల్‌గా కన్పిస్తాయి... ఒక మిడిల్ క్లాస్ ఇల్లు తెరపై చూస్తుంటే... ఇది మన ఇంటిలా ఉంది.. అన్పిస్తుంది.. దర్శకుడు ఈసినిమా నేపథ్యాన్ని సింపుల్ సెటప్‌లో క్రియేట్ చేశారు.. విజయ్, మృణాల్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు.. సినిమా అనేది ఒక టీం వర్క్..



కాబట్టి ఆర్టిస్టులు, ఇతర క్రూ అంతా ఒకరినొకారు సపోర్ట్ చేసుకుంటాం.. మనం నిర్లక్ష్యం చేస్తున్న ఫ్యామిలీ వాల్యూస్ గురించి చెప్పే సినిమా ఇది.. ఫ్యామిలీస్టార్ ఇండియా మొత్తం న్యూక్లియర్ ఫ్యామలీస్‌గా మారిపోతాయి. కుటుంబ సభ్యులంతా కలిసి ఉండటం అనేది జరగటం లేదు.. ఇలాంటి టైమ్‌లో మన ఓల్డ్ ఫ్యామిలీ వాల్యూస్ గురించి డిస్కస్ చేసే సినిమా ఇది.. ఇండియన్ ఫ్యామిలీ స్టోరీ అనుకోవచ్చు. దాంతోపాటు మంచి ప్రేమ కథ కూడాఉంటుంది.దర్శకుడు పరశురామ్ స్పష్టమైన ఆలోచనలతో ఈసినిమాను రూపొందించారు.. కొత్తగా ప్రయత్నించారు.. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా చూపించారు.. నా వర్కింగ్ స్టైల్‌తో పరశురామ్ హ్యాపీగా ఫీలయ్యారు.. ఈసినిమా పెద్ద సక్సెస్ అవుతుంది. ఎస్వీసీ సంస్థలోన గతంలో పనిచేశాను.. దిల్‌రాజుగారి ప్రొడక్షన్ మంచి ప్రొడక్షన్ హౌస్‌అని తెలుసు.. ఈ సంస్థలో పనిచేయటం హ్యాపీగా ఉంది.. విజయ్ దేవరకొండ నాచురల్ యాక్టర్... ఆయన నటనలో పెద్ద డ్రామా ఉండదు. నాకు విజయ్ నటన అంటే అంత ఇష్టం... నా కూతురు మాళవిక మోహనన్ తనకు తాను గుర్తింపు తెచ్చుకుంది.. ఆమెపేరు నేను ఏ సినిమాకూ రికమెండ్ చేయలేదు.. అలా చేయటం కరెక్ట్ కాదని భావిస్తా... నటిగా ఆమె తన టాలెంట్ ప్రూవ్ చేసుకోవాలి.. విక్రమ్‌తో పా రంజిత్ రూపొందింఇచన తంగలాన్ మూవీ మాళవికకు మంచి పేరు తీసుకొస్తుంది.. ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాకు నేను పనిచేశాను.. అయితే ఆసినిమా షూటింగ్ ఎక్కువకాలం సాగటం వల్ల ఆ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చాను.

# సవాళ్లు ఎన్నైనా ముందుకే పయనం


వన్నెహోస్సంగీ,

**విజయానికి తొలి మెట్టు కల కనడం, కల కనడం ఎంత తేలికో ఆ కలను నిజం చేసుకోవడం అంత కష్టం. అయితే లక్ష్య సాధన వైపు బలంగా అడుగులు వేసే వారికి కలను నెరవేర్చుకోవడం కష్టం కాదని ఈ ఇద్దరు నిరూపించారు. మిజోరం నేపథ్యంగా చరిత్ర సృష్టించి వార్తల్లో వ్యక్తులుగా నిలిచారు వన్నెహోస్సంగీ, మనీషా పధి..**

మిజోరం శాసనసభ ఎన్నికల్లో జోరం పీపుల్స్ మూమెంట్ ఘనవిజయం సాధించడమనేది రాత్రికి రాత్రే జరిగిన అద్భుతం కాదు. అదృష్టం కాదు. మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), కాంగ్రెస్‌లను దాటుకొని అధికారంలోకి రావడం అంత తేలిక కాదు. అయితే 'జోరం పీపుల్స్ మూమెంట్' ఎప్పుడూ ధైర్యాన్ని కోల్పోలేదు. మనకంటూ ఒక రోజు తప్పకుండా వస్తుంది. అని గట్టిగా అనుకుంది. సరిగ్గా ఇదే స్ఫూర్తి వన్నెహోస్సంగిలో కనిపిస్తుంది. చలాకీగా, నవ్వుతూ, నవ్విస్తూ కనిపించే వన్నెహోస్సంగి రాజకీయ, సామాజిక సంబంధిత విషయాలను మాట్లాడుతున్నప్పుడు మాత్రం ఈ అమ్మాయి ఆ అమ్మాయి ఒకరేనా అన్నట్లుగా ఉంటుంది. బలమైన రాజకీయ అభిప్రాయలు ఉన్నవారికి సైద్ధాంతిక పునాది కూడా ముఖ్యం. కాలేజీ రోజుల నుంచే రాజకీయ దిగ్గజాలతో మాట్లాడడం, ఎన్నో పుస్తకాలు చదవడం ద్వారా ఎన్నో విషయాలపై సాధికారత సాధించగలిగింది వన్నెహోస్సంగి. హైస్కూల్ రోజుల నుంచి మొదలు మేఘాలయా రాజధాని షిల్లాంగ్ లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ చేసిన సమయం వరకు వన్నెహోస్సంగి ఎప్పుడూ విన్న మాట, బాధ పెట్టినమాట.. రాజకీయాలు మహిళలకు తగనివి. రాజకీయాల్లోకి వచ్చినా రాణించలేరు.
ఈ భావన తప్పు అని నిరూపించడానికి క్రియాశీల రాజకీయాల్లోకి రావాలనే కోరిక ఆమె మనసులో బలంగా పడింది. రేడియో జాకీగా, టివి ప్రెజెంటర్‌గా పని చేసిన వన్నెహోస్సంగి ఆ తరువాత రాజకీయాల్లోకి అడుగు పెట్టింది.
రాజకీయాలు అంటే టివి మైక్ ముందు మాట్లాడినంత తేలిక కాదు అని ముఖం మీదే అన్నారు చాలామంది. వారి మాటలతో డీలా పడలేదు వన్నెహోస్సంగి, తమ మీద తమకు నమ్మకం ఉన్న వారి దగ్గర ఢీ అంటే ఢీ అనే ధైర్యం ఉంటుంది. ఆ ధైర్యంతోనే తొలిసారిగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలిచింది. విశాల రాజకీయ ప్రపంచంలో కార్పొరేటర్‌గా గెలవడం చిన్న విజయమే కావచ్చుగానీ ఆ విజయం తనకు అపారమైన ధైర్యం ఇచ్చి - యస్.నేను సాధించగలను అని ముందుకు నడిపించింది. మిజోరంలోని బజ్వాల్ సౌత్-3 నియోజక వర్గం నుంచి 1,414 ఓట్ల మెజార్టీతో గెలిచిన బారల్ వన్నెహోస్సంగి సంకల్పబలం ఉండాలే గానీ మన కలల సాధనకు జెండర్ అనేది ఎప్పుడూ అవరోధం కాదు అంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌తో ఎంతోమందికి చేరువ అయింది మన్నెహోస్సంగి, ఇన్‌స్టాగ్రామ్ అనేది ఆమె ఇంటి పేరుగా మారింది ఇన్‌స్టాలో ఆమెకు మూడు లక్షల వరకు ఫాలోవర్‌లు ఉన్నారు.

**ఎడిసి మనీషా ..**

చిన్నప్పుడు తండ్రి యూనిఫాంను పోలిన డ్రెస్ ధరించి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా తెగ హడావిడి చేసింది మనీషా. అద్దంలో తనను తాను చూసుకుంటూ మురిసి పోయింది. తండ్రి నడకను అనుకరించింది. ఆ రోజు తమ ముద్దుల బిడ్డను చూస్తూ తెగ నవ్వుకున్న మనీషా తల్లిదండ్రులు, ఇప్పుడు కుమార్తె ఉన్నతిని చూసి గర్విస్తున్నారు. స్క్వాడ్రన్ లీడర్ మనీషా సాధి మిజోరం గవర్నర్ సహాయకురాలి (ఎడిసి)గా నియామకం అయింది. మన దేశంలో గవర్నర్‌కు ఎయిడ్-డి-క్యాంప్ (ఎడిసి)గా నియామకం అయిన ఫస్ ఉమన్ ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది..



మనీషా పధి..

మనీషా పది స్వస్థలం ఒడిషా రాష్ట్రంలోని బెర్హంపూర్, తల్లి గృహిణి, తండ్రి మనోరంజన్ పధి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యాడు. చిన్నప్పటి నుంచే చదువులో ముందుండేది మనీషా. చదువుకు తగ్గ ధైర్యం ఉండేది. తండ్రిలాగే 'ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్' కావాలని చిన్నప్పటి నుంచే కలలు కననది. చిన్నప్పుడు తండ్రి యూనిఫామ్‌ను పోలిన డ్రెస్‌ను ధరించి సందడి చేసేది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ చేసిన మనీషా ఆ తరువాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరింది. గతంలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్-బీదర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్-పుణె చివరగా భటిండాలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పనిచేస్తుంది. ఎడిసిగా మనీషా పధి నియామకం ఒక మైలురాయి మాత్రమే కాదు. లింగ వివక్షతను కాలదన్ని వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్న మహిళా శక్తికి నిదర్శనం. ఈ అద్భుత విజయాన్ని సెలబ్రేట్ చేసుకుందాం. అన్ని రంగాల్లో మహిళా సాధికారతను కొనసాగిద్దాం అని వ్యాఖ్యానించారు మిజోరం గవర్నర్.
'ఎయిడ్-డి-క్యాంప్ అనేది సాయుధ దళాల్లో ఉన్నత స్థాయి అధికారిణి సహాయపడే అధికారి హోదాను సూచిస్తుంది. మన దేశంలో ఎయిడ్-డి-క్యాంప్ గౌరవప్రదమైన హోదా. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్.. మొదలైన వాటిలో సర్వీస్ చీఫ్‌లకు సాధారణంగా ముగ్గురు ఎయిడ్-డి-క్యాంప్‌లు ఉంటాయి. రాష్ట్రపతి ఆర్మీ నుంచి ముగ్గురు, నేవీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం అయిదుగురు ఉంటారు. ఇక రాష్ట్ర గవర్నర్‌లకు ఇద్దరిని నియమిస్తారు.

**.. మా కూతురు మా శక్తి...**

మనిషా పధి తల్లిదండ్రులు ఒడిషాలోని భువనేశ్వర్‌లో నివాసం ఉంటున్నారు. తమ కుమార్తె మిజోరం గవర్నర్ ఎడిసిగా నియామకం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2015లో ఫస్ట్ పోస్టింగ్ నుంచి ఇప్పటి వరకు విధి నిర్వహణకు సంబంధించి ఎంతో అనుభవాన్ని సొంతం చేసుకుంది. ఆ అనుభవమే మనీషాను ఎడిసిగా నియామకం అయ్యేలా చేసింది. మనిషా తల్లిదండ్రులుగా ఈ నియామకం విషయంలో సంతోషిస్తున్నాం. గర్విస్తున్నాం అంటున్నాడు మనీషా తండ్రి మనోరంజన్ పధి.
చదువు విషయంలో, వృత్తి విషయంలో మనీషా మమ్మల్ని సంతోషానికి గురి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఇప్పుడు మాత్రం నా సంతోషాన్ని వ్యక్తీకరించడానికి మాటు రావడం లేదు. మా అమ్మాయి చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో పెరిగింది అంటుంది మనీషా తల్లి. తన కలను నిజం చేసుకోవడానికి సొంత ఊరు దాటి బయటి ప్రపంచంలోకి అడుగు పెట్టినప్పుడు మాతో పాటు మనీషాకు ఎంతో మంది నిరుత్సాహపరిచే మాటలెన్నో చెప్పారు. మనీషా ఒక్క నిమిషం కూడా అధైర్యపడింది లేదు. అలాంటి మాటలను పట్టించుకోవద్దని మేము గట్టిగా చెప్పే వాళ్లం, అమ్మాయిల కెరీర్ డ్రీమ్స్‌కు తల్లిదండ్రులు అండగా నిలబడితే వారు అద్భుత విజయాలు సాధిస్తారు. తల్లిదండ్రులు గర్వపడేలా చేస్తారు అంటున్నాడు మనోరంజన్ పధి. మనీషా పధి తల్లి దండ్రులకు ఎన్నో ఫోన్ కాల్స్ వసేనతన్నాయి వాటి సారాంశం మీ అమ్మాయి బంగారం. ❑

# మెరుపునిచ్చే సహజ స్క్రబ్



**పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. కాబోయే వధువులు షాపింగ్‌లూ, స్నేహితులతో పార్టీలూ అంటూ తరచూ బయటే తిరగాల్సి వస్తుంది. దీంతో తీరా వివాహ సమయానికి ముఖం కళావిహీనంగా మారుతుంది.**
ఇలాంటప్పుడు చర్మం పునరుత్తేజం పొందడానికి ఈ సహజ స్క్రబ్‌లు మేలు చేస్తాయి.

✦. ఎండ ప్రభావానికి చర్మం నిర్జీవంగా మారిందా? కప్పు అరటిపండు గుజ్జుకి చెంచా చక్కెర కలిపి ముఖానికి రాసి రుద్దండి. ఇలా పది నిమిషాలు చేసి శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,ఇ పొటాషియం వంటి పోషకాలు చర్మంపై మృతకణాలను తొలగించి మృదువుగా మారుస్తుంది.
✦. రెండు చెంచాల కాఫీ పొడిలో కాస్త తేనె కలిపి ఓ పదినిమిషాల పాటు ముఖాన్ని రుద్దండి. కాఫీ స్కబ్ ముఖంపై ఉన్న దుమ్మె ధైళీ మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేసి, ప్రకాశవంతంగా మారుస్తుంది.
✦. రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌లో కాసిని పాలు, తేనె, గులాబీనీళ్లు కలిపి ముఖానికి రాయాలి. మునివేళ్లతో కనీసం పది నిమిషాలైనా రుద్దిచల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడంవల్ల మొటిమలు, మచ్చలు తగ్గ చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
✦. కప్పు కలబందలో రెండు చెంచాల చక్కెర, నిమ్మను కలిపి ముఖానికి స్క్రబ్ చేయాలి. ఇది కంటికింద నల్లటి వలయాలను దూరంచేసి, చర్మాన్ని తేమగా ఉంచుతాయి. ❑

# గిన్నె మాడిందా..



వంటచేసేటప్పుడు కొన్నిసార్లు పాత్రలు మాడిపోవడం సహజం. ఇవి ఓ పట్టాన వదలవు కూడా. ఈ చిట్కాలతో వాటిని మెరిసేలా చేసేయొచ్చిలా..
❖ నిమ్మలోని ఆమ్లాలకు మరకల్ని తొలగించే గుణం ఉంది. నిమ్మచెక్కను ఉప్పులో అది.. నానబెట్టిన పాత్రలను రుద్దాలి. మూడు మరకలు సులభంగా వదిలిపోతాయి.
❖బేకింగ్ సోడాను నీటిలో కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని మాడిన గిన్నెలకు పట్టించి పది నిమిషాల తరవాత శుభ్రం చేస్తే మరకలు వదులుతాయి.
❖మాడిన గిన్నెను స్టౌవ్ మీద పెట్టి అందులో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి అది కరిగే వరకూ మరిగించాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్దితే మాడిన మరకలు కనిపించవు. ❑

**చెలి చిట్కా**

అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు. ❑

# డ్యాన్స్ నగల సింగారాలు




ఈ కాలపు అమ్మాయిల అభిరుచుల్ని ఆకళింపు చేసుకొని విభిన్న రకాలైన నగలు రూపొందిస్తున్నారు డిజైనర్లు. ఇలా ప్రత్యేకమైన థీమ్స్‌తో రూపొందించిన ఆయా నగలు కూడా అతివల మనసు దోచుకుంటున్నాయి. ఈ క్రమంలోనే డ్యాన్సింగ్ థీమ్‌తో రూపొందించిన ఆభరణాలూ మగువల్ని నలుగురిలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించేలా చేస్తున్నాయి. బుట్టబొమ్మలా డ్యాన్స్ చేస్తున్నట్లుగా రూపొందించిన చెవిదిద్దులు, పెండెంట్స్, బ్రూచ్ పిన్స్, ఉంగరాలు, బ్రేస్‌లెట్ బ్యాంగిల్స్. వంటివెనోనన ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు డిజైనర్లు. వీటిలోనూ రోజ్‌గోల్డ్‌తో పూత పూసినవి, రంగురంగుల రాళ్లు/ముత్యాలు/నవరత్నాలు.. వంటివి పొదిగినవి, క్లాత్ జ్యుయలరీ తరహావి.ఇలా విభిననన డిజైన్లలో రూపొందించిన ఈ నగలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అటు సంప్రదాయ దుస్తుల పైనే కాదు..ఇటు ట్రెండీ అవుట్‌ఫిట్స్ పైనా ఇట్టే నప్పుతోన్న ఈ నగల్ని ఇష్టపడని అమ్మాయి ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి కొనినన స్టైలిష్ డ్యాన్నింగ్ జ్యుయలరీ పీసెస్‌పై మీరూ ఓ లుక్కేసేయండి.











**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : మా అమ్మాయి వింతగా ప్రవర్తిస్తోంది. ఎవరో తనను గూర్చి మాట్లాకుంటున్నారు అంటుంది. చుట్టూ ఎవరూ కనిపించకపోయినా వారి మాటలు వినిపిస్తున్నాయని చెపుతున్నది. ఎక్కడో దాక్కుని ఉన్నారు అని వాదిస్తుంది. అలాగే తనను ఎవరో రహస్యంగా ఫోటోలు, వీడియోలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని భయపడుతున్నది. తన సెల్ ఫోన్‌లోనే మైక్రో కెమెరాలు అమర్చి ఉంటారని అపోహపడుతున్నది. తన సెల్ ఫోన్ కెమెరాకు స్టిక్కర్ అంటించింది. వంటగది, స్నానాల గదిలో కిటికీలు, వెంటిలేటర్లను మూసివేస్తుంది. స్నానం గదిలో లైట్లు ఆర్పేసి చీకటిలో స్నానం

# వెంటనే చికిత్స చేయించండి..



చేస్తుంది. ఇవన్నీ అర్థం లేని మాటలు అంటే నమ్మడం లేదు. తనకు వినిపిస్తున్నాయని అంటోంది. ఆమెను ఎలా మార్చాలో అర్థంకావడం లేదు. ఆమె వయస్సు 18 యేళ్లు, ఇంటర్ మీడియట్‌లో చాలాబాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నది. ఐఐటిలో సీటు తెచ్చుకోవాలన్న లక్ష్యంతో చాల కష్టపడింది. అయితే అక్కడ సీటు రాకపోవడంతో పేరున్న ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్‌లో తన సామర్థ్యం నిరూపించుకుని ఎంటెక్ అయినా ఐఐటిలో చదవాలన్న పట్టుదలతో చదువుతున్నది. అయితే గత ఆరునెలల నుంచి ఈ సమస్యతో బాధపడుతున్నది. ఈ ఆరునెలల్లో ఆమె పదికిలోల బరువు తగ్గింది. దిగులుగా ఉంటోంది అందరితో కలవడానికి సంకోచిస్తోంది. ఈ పరిస్థితులలో ఆమెను మార్చడం ఎలాగో తెలపండి.

- ఒక సోదరి, విశాఖ పట్నం

జవాబు : అమ్మా మీ అమ్మాయి భ్రమలు, భ్రాంతులకు గురవుతున్నది ప్రధానంగా శ్రవణ భ్రాంతి సమస్యతో బాధపడుతున్నది ఇది ఒక మానసిక రుగ్మతగా గుర్తించాలి. అలాగే ఇతర మానసిక రుగ్మతల్లో ఒక లక్షణంగా భావించాలి. క్లినికల్ సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టు పూర్తి పరీక్షలు చేస్తే తప్ప ఖచ్చితమైన రుగ్మత ఏది అన్నది చెప్పడం కష్టం. అయితే అవగాహన కోసం ఈ రుగ్మతలను గూర్చి వివరించే ప్రయత్నం చేస్తాను. వాస్తవంగా లేనివి వినిపించడం అనిపించడం, కనిపించడం లాంటి సమస్యలను భ్రమలు, భ్రాంతులు అంటారు. కొందరిలో ఈ సమస్యలు మాత్రమే ఉంటాయి. ఇతర రుగ్మతలు ఉండక పోవచ్చు. మరి కొందరిలో స్కిజోఫ్రెనియా, బైపోలార్ డిజార్డర్ లాంటి సమస్యలు ఉండే అవకాశం ఉంది. కొందరిలో వినికిడి సమస్య వల్ల కూడా ఇలాంటి శబ్దాలు వినిపించవచ్చు. అమెరికలో ఐదు శాతం మందికి పైగా శ్రవణ భ్రాంతులతో బాధపడుతున్నట్టు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో కూడ ఒక శాతం మంది ఉండవచ్చని భావిస్తున్నారు. అతి కొద్ది మంది డిప్రెషన్ బాధితుల్లో కూడ భ్రమలు, భ్రాంతులు తలెత్తే అవకాశం ఉంది. విపరీతంగా తాగే వారిలోను భ్రమలు, భ్రాతులు కలుగుతుంటాయి. సహజంగా దీర్ఘకాలిక నిద్రలేమి మానసిక ఒత్తిడి, డిప్రెషన్ లాంటి సమస్యలు భ్రాంతులకు మూలంగా ఉంటాయి. అలాగే హార్మోన్ల లోపం వల్ల సంభవించవచ్చు. బాగా వృద్ధులు అయిన వారిలోను భ్రవాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్‌గా ఇవి సంభవించవచ్చు. అయితే మీ అమ్మాయి కేవలం శ్రవణ భ్రాంతులకు గురవుతున్నదని భావించవలసి ఉంది. ఆమె ఐఐటిలో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో రాత్రి పగలు విరామం విశ్రాంతి లేకుండా చదివి ఉంటుంది. రాత్రుల్లో కూడ ఎక్కువ సమయం మేల్కొని చదివి ఉంటుంది. ఆఖరికి ఆమె అనుకున్న లక్ష్యం సాధించలేక పోయింది. నిద్రలేమి వల్ల ఒత్తిడి పెరిగి నాడీవ్యవస్థ దెబ్బతిన్నదని భావించాలి. చాలా రుగ్మతలకు నిద్రలేమి కారణం అవుతుంది. ❑

**వ్యధ**

# 'రసబలీ' మిఠాయి



ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాటు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. ❑

# వైద్యులకే వైద్యుడు..

మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును.
ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్ని తెలుసుకోలేకపోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రులందు సుఖంగా నిద్రించసాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్ గోండ్కరుకు


ఆధ్యాత్మికం



చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్టరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారామాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డనుంచి, ధునికి ఎదురుగా గల సాయి ఫొటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ. ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతా పూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

- యం.పి.సాయినాథ్




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.